అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 2-5-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 72 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50



త్యాగాల తొవ్వ మేడే

హక్కుల సాధనకై నిప్పు కణికలై... ఊరూవాడా కదం తొక్కింది కార్మికలోకం. తమ బతుకులను హరిస్తున్న కాషాయ రక్కసిపై కన్నెర్ర చేసింది. కార్పొరేట్లకు ఎర్రతివాచీ పరుస్తూ.. తమ శ్రమను మరింతగా దోపిడీ చేసేందుకు కుట్రలు పన్నుతున్న పాలకవర్గాలపై భగభగమండే సూరీడితో పోటీపడి నిప్పు కణికలై నిరసన గళం విప్పింది. అమరవీరుల త్యాగాల స్ఫూర్తిగా సరికొత్త సమసమాజాన్ని స్థాపిస్తామంటూ ప్రతినబూనింది. తమ లక్ష్యాలు, ఆశయాలకు అడ్డుగా ఉన్న వారికి లోక్‌సభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించింది. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన అరుణపతాకం అజరామరమంటూ నినదించింది.

సంపద పున:పంపిణీకి పోరాటాలు ఉధృతమవ్వాలి

- పదేండ్లలో అదానీ ఆస్తి రూ.16 లక్షల కోట్లకు ఎలా పెరిగింది?
- కార్మికులు, ప్రజల నుంచి కొల్లగొట్టింది కాదా?
- కార్పొరేట్ల సంపదపై పన్నులేసి ప్రజలకు మేలు చేయాలి : మేడే దినోత్సవంలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దోపిడీకి వ్యతిరేకంగా, సంపద పున:పంపిణీ కోసం పోరాటాలు ఉధృతం చేయాలని కార్మికవర్గానికి సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అధ్యక్షతన మేడే దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీవీ.రాఘవులు అరుణ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా దోపిడీ, జాతి, మత, కుల అణచివేతలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతమవుతున్న తీరును వివరించారు. నేడు విశ్వవిద్యాలయాలు పూర్తిగా స్తంభించిపోయి ఉన్నాయని చెప్పారు. పాలస్తీనాలో ప్రజలపై ఇజ్రాయిల్ దాడులను వ్యతిరేకిస్తూ ...2లో



కార్మికుల రక్తంతో తడిసిందే ఎర్రజెండా

బీజేపీ గెలిస్తే కార్మిక వర్గానికి బానిసత్వమే

- కార్పొరేట్ అనుకూల మతోన్మాద బీజేపీని ఓడిద్దాం
- రాజ్యాంగ రక్షణకు ఇండియా కూటమిని బలపరుద్దాం
- బీజేపీ ఒక్క సీటూ గెలవకుండా చూసే బాధ్యత రేవంత్‌రెడ్డిదే: సంగారెడ్డి మేడే సభలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు


వివరాలు 10లో



కుల, మత వైషమ్యాలు పెంచే కుట్ర

ఇది ప్రజలకు విడమరిచి చెప్పాలి

- బీజేపీని ఓడించడమే కార్మికయోధులకు అర్పించే నిజమైన నివాళి : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ వివరాలు 2లో
- ఎంహెచ్ భవన్‌లో ఘనంగా మేడే వేడుకలు



నన్నే బెదిరిస్తారా?

కేసులకు భయపడేవాన్ని కాదు

- రాజ్యాంగాన్ని మార్చొద్దంటే తప్పా?
- గుజరాత్ ఆధిపత్యానికి తెలంగాణ పౌరుషమేంటో చూపుతాం
- ఖబడ్దార్ మోడీ, షా : సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్
- కోరుట్లలో కాంగ్రెస్ జనజాతరకు పెద్దఎత్తున తరలొచ్చిన జనం
- నిజామాబాద్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని పిలుపు

నవతెలంగాణ - కోరుట్ల

'నేను కేసులకు భయపడేవాన్ని కాదు.. రాజ్యాంగాన్ని మార్చొద్దని మాట్లాడితే తప్పా? దమ్ముంటే అభివృద్ధి పేరు చెప్పి ఓట్లు అడగాలేగానీ.. రాముని ఫొటోతో కాదు.. నా ఊరికొచ్చి.. నా గడ్డ మీదనే నన్ను బెదిరిస్తావా? ఈ ఎన్నికల్లో మీకు పరాభవం తప్పదు. గుజరాత్ ఆధిపత్యానికి తెలంగాణ పౌరుషమేంటో చూపుతాం' అంటూ ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై ...11లో

ఆ ట్విట్టర్ ఖాతా నాది కాదు

- అమిత్ షా ఫేక్ వీడియోపై ఢిల్లీ పోలీసులకు సీఎం రేవంత్ రిప్లై
- తాను తెలంగాణ సీఎంగా, తన వ్యక్తిగత ఖాతాలు మాత్రమే వాడుతున్నట్లు వెల్లడి
- సీఎం రిప్లైను ఢిల్లీ పోలీసులకు అందజేసిన న్యాయవాది సౌమ్య గుప్తా

వివరాలు 11లో

ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

రాష్ట్రంలో 3,32,32,318 మంది ఓటర్లు



- 35, 809 పోలింగ్ స్టేషన్లు
- ఎన్నికల నిర్వహణకు 2.94 లక్షల మంది సిబ్బంది
- 155 కంపెనీల కేంద్ర పారామిలటరీ దళాలు
- 46 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి
- పోలింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత
- రూ.212 కోట్ల నగదు, ఇతర వస్తువుల స్వాధీనం : రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో మొత్తం 3,26,02,799 ఓటర్లు ఉన్నారనీ, అందులో 1,65,28,365 మంది పురుష ఓటర్లు, 1,67,01,192 మంది మహిళా ఓటర్లు, 18 నుంచి 20 సంవత్సరాల ...11లో

ప్రధాని మోడీ వ్యాఖ్యలు బాధాకరం

మంగళ సూత్రాలు లాక్కొని ముస్లింలకు పంచిపెడతారనడం అన్యాయం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళల మెడలో మంగళ సూత్రాలు లాక్కొని ముస్లింలకు పంచి పెడతారని ప్రధాని మోడీ మాట్లాడటం అన్యాయమని, ప్రధాని తన స్థాయికి తగ్గట్టుగా వ్యవహరించట్లేదని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు అన్నారు. దశాబ్దాలుగా దేశాన్ని కాంగ్రెస్ పాలించిందని, మరి మహిళల మంగళసూత్రాలు లాగేసుకున్నదా? పుస్తెలతాడు, మంగళసూత్రం గురించి మోడీకి ఏమైనా అవగాహన ఉన్నదా? అనే అనుమానం కలుగుతోందన్నారు. కాంగ్రెస్ సికింద్రాబాద్ ...2లో

- ప్రజల ఆస్తులు సీపీఐ(ఎం), కాంగ్రెస్ లాక్కుంటున్నాయని మోడీ దుష్ప్రచారం
- ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న బీజేపీని ఓడించండి
- దానం నాగేందర్‌కు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు : గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యకర్తల సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు



రేవంత్ అడ్డగోలు మాటలపై చర్యలేవి..?

నా ప్రచారాన్ని నిషేధిస్తే 96 గంటలు బీఆర్ఎస్ కార్యకర్తలు పనిచేస్తరు



- ఇదంతా బీజేపీ, కాంగ్రెస్ కుట్ర
- మోడీవి కల్లబొల్లి కబుర్లు
- మానుకోట జిల్లా రద్దుకు రేవంత్ కుట్ర : మానుకోటలో రోడ్‌షోలో బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ సీఎం కేసీఆర్

వివరాలు 11లో

కుల, మత వైషమ్యాలు పెంచే కుట్ర



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కార్మిక, ఉద్యోగ, ప్రజలకు వ్యతిరేకంగా, కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తోన్న మతోన్మాద బీజేపీని ఓడించడమే అమరులైన కార్మికయోధులకు ఇచ్చే నిజమైన నివాళి అని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. మేడే సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని నవతెలంగాణ ప్రధాన కార్యాలయమైన ఎం.హెచ్.భవన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ ఉద్యోగి సత్యం జెండావిష్కరణ చేశారు. సీజీఎం పీ.ప్రభాకర్, నవతెలంగాణ బుక్ హౌస్ ఎడిటర్ కె.ఆనందాచారి, న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేశ్‌తో పాటు వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, పలువురు సిబ్బంది హాజరయ్యారు. అనంతరం పత్రికా సంపాదకులు ఆర్.సుధాభాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో భాస్కర్ మేడే సందేశాన్నిచ్చారు. బీజేపీని ఓడించే శక్తులకు మద్దతునివ్వాలని కోరారు. వామపక్షాల ఐక్యత వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల పోరాటాలు ఒక్కటిగా నిలవాలని అభిప్రాయపడ్డారు.

పెట్టుబడిదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూ కార్మిక వర్గాన్ని దోపిడీ, పీడన, అణచివేత నుంచి విముక్తి చేసిన రోజు మేడే అని అభివర్ణించారు. అది కార్మికవర్గ ఐక్యతకు సంకేతంగా తెగింపును, స్ఫూర్తినిచ్చిన రోజని గుర్తుచేశారు. నిర్దిష్ట పని గంటల విధానం లేకుండా రోజుకు 16 నుంచి 20 గంటల వరకు కార్మికులతో పని చేయించుకుంటూ యాజమాన్యాలు సుఖపడుతున్న కాలంలో మేడే కార్మికుల హక్కులను సాధించిందని గుర్తుచేశారు. కార్మికులు తమ హక్కులను గుర్తించకుండా బీజేపీ ఉద్దేశపూర్వకంగా మేడేకు - భారతదేశానికి సంబంధం లేదంటూ విశ్వకర్మ జయంతిని కార్మిక దినోత్సవంగా ముందుకు తెచ్చిందని తెలిపారు. ప్రపంచ కార్మికులు హక్కులు సాధించుకున్న రోజును కూడా మసిబూసి మారేడుకాయ చేయజూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ ప్రధాని మోడీ పాలనలో 1886 మేడేకు ముందున్న పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చారని తెలిపారు. కార్పొరేట్ శక్తుల కోసం కార్మికులను బానిసలను చేసేందుకు చూస్తున్నారని హెచ్చరించారు. ఈ విషయాలు కార్మికులకు అర్థమవుతున్నా ప్రతిఘటన రాకుండా ఉండేందుకు మతం, కులం, సంస్కృతి పేరుతో కార్మికవర్గంలో విచ్ఛిన్నకర అంశాలను జొప్పిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో పాలకవర్గాల విధానాలు, రాజకీయాలను అర్థం చేసుకోవాలని కోరారు. బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను మరింత మెరుగ్గా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ విషయంలో నవతెలంగాణ కీలక పాత్ర పోషిస్తున్నదని అభినందించారు.

సీజీఎం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశం అత్యంత క్లిష్ట పరిస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మతమౌఢ్యం, కుల దురహంకారం పెచ్చరిల్లుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజల దైనందిన సమస్యలను బీజేపీ పక్కదోవ పట్టిస్తోందనీ, వాటి స్థానంలో గుడి, రిజర్వేషన్లు అంటూ ఆ పార్టీ పెద్దలు మాట్లాడటం శోచనీయమని అన్నారు. ఈ నేపథ్యంలో కార్మికవర్గం మరింత చైతన్యంతో వ్యవహరించాలనీ, వారిని చైతన్యపరచటంలో నవతెలంగాణ మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ బుక్ హౌస్ ఎడిటర్ కె.ఆనందాచారి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, సంపద సృష్టికర్తలు అదానీ, అంబానీలంటూ చెబుతున్నారని గుర్తుచేశారు. సంపదను సృష్టించేది వారే అయితే వారంలో 72 గంటలు వారితోనే చేయిస్తే సరిపోతుంది కదా...? అని ప్రశ్నించారు. భారతదేశం ప్రస్తుతం ప్రధానంగా సాంస్కృతిక సమస్యను ఎదుర్కొంటున్నదని తెలిపారు. నవతెలంగాణ ఎడిటర్ సుధాభాస్కర్ మాట్లాడుతూ ఇప్పటికీ మన దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో రెగ్యులర్ ఉద్యోగులు తప్ప కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో రోజుకు 12 గంటలు పని చేయిస్తున్నారని తెలిపారు.


ఐటీ రంగంలోనూ ఇలాంటి పరిస్థితే నెలకొందని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం కార్మికులు, రైతులు సాధించుకున్న చట్టాలను మారుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దఫా ఎన్నికల్లో బీజేపీ ఓడినా... మతోన్మాదులతో పోరాటం మిగిలే ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నవతెలంగాణ సీజీఎం ప్రభాకర్, న్యూస్ ఎడిటర్ రమేశ్, వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

బెదిరించడం కాదు...
సమాధానం చెప్పండి

- 400 సీట్లు అడగడంలోనే ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్ర కోణం దాగి ఉంది
- వందేండ్లలో హిందూ రాజ్యం, రిజర్వేషన్ల రద్దు మీ లక్ష్యం కాదా?
- రాజ్యాంగ సమీక్షపై వాజ్‌పేయ్ జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్ నియమించలేదా?
- 8 రాష్ట్రాల్లో ప్రతిపక్షాలనే మాయం చేసి బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేయలేదా?
- కమలానికి మీరేసే ప్రతి ఓటు రిజర్వేషన్ల రద్దుకే ఉపయోగం
- వీటిపై చర్చ కోసమే సభల్లో మాట్లాడుతున్నా.
- ఇందులో మార్ఫింగ్ చేయాల్సిన అవసరం లేదు
- రిజర్వేషన్ల రద్దుపై గోల్వాల్కర్, ఎన్జీ వైద్య వ్యాసాలు రాశారు...
- సుమిత్రా మహాజన్, కేంద్ర మంత్రులు మాట్లాడారు

మోడీ, అమిత్‌షాకు సీఎం రేవంత్ కౌంటర్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని సవరించడంతోపాటు రిజర్వేషన్లు రద్దు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ విషయాన్ని బహిరంగసభల్లోనే మాట్లాడుతున్నానని గుర్తు చేశారు. తాను మాట్లాడుతున్న అంశాలపై మోడీ, అమిత్‌షా తనను బెదిరించడం కాదు...సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు అడగడంలోనే ఆ పార్టీ కుట్ర కోణం దాగి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వందేండ్లలో హిందూరాజ్యం, రిజర్వేషన్ల రద్దు అంశం ఆర్ఎస్ఎస్ ఎజెండాలో లేదా? మీ లక్ష్యం కాదా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో పార్టీ ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, నాయకులు మధుయాష్కీగౌడ్, బెల్లయ్యనాయక్, అద్దంకి దయాకర్‌తో కలిసి విలేకర్లతో రేవంత్ మాట్లాడారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే అంశాన్ని ఆర్ఎస్ఎస్ సిద్ధాంత కర్త గోల్వాల్కర్ రాయలేదా? ఫిలాసఫర్ ఎన్జీ వైద్యం వ్యాసాలు రాలేదా? అని ప్రశ్నించారు. వారి దారిలోనే బీజేపీ పయనిస్తోందన్నారు. మాజీ స్పీకర్ సుమిత్రా మహాజన్, మోడీ మంత్రివర్గంలోని సహచర మంత్రులు రిజర్వేషన్ల రద్దుపై బహిరంగంగానే మాట్లాడారని గుర్తు చేశారు. రాజ్యాంగ సమీక్షపై నాటి ప్రధాన మంత్రి వాజ్‌పేయ్ కూడా జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్ చైర్మెన్‌గా పది మంది సభ్యులతో కమిటీ నియమించలేదా? అని ప్రశ్నించారు. దీనిపై గజిట్ నోటిఫికేషన్ విడుదల చేయలేదా? అని నిలదీశారు. రిజర్వేషన్లను రద్దు చేయడమే ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతమనీ, దీనిని అమలు చేయడమే బీజేపీ ఎజెండా అని పునరుద్ఘాటించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ వేసుకున్న ప్రణాళికలను తాను ప్రస్తావించానన్నారు. ఆధారాలతో తాను ప్రస్తావిస్తున్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చుకోవాలని కోరారు. లేకపోతే సవరించుకోవాలని సూచించారు. బీజేపీ వ్యతిరేకులపై ఈడీ, సీబీఐ, ఐటీని ప్రయోగించినట్టు... ఢిల్లీ పోలీసులను తనపై ప్రయోగిస్తున్నారని అన్నారు. ఢిల్లీ పోలీసులను ప్రయోగించడం ద్వారా తెలంగాణ సమాజాన్ని భయపెట్టాలని చూస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రిగా దళిత, గిరిజన, బలహీన వర్గాలకు అండగా నిలబడకుండా లొంగిపోతానని ఢిల్లీ సుల్తానులు ఎందుకు అనుకుంటున్నారో నాకు అర్థం కావడంలేదన్నారు. ఈ బాధ్యత, ఈ హోదా దళితులు, గిరిజనులు, ఓబీసీ, మైనార్టీలు ఇచ్చినవేనన్నారు. రిజర్వేషన్లు కాపాడేందుకు, బీజేపీ కుట్రలను తిప్పి కొట్టడానికే ఈ హోదాను ఉపయోగిస్తానన్నారు. 'ఫిబ్రవరి 22, 2000లో బీజేపీ ఒక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగాన్ని మార్చేందుకు 10 మంది సభ్యులతో కూడిన జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్‌ను నియమించింది. 2002లో ఈ కమిషన్ నివేదిక ఇచ్చింది. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం వల్లే రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం తప్పింది. ఆర్ఎస్ఎస్‌కు చెందిన గోల్వాల్కర్, ఎన్జీ వైద్య కూడా రిజర్వేషన్లు ఉండ కూడదని పలుమార్లు అభిప్రాయపడ్డారు. రిజర్వేషన్లు పెంచి అమలు చేయాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. ఇందు కోసం బీసీ జనగణన చేపట్టాలని రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకున్నారు.ఈ క్రమం లో రిజర్వేషన్లు రద్దు చేయాలన్న కుట్రతోనే బీజేపీ 400 సీట్లు కావాలని కోరు తోంది' అని సీఎం ఈ సందర్భంగా వివరించారు. 8 రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలను చీల్చి ప్రభుత్వాలను పడగొట్టి బీజేపీ తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడంలోనూ ఆ పార్టీ దూర దృష్టి ఉందన్నారు. ఒక ప్రణాళికబద్ధంగా రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర చేస్తోందని విమర్శించారు. 'ఈ విషయాన్ని నేను ప్రస్తావించానంటూ నాపై కేసు పెట్టారు. ఎవరో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని బాధ్యుడిని చేస్తున్నారు. నాపై ఫిర్యాదు చేసింది హోంశాఖనే. కేంద్ర ప్రభుత్వం ఒక ముఖ్యమంత్రిపై నాన్ బెయిలబుల్ సెక్షన్లు పెట్టి, ఆగమేఘాల మీద దేశ భద్రతకు ముప్పు వచ్చినట్టు, దేశ స్వాతంత్ర్యానికి ముప్పు ఉన్నట్టు ప్రవర్తిస్తుంది'. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసుకు సంబంధం లేదంటూ తమ పార్టీ మహిళా అడ్వకేట్ పోలీస్ స్టేషన్‌కు వెళితే దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర హోంశాఖ పరిధిలో పనిచేస్తారు కాబట్టే వాళ్లు ఢిల్లీ పోలీసులను ఎంచుకున్నారని తెలిపారు. పోలీసులను ప్రయోగించి తనపై ఒత్తిడి తెచ్చి ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకునేందుకు కుట్ర జరుగుతోందని చెప్పారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు తాము వచ్చామంటూ 2017లో కేంద్రమంత్రి అనంత్ కుమార్ హెగ్డే ప్రకటించిన విషయాన్ని రేవంత్ ప్రస్తావించారు. రిజర్వేషన్లు అభివృద్ధిని తీసుకొస్తాయా అంటూ 2014-2019 మధ్య లోక్ సభ స్పీకర్‌గా ఉన్న సుమిత్రా మహాజన్ ప్రశ్నించారని గుర్తు చేశారు. దీనిపై మోడీ, అమిత్ షా దేశ ప్రజలకు ఏం చెబుతారు? అని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మీరేసే ప్రతి ఓటు రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుందన్నారు. రిజర్వేషన్లు పెరగాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగం మారాలంటే ఎన్డీఏకు రాజ్యాంగం మార్చకూడదనుకుంటే ఇండియా కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎటువైపు నిలబడాలో దేశంలోని దళిత, గిరిజన, ఓబీసీ,మైనార్టీలు నిర్ణయించుకోవాలని కోరారు.

వేతనాలు పెంచండి

హక్కులు కల్పించండి

- నినదించిన కార్మిక లోకం
- మేడే సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా భారీ ర్యాలీలు, సభలు

న్యూఢిల్లీ : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకొని వివిధ దేశాల్లో బుధవారం భారీ ప్రదర్శనలు నిర్వహించారు. దక్షిణ కొరియా, జపాన్, తైవాన్, ఫిలిప్పీన్స్ సహా పలు దేశాల్లో ర్యాలీలు చేపట్టారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్మికులకు మరిన్ని హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కుల సాధన కోసం మేడేను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. కార్మికులు తాము ఎదుర్కొంటున్న ఆర్థికపరమైన ఇబ్బందులను ప్రజల దృష్టికి తెచ్చేందుకు పలు కార్యక్రమాలు నిర్వహి స్తారు. రాజకీయ డిమాండ్లను ప్రభుత్వాల దృష్టికి తెస్తారు.

దక్షిణ కొరియాలో...

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో వేలాది మంది నిరసనకారులు పతాకాలను చేతబట్టి పాటలు పాడుతూ, కార్మిక అనుకూల నినాదాలు చేస్తూ వీధుల్లో ప్రదర్శన జరిపారు. దేశాధ్యక్షుడు యూన్ సక్ యియోల్ నేతృత్వంలోని కన్సర్వేటివ్ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై గళం విప్పేందుకే ర్యాలీ చేపట్టామని నిర్వాహకులు తెలిపారు. 'గత రెండు సంవత్సరాలుగా యూన్ సక్ యియోల్ నేతృత్వంలోని ప్రభుత్వ పాలనలో కార్మికులు తీవ్రమైన నిరాశలో కూరుకుపో యారు' అని కొరియా కార్మిక సంఘాల సమాఖ్య నేత యాంగ్ కయింగ్-సూ తన ప్రసంగంలో విమర్శించారు. ఇక యియోల్ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోమని, తమ కోసం దానిని గద్దె దింపుతామని ఆయన చెప్పారు. దక్షిణ కొరియాలోని అనేక ఇతర నగరాల్లో ఇలాంటి ర్యాలీలే జరిగాయి. శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులు వేలాది మంది అధికారులను సమీకరించారు. అయితే హింసాత్మక ఘటనలు జరిగిన సమాచారమేదీ అందలేదు.

జపాన్‌లో...

జపాన్‌లో పది వేల మంది ప్రజలు టోక్యోలో సమావేశమయ్యారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా జీతాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాల కారణంగా జపాన్‌లోని అనేక మంది కార్మికుల జీవన పరిస్థితులు దెబ్బతిన్నాయని, ఆదాయ అసమానతలు పెరిగాయని కార్మిక సంఘాల జాతీయ సమాఖ్య నేత మసాకో ఒబాటా తెలిపారు. 'ఈ మేడే రోజున మేమంతా ప్రపంచంలోని తోటి కార్మికులతో కలిసి మా హక్కుల కోసం ఉద్యమిస్తున్నాము' అని ఆమె తెలిపారు. కార్మికులందరూ చిరకాలం సుఖసంతోషాలతో జీవించాలంటూ నినాదాలు చేశారు.

తైవాన్‌లో...

తైవాన్‌లో వందకు పైగా కార్మిక సంఘాలకు చెందిన వెయ్యి మంది ప్రతినిధులు తైపై వీధుల్లో కొన్ని గంటల పాటు ర్యాలీ నిర్వహించారు. కార్మిక హక్కుల చట్టాలను సవరించాలని డిమాండ్ చేశారు. బ్యానర్లు చేబూని, నినాదాలు చేస్తూ ప్రదర్శనకారులు ముందుకు సాగారు. అధిక వేతనాలు, మెరుగైన పని పరిస్థితులు, పెన్షన్ ప్యాకేజీలు తదితర డిమాండ్లను నెరవేర్చేందుకు చట్టాలని సవరించాలని వారు పట్టుబడుతున్నారు. ధరలు పెరిగిపోతున్నాయని, కానీ వేతనాలు మాత్రం పెరగడం లేదని తైవాన్ కార్మిక సంఘాల సమాఖ్య అధిపతి చియాంగ్ చియాన్-హసింగ్ తెలిపారు.

ఫిలిప్పీన్స్‌లో...

ఫిలిప్పీన్ రాజధాని మనీలాలో కూడా వందలాది మంది కార్మికులు, కార్యకర్తలు వడగాల్పులను సైతం లెక్కచేయకుండా ప్రదర్శన నిర్వహించారు. ఆహారం, ఇంధన ధరల పెరుగుదల నేపథ్యంలో వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఎర్ర జెండాలను చేత పట్టుకొని అధ్యక్ష భవనం వైపు వెళుతున్న ప్రదర్శనకారులను పోలీసులు అడ్డుకున్నారు. 'పని చేయడానికే జీవిస్తాము ...చనిపోవడానికి కాదు', 'ధరలు తగ్గించండి ...జీతాలు పెంచండి' అని రాసి ఉన్న పోస్టర్లను కార్మికులు ప్రదర్శించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఫిలిపినో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నేతలు వివరిస్తుంటే వారి ఉపన్యాసాలను శ్రద్ధగా ఆలకించారు. నగరంలో ప్రధాన ప్రజా రవాణా వ్యవస్థ అయిన జీప్‌నీస్‌కు చెందిన డ్రైవర్లు సైతం ర్యాలీలో పాల్గొన్నారు. మూడు రోజులుగా జరుపుతున్న సమ్మెను వారు విరమించారు. ప్రభుత్వం చేపట్టిన ఆధునీకరణ కార్యక్రమం కారణంగా రాజధాని వీధుల్లో తమ వాహనాలు తిరగకుండా అడ్డుకుంటారేమోనని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రధాని మోడీ వ్యాఖ్యలు బాధాకరం

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపు కోసం గోల్కొండ చౌరస్తాలోని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యాలయంలో బుధవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అధ్యక్షత వహించగా.. రాఘవులు మాట్లాడారు.

గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిపక్షాల మధ్య ఐక్యత కుదరకపోవడంతో బీజేపీకి లాభించిందన్నారు. ఈసారి దేశంలో 28 సెక్యులర్ పార్టీలు ఒకే వేదిక మీదికి వచ్చి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయని, బీజేపీని ఓడించి ప్రత్యామ్నాయంగా సెక్యులర్ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఇండియా కూటమికి ప్రజల్లో ఆదరణ పెరుగుతుండటం, ఒకటి, రెండో దశ పోలింగ్‌లో బీజేపీకి ప్రతికూలత ఉన్నట్టు గ్రహించడంతో ప్రధాని మోడీ.. మంగళ సూత్రాలు, హిందువుల సంపాదన మైనార్టీలకు పంచిపెడుతారనే వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. అంతేగాక ప్రజల ఆస్తులు లాక్కుంటున్నాయని సీపీఐ(ఎం), కాంగ్రెస్‌పై మోడీ దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రజల ఆస్తుల్ని అదానీ, అంబానీ, కార్పొరేట్ కంపెనీలకు ఊడ్చి పెట్టింది మీరే కదా అని ప్రశ్నించారు. పదేండ్లలో ట్రైలర్ మాత్రమే చూశారని.. అసలు సినిమా చూపిస్తామంటున్న మోడీ మాటలు బెదిరించడమేనన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న ముఖ్యమంత్రులను, ప్రతిపక్ష నాయకుల్ని, జర్నలిస్టులను జైల్లో వేయడం ద్వారా బీజేపీ నిరంకుశ పాలన సాగించిందన్నారు. రిజర్వేషన్లపై సమీక్ష చేస్తామంటూ గతంలో ఆర్ఎస్ఎస్ నేతలు చెప్పిన మాటల అర్థం ఏమిటి.. సమీక్ష పేరుతో రద్దు చేయడమేనన్నారు. ముస్లింల రిజర్వేషన్లే కాదు ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు సైతం భవిష్యత్‌లో ఆ పార్టీ రద్దు చేస్తుందన్నారు. గడిచిన పదేండ్లలో ప్రజల ఆదాయాలు 30శాతమే పెరిగితే.. ఖర్చులు మాత్రం 67 శాతం పెరిగాయని తెలిపారు. సీఏఏ పేరుతో మైనార్టీలకు పౌరసత్వ హక్కుల్ని నిరాకరించేందుకు బీజేపీ ప్రభుత్వం పూనుకుందని, మత రాజకీయాలు దేశానికి ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు.

దానం నాగేందర్ శక్తిసామర్థ్యాలు కలిగిన వారు.. ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి అని అన్నారు. దానం నాగేందర్ లాంటివారు పార్లమెంట్‌లో కచ్చితంగా ఉండాల్సిన నాయకుడని .. ఆయన్ని గెలిపించేందుకు సీపీఐ(ఎం) శక్తి మేరకు కృషి చేస్తుందని అన్నారు.దానం నాగేందర్ మాట్లాడుతూ.. త్యాగాలు, పోరాటాలు చేయడంలో, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కమ్యూనిస్టుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. విద్యుత్ పోరాటమే అందుకు ఉదాహరణగా అభివర్ణించారు. ఈ ఎన్నికల్లో తనకు సీపీఐ(ఎం) మద్దతు ఇవ్వడం ఎంతో సంతోషకరమన్నారు. ఎన్డీయే కూటమికి అధికారమిస్తే.. పదేండ్ల కాలంలో దేశ ప్రజలను కులం, మతం పేరిట విడగొట్టే ప్రయత్నాలు చేసిందన్నారు. దేశ ప్రధాని హోదాలో మోడీ వ్యాఖ్యలు దురదృష్టకరమన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు. దేశంలో ఎన్నో సంస్కరణలు తెచ్చిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ఎన్నో మార్ఫింగ్ వీడియోలు వచ్చాయని గుర్తుచేశారు. బీజేపీకి ఓటమి భయం పట్టుకోవడంతోనే.. అమిత్ షా మార్ఫింగ్ వీడియోను చూపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లొంగదీసుకోవాలని, భయందోళనకు గురిచేయడానికి హడావుడిగా నోటీసులు ఇచ్చారని విమర్శించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఈ ప్రాంత సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి. నర్సింహారావు, పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణజ్యోతి, గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, దశరథ్, ఎం.మహేందర్, ఎం.వెంకటేష్, కె.నాగలక్ష్మి, రాజన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

మా ఫోన్లూ ట్యాప్ చేశారని అనుమానం

- మల్లన్నసాగర్ నిర్వాసితులు



నవతెలంగాణ-బంజారా హిల్స్

గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులకు గురిచేసినా.. ప్రజానీకంలో తాము ఉన్నామని మల్లన్నసాగర్ నిర్వాసితులు తెలిపారు. ఈ క్రమంలో తమ ఫోన్లనూ గత ప్రభుత్వం ట్యాప్ చేసిందని అనుమానం వ్యక్తమవుతోందన్నారు. బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్వాసితులు ఎండీ.హయతుద్దీన్ మాట్లాడుతూ.. గడిచిన 10 ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడిందని ఆరోపించారు. సిద్దిపేట జిల్లాకు చెందిన మల్లన్నసాగర్ నిర్వాసితులను నిట్ట నిలువుగా ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితులను భయభ్రాంతులకు గురి చేయడానికి ఫోన్ ట్యాపింగ్ కూడా చేసి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయమై వెస్ట్ జోన్ డీసీపీకి ఫిర్యాదు చేశామని, సీఎం రేవంత్ రెడ్డి సైతం తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నామన్నారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తమను గత ప్రభుత్వం అనేక బెదిరింపులకు పాల్పడిందని, ప్రత్యేక అధికారులు, సిబ్బందిని నియమించి తమ ఉద్యమాన్ని అణచివేయాలని చూసినా తాము వెనుకడుగు వేయలేదన్నారు. తిరుపతి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా వారు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంతోపాటు మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు కూడా న్యాయం చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డిపై తమకు నమ్మకం ఉందన్నారు. తమకు అన్యాయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు ఎం.కృష్ణారెడ్డి, కె.చందు, చందు, కరుణాకర్ రెడ్డి, కిష్టాపూర్ అశోక్, యాదగిరి పాల్గొన్నారు.

త్యాగాల తొవ్వ మే డే

(మొదటిపేజీ తరువాయి)

అమెరికాలోని విశ్వవిద్యాలయాల విద్యార్థులు తమ చదువులను పక్కనబెట్టి పోరాటాల్లోకి వస్తున్నారన్నారు. వారి పోరాటాలను అణచివేయడానికి కాల్పుల వరకు వెళ్తున్న పాలకుల తీరును ఎండగట్టారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం రోడ్లమీదకొచ్చి పాలకులపై పోరాటాలు చేస్తున్నారని అన్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని, ఫెడరలిజాన్ని, సామాజిక న్యాయాన్ని ధ్వంసం చేయడానికీ, రాజ్యాంగం మూల సూత్రాలను తూడ్చివేయడానికి కేంద్రంలోని బీజేపీ సర్కారు ప్రయత్నిస్తోన్నదని విమర్శించారు. మోడీ సర్కారు విధానాలపై అలుపెరుగని పోరాటాలు చేసి నల్లచట్టాలను అడ్డుకోవటం రైతుల విజయమేనన్నారు. పౌరచట్ట సవరణలు చేయించడంలోనూ, ఐదేండ్లుగా దానికి విధివిధానాలను రూపొందించకుండా అడ్డుకోవడంలోనూ ప్రజలు సక్సెస్ అయ్యారన్నారు. కార్మిక సంఘాలు ఐక్యంగా 19 సార్వత్రిక సమ్మెలు చేశాయని గుర్తుచేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వ్యతిరేకంగా పోరాటం ఉధృతంగా సాగుతోందని చెప్పారు. దేశంలో దోపిడీ తీవ్రత పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల జీతభత్యాలకు, పెరుగుతున్న ధరలకు చాలా అంతరం ఉందన్నారు. కార్మికుల జీతాలను తగ్గిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వారసత్వ సంపదను అందరికీ పంపిణీ చేయాలంటు న్నారని మోడీ, బీజేపీ నేతలు చేస్తున్న విషప్రచారాన్ని ఎండగట్టారు. పదేండ్ల కాలంలో అదానీ ఆస్తి రూ.60 వేల కోట్ల నుంచి రూ.16 లక్షల కోట్లకు ఎలా పెరిగింది? ఇది ప్రజలను కొల్లగొట్టి సంపాదించిన ఆస్తికాదా? అని ప్రశ్నించారు. మోడీ ప్రధాని అయినప్పుడు దేశంలో వెయ్యి కోట్ల రూపాయల ఆస్తి ఉన్నవాళ్లు 221 మంది ఉంటే వారి సంఖ్య 2,500కి పెరిగిందనీ, ఇదంతా వారసత్వ ఆస్తేనా? అని నిలదీశారు. ఇది కార్మికులు, ప్రజల పొట్టగొట్టి సంపాదించిన ఆస్తేనని నొక్కి చెప్పారు. అలాంటి ఆస్తిపై పన్నులేసి ప్రజలకు ఖర్చుపెట్టాలని డిమాండ్ చేశారు. కార్మిక కోడ్‌లకు అనేక రాష్ట్రాల్లో విధివిధానాలను రూపొందించకుండా అడ్డుకోవడంలో కార్మిక సంఘాలు విజయవంతం అయ్యాయన్నారు. కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాకుండా, రాజ్యాంగాన్ని రక్షించు కోవడానికి కార్మికోద్యమం మరింత ఉధృతం కావాల్సిన అవసరముందని నొక్కిచెప్పారు. కార్మికుల జీవనప్రమాణాలు పెంచుకునేందుకు, లౌకిక, ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షణ కోసం కార్మికులు పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య మాట్లాడుతూ..మోడీకి ప్రజల కష్టాలు పట్టట్లేదన్నారు. నిత్యావసర ధరల పెరుగుదల, కార్మికుల వేతనాల పెంపు కోసం జరుగుతున్న పోరాటాలు ప్రస్తుతం చిన్నస్థాయిలో కనిపించవచ్చుగానీ రానున్న రోజుల్లో అవి తీవ్రస్థాయికి చేరుకుంటాయని హెచ్చరించారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పోరాటాలకు సంఘీభావం తెలపాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్, నాయకులు జంగారెడ్డి, ఎంవీ.రమణ, జె.బాబూరావు, బి.ప్రసాద్, ఎస్వీ.రమ, అరుణజ్యోతి, టి.నాగరాజు, మూర్తి, ప్రజాసంఘాలు, రాష్ట్ర కేంద్రం నాయకులు పాల్గొన్నారు.



బీజేపీ, బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మూసీలో వేసినట్లే..

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మూసీ నదిలో వేసినట్టే అని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం నల్లగొండలో ఎమ్మెన్నార్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఢిల్లీ స్థాయిలో ఉంచిన మీకు ఈ జన్మంతా సేవ చేసుకుంటూ ఉంటానన్నారు. ఇంకా 12 రోజుల సమయం ఉంది.. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా కష్టపడ్డారో.. ఇప్పుడూ అంతకంటే ఎక్కువగా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కంటే నల్లగొండ పార్లమెంట్‌లో ఎక్కువ మెజారిటీ రావాలన్నారు. గడియారం చౌరస్తాలో పెద్ద ఫంక్షన్ హాల్ నిర్మాణం, రూ.700 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఆగస్టు 15 నాటికి రూ. 2 లక్షల రుణమాఫీ చేయకుంటే తాను దేనికైనా రెడీనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, మాజీ మంత్రి జానా రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మదర్ డెయిరీ చైర్మెన్ గుత్తా జితేందర్ రెడ్డి, నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యూపీఏ, ఎన్డీయే ప్రభుత్వాలిచ్చిన నిధులపై చర్చకు సిద్ధమేనా?

సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సవాల్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యూపీఏ రెండు ప్రభుత్వాల హయాంలో, మోడీ పదేండ్ల పాలనలో తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమేనా అని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరంగా ఉందన్నారు. ఎన్నికల వేళ తలపై గాడిదగుడ్డు పెట్టుకుని ఊరేగుతున్నాడనీ, ఎక్కడైనా గాడిద గుడ్డు పెడుతుందా? అని ప్రశ్నించారు. బహుషా తన ఐదు నెలల పాలనలో ప్రజలకిచ్చింది గాడిద గుడ్డే అంటూ వివరిస్తున్నాడేమో అని ఎద్దేవా చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వీడియోను మార్ఫింగ్ చేసి రాజ్యాంగం మారుస్తారని తప్పుడు ప్రచారం చేయడాన్ని తప్పుబట్టారు. ఈ విషయంలో మొదటి ముద్దాయి సీఎం రేవంత్‌రెడ్డినేననీ, మార్ఫింగ్‌లో ఎంతటి వారున్నా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉన్నా బుజ్జగింపు రాజకీయాలు, అబద్ధాలు, అవినీతి, మాఫియా, ఓటుబ్యాంక్ రాజకీయాలు, కుటుంబపాలనతోనే ముందుకెళ్తోందని ఆరోపించారు. మోడీ మళ్లీ ప్రధాని అయితే హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడటాన్ని తప్పుబట్టారు. మోడీ చరిష్మాను తట్టుకోలేక బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీజేపీపై ముప్పేట దాడికి ప్రయత్నిస్తున్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలూ పరస్పర అవగాహనతో పనిచేస్తున్నాయని చెప్పారు. ఓటుకు నోటు కేసులో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌కు సపోర్ట్ చేసినట్లుగానే.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి కేసుల్లో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీకి సపోర్ట్ చేస్తోందని ఆరోపించారు.బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందన్నారు. ముస్లిం సామాజిక తరగతికి చెందిన అబ్దుల్ కలాంని, రెండోసారి దళిత సామాజిక తరగతి చెందిన రామ్ నాథ్ కోవింద్‌ని, మూడోసారి ఆదివాసీ మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతులుగా చేసింది బీజేపీనేనన్నారు. మే 5న మరోమారు అమిత్‌షా, 8న ప్రధాని మోడీ తెలంగాణలో పర్యటిస్తారని తెలిపారు. అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ గంధ కల్పన, తదితర నేతలకు కిషన్‌రెడ్డి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, మీడియా అధికార ప్రతినిధి సుభాష్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అసత్యప్రచారం చేస్తోంది : ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్


నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు, రాజ్యాంగం రద్దవుతాయని కాంగ్రెస్ అసత్యప్రచారం చేస్తోందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్ చేస్తున్న అవాస్తవ ప్రచారంలో ఆర్ఎస్ఎస్‌ను లాగడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ స్వయంగా తాము రాజ్యాంగ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని స్పష్టత ఇచ్చారని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి సీఎం స్థాయికి తగ్గట్లు వ్యవహరించడం లేదని విమర్శించారు. ఓటమి భయంతో ఫేక్ వీడియోలు తయారు చేసి బీజేపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ, దీనిపై ప్రధాని మోడీకి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ వీడియోలు కాంగ్రెస్ కార్యాలయం నుంచే విడుదలయ్యాయని ఆరోపించారు. ఇందిరా గాంధీ రాజ్యాంగానికి తూట్లు పొడిచి ఎమర్జెన్సీ విధించిందన్నారు.

ముస్లిం సమాజంపై పెరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు

అణచివేతల భారతం

- గో రక్షణ, లవ్ జిహాద్ పేరుతో దాష్టీకాలు
- దిగజారుతున్న మైనారిటీల ఆర్థిక పరిస్థితులు
- క్రైస్తవులనూ వేధిస్తున్న హిందూత్వ శక్తులు



న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ పాలనలో ముస్లింలు, క్రైస్తవులు, దళితులు, ఇతర వెనుకబడిన తరగతుల వారు అన్ని రకాలుగా అణచివేతకు గురయ్యారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభాలో 14.2 శాతం మంది ముస్లింలు ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ వంటి పెద్ద పెద్ద మాటలు ఎన్ని చెబుతున్నప్పటికీ వారి అణచివేత స్పష్టంగా కన్పిస్తోంది.

బీజేపీలో ఒక్క ముస్లిం ఎంపీ లేరు

ప్రస్తుతం పార్లమెంట్ ఉభయసభల్లో బీజేపీకి 395 మంది సభ్యులు ఉన్నారు. అయితే వీరిలో ఒక్క ముస్లిం కూడా లేరు. మోడీ క్యాబినెట్‌లోని 57 మందిలో ఒక్కరు కూడా ముస్లిం మంత్రి లేరు. ఇక గత పది సంవత్సరాల్లో ముస్లింలపై జరిగిన దౌర్జన్యాల విషయానికి వస్తే 2019లో దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన హింసను ప్రధానంగా ప్రస్తావించాలి. అప్పుడు నూతన పౌరసత్వ సవరణ చట్టానికి (సీఏఏ) వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన జరిగింది. హ్యూమన్ రైట్స్ వాచ్ సంస్థ ప్రకారం ఆ నిరసన అనంతరం చెలరేగిన హింసాకాండలో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో 38 మంది ముస్లింలే.

లెక్కే లేని 'లవ్ జిహాద్' ఉదంతాలు

ఇక 'లవ్ జిహాద్' ఉదంతాలకైతే లెక్కే లేదు. హిందూ బాలికలను వివాహం చేసుకున్న ముస్లిం యువకులు, వారి కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. బీజేపీ ప్రభుత్వం హిందూ జాతీయతావాద గ్రూపులకు పెత్తనం ఇచ్చిందని, అవి ముస్లింలను బెదిరించడం, వేధించడం, వారిపై దాడి చేయడం వంటి చర్యలకు పాల్పడ్డాయని హ్యూమన్ రైట్స్ వాచ్ సంస్థ తెలిపింది. పోలీసులు, న్యాయస్థానాలు వంటి స్వతంత్ర సంస్థలు కూడా అధికార పార్టీ చెప్పినట్లు నడుచుకున్నాయని ఎత్తిచూపింది.

గో రక్షణ పేరుతో...

మాంసం రవాణా, విక్రయాలు చేసిన ముస్లింలపై గో సంరక్షణ పేరిట దేశంలో పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. దాద్రీ నుండి జునాయిడ్ వెళుతున్న ఓ రైలులో ఓ వ్యక్తిపై దాడి చేసి హింసించారు. ఆ తర్వాత ఇలాంటి కేసులు సుమారు వంద వరకూ నమోదయ్యాయి. ఇలాంటి దాడుల్లో 97 శాతం నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014 మేలో అధికారంలోకి వచ్చిన తర్వాతే జరిగాయని బిజినెస్ స్టాండర్డ్ పత్రిక తెలిపింది. గో సంబంధమైన 63 కేసులు నమోదైతే వాటిలో 32 ఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో చోటుచేసుకున్నవేనని ఆ పత్రిక వివరించింది.

దిగజారిన ఆర్థిక స్థితిగతులు

మైనారిటీ ముస్లింల ఆర్థిక పరిస్థితులను గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. మోడీ పాలనలో వారి ఆర్థిక స్థితిగతులు బాగా దిగజారాయి. 2006లో రాజేందర్ సచార్ కమిటీ ముస్లింల ఆర్థిక పరిస్థితిని ఓ పద్ధతి ప్రకారం మదింపు చేసింది. ఆ కమిటీ ఏం చెప్పిందంటే...దేశంలో ముస్లింలు అత్యంత పేదరికంలో జీవిస్తున్నారు. మొత్తం మీద వారి పరిస్థితి ఎస్సీ, ఎస్టీల కంటే కొంచెం మెరుగ్గా ఉంది. పట్టణ ప్రాంతాల్లో మాత్రం దారుణంగా ఉంది. ఎన్ఎస్ఎస్ఓ గణాంకాల ప్రకారం 2004-05లో దేశ జనాభాలో 22.7 శాతం మంది అంటే 25.1 కోట్ల మంది పేదలే. ఎస్సీ, ఎస్టీల్లో 35 శాతం మంది, ముస్లింలలో 31 శాతం మంది పేదరికంతో బాధపడుతున్నారు. అన్ని మతాల వారు జీవించే ప్రాంతాల్లో ముస్లింలకు నివాస గృహాలు దొరకడమే కష్టమవుతోంది'... 2006 కంటే ఇప్పుడు పరిస్థితులు మరింత దిగజారాయని వేరే చెప్పాల్సిన అవసరం లేదు.

హిందూత్వ శక్తుల ఆగడాలు

క్రైస్తవ సమాజం కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. 1999లో గ్రహం స్టీవర్ట్ స్టెయిన్స్ అనే పాస్టర్‌ను సజీవ దహనం చేశారు. ఒడిషాలోని కాంధమాల్‌లో 2008లో అత్యంత క్రూరమైన ఘటనలు జరిగాయి. హిందూత్వ శక్తులు బరితెగించి క్రైస్తవ సమాజంపై దాడి చేశాయి. దీనిపై విచారణ కోసం రిటైర్డ్ న్యాయమూర్తి ఏపీ షా నేతృత్వంలో నేషనల్ పీపుల్స్ ట్రిబ్యునల్ ఒక జ్యూరీని నియమించింది. కాంధమాల్‌లో జరిగిన ఘటనలు దేశానికే తలవంపులు తెచ్చాయని, అక్కడ మానవత్వం పూర్తిగా మంటగలిసిందని జ్యూరీ తెలిపింది. ఆ హింసాకాండలో సుమారు 100 మంది క్రైస్తవులు ప్రాణాలు కోల్పోగా 300 చర్చిలు ధ్వంసమయ్యాయి.

23 రాష్ట్రాల్లో ఈ తరహా హింసాత్మక ఘటనలు జరిగాయని, మూడు రాష్ట్రాల్లోని 13 జిల్లాల్లో భయానక వాతావరణాన్ని సృష్టించారని, క్రైస్తవాన్ని ఆచరించాలంటేనే భయపడే పరిస్థితి కల్పించారని సిటిజన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్ సంస్థ తెలిపింది. క్రైస్తవులు నివసించడానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించిన దేశాల్లో భారత్ 10వ స్థానంలో ఉన్నదని ఓపెన్ డోర్స్ సంస్థ చెప్పింది.

బుజ్జగింపు రాజకీయాలు

క్రైస్తవుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించేందుకు ప్రధాని మోడీ గత సంవత్సరం బుజ్జగింపు ప్రయత్నాలు ప్రారంభించారు. కొందరు క్రైస్తవ మత గురువులను డిసెంబర్ 25న ఆహ్వానించి వారితో చర్చలు జరిపారు. క్రైస్తవ సమాజం చేస్తున్న సేవలను కొనియాడారు. దేశంలో అట్టడుగు వర్గాల వారిని వలలో వేసుకోవడానికి బీజేపీ పలు అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసింది. దళితులను ఆకర్షించడానికి ఏర్పాటు చేసిన సామాజిక్ సంరాష్ట్ర మంచ్ వాటిలో ఒకటి. ముస్లింలలోని షియాలు, పస్మందాలు, సూఫీ తెగల వారి ఓట్ల కోసం రాష్ట్రీయ ముస్లిం మంచ్ అనే సంస్థను కూడా స్థాపించింది. బీజేపీ నేతలు ఎన్ని హామీలు ఇచ్చినప్పటికీ అట్టడుగు వర్గాల వారు వాటిని పెద్దగా పట్టించుకోవడం లేదు. వారి ఆగ్రహం లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిబింబిస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.



అమేథీ, రాయ్‌బరేలీ అభ్యర్థులపై
24 గంటల్లో నిర్ణయం

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే రెండు దశల ఎన్నికలు ముగిసాయి. అయినప్పటికీ కాంగ్రెస్ రాయబరేలీ, అమేథీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేదు. ఇప్పటివరకూ ఈ స్థానాల్లో అభ్యర్థుల్ని ఖరారు చేయకపోవడంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాల అభ్యర్థుల పేర్లను 24 గంటల్లో ప్రకటిస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే చెబుతున్నారు. ఈ విషయంలో ఎవరూ భయపడొద్దని ఆ పార్టీ నేత జైరాం రమేష్ తెలిపారు. కాగా 2019లో అమేథీలో రాహుల్‌గాంధీని బిజెపి నేత స్మృతి ఇరానీ ఓడించారు. ఈసారి కూడా స్మృతి ఇరానీ ఈ స్థానం నుంచే పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ మరోసారి ఈ స్థానం నుంచి పోటీ చేస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నారు. అమేథీ స్థానానికి ఐదో దశలో మే 20న ఎన్నికలు జరగబోతున్నాయి.

అనంత్‌నాగ్ ఎన్నిక వాయిదాపై విమర్శల వెల్లువ

- ఓటింగ్ సరళిని మార్చేందుకే .. : ముఫ్తీ, ఒమర్
- ఈసీ విశ్వసనీయతనే దెబ్బ తీస్తుంది : సీపీఐ(ఎం)

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని అనంత్‌నాగ్-రాజౌరీ లోక్‌సభ స్థానం ఎన్నికను ఇసి వాయిదా వేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నెల 7న జరగాల్సిన అనంత్‌నాగ్ లోకసభ ఎన్నికను ఈ నెల 25కు ఇసి మంగళవారం వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఈసీ నిర్ణయాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకించింది. అనంత్‌నాగ్ ఎన్నికను వాయిదా వేయిడం ఇసి విశ్వసనీయతను దెబ్బతీస్తుందని సీపీఐ(ఎం) నాయకులు ఎం.వై. తరిగామి విమర్శించారు. అలాగే ఈసీ నిర్ణయంపై పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) ఒమర్ అబ్దుల్లా అనేక ప్రశ్నలు సంధించారు. ఓటింగ్ సరళిని మార్చే లక్ష్యంతోనే ఈసీ ఈ ఎన్నికను వాయిదా వేసిందని విమర్శించారు. 'అనేక పార్టీల విజ్ఞప్తి మేరకు అనంత్‌నాగ్ ఎన్నికను వాయిదా వేస్తున్నట్టు ఈసీ ప్రకటించింది. అయితే ఇది బీజేపీ కుట్ర. ఎన్నిక వాయిదా విషయంలో అభ్యర్థులకు, ఓటర్లకు సంబంధం లేదు. బీజేపీ దాని మిత్రపక్షాలు మాత్రమే వాయిదా గురించి మాట్లాడుతున్నాయి. మేలో ఎగువ ప్రాంతాలకు వలస వెళ్లే ప్రజలు ఓటింగ్‌లో పాల్గొనకుండా చేయడానికే ఎన్నికను వాయిదా వేశారు. అయితే ఓటింగ్‌లో పాల్గొన్న తరువాతే వారంత వలస వెళతారని నేను నమ్ముతున్నాను' అని అబ్దుల్లా తెలిపారు. అలాగే, రాజౌరిలో ఎన్నికల సభలో ముఫ్తీ మాట్లాడుతూ 'బీజేపీ, దాని మిత్రపక్షాలకు అనుకూలంగా ఓటు వేసేందుకు, ఓటు హక్కు వినియోగించుకోకుండా ప్రజలను భయపెట్టేందుకు ఉద్దేశపూర్వకంగానే ఎన్నికలను అధికారులు వాయిదా వేశారు' అని ముఫ్తీ విమర్శించారు. ఈసీ నిర్ణయానికి వ్యతిరేకంగా శ్రీనగర్‌లో బుధవారం పీడీపీ వీధి నిరసన కార్యక్రమం నిర్వహించింది. ఈ నిరసనలో పార్టీ సీనియర్ నాయకులు నయీమ్ అక్తర్ మాట్లాడుతూ ' ఇది ఎన్నికలకు ముందు జరిగిన రిగ్గింగ్. తనకు వ్యతిరేకంగా పరిస్థితి ఉందని బీజేపీ గుర్తించింది. దురదృష్టవశాత్తు బీజేపీకి ఈసీ సాధనంగా మారింది. ఏ నివేదిక ఆధారంగా ఎన్నికలను వాయిదా వేశారో ఆ నివేదికను బహిర్గతం చేయాలి' అని డిమాండ్ చేశారు.

అయితే ఈసీ నిర్ణయాన్ని బీజేపీ, జమ్ముకాశ్మీర్ అప్నీ పార్టీ (జేకేఏపీ), జమ్ముకాశ్మీర్ పీపుల్స్ కాన్ఫరెన్స్, గులాం నబీ అజాద్‌కు చెందిన డెమొక్రాటిక్ ప్రొగ్రెసివ్ ఆజాద్ పార్టీ (డీపీఏపీ) స్వాగతించాయి.



70 లక్షల మంది మహిళల పేర్లు మిస్సింగ్

- పెండ్లి అయ్యాక.. యూపీ ఓటర్ల జాబితా నుంచి ఓట్లు గల్లంతు
- వివాహం తర్వాత పలు ఆంక్షలు, సమస్యలు
- ఓటరు ఐడీ కోసం అత్తింటి వారి అనుమతి అవసరం

లక్నో : యూపీలో ఓటరు జాబితా నుంచి పెండ్లైన మహిళల ఓట్లు గల్లంతవుతున్నాయి. ఇలా దాదాపు 70 లక్షల మంది మహిళల పేర్లు ఓటరు జాబితాలో లేకపోవటం చర్చనీయాంశంగా మారుతున్నది. ఓటు వేయటానికి వారు అర్హులే అయినప్పటికీ.. ఓటరు జాబితాలో వారి పేర్లు కనిపించటం లేదు. దీంతో సదరు మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నామని వాపోతున్నారు.

పెండ్లైన తర్వాత మహిళలపై పలు ఆంక్షలు వస్తున్నాయి. సమస్యలూ ఉంటున్నాయి. అత్తమామల అనుమతితోనే వారు ఓటరు ఐడీలను పొందాల్సి వస్తున్నది. "పెండ్లికి ముందు, నేను నా సోదరులను ఓటింగ్ అడిగినప్పుడల్లా, వారు నాకు పెండ్లి తర్వాత ఓటు వేయాలని చెప్పారు. నాకు పెండ్లయ్యాక అధికారులు మా ఇంటికి స్వయంగా వెళ్లి ఓటరు గుర్తింపు కార్డు ఇస్తారని నా భర్త చెప్పేవాడు. కానీ ఎప్పుడూ అలా జరగలేదు. నా కుటుంబంలో, ఓటు వేయాలనే నా కోరికను ఎవరూ సీరియస్‌గా తీసుకోరు. కానీ ఈ సంవత్సరం ఓటు గురించి నేనే బాధ్యత తీసుకున్నాను. ఓటర్ ఐడీ కార్డును ఎలా పొందాలో తెలుసుకున్నాను. జనవరిలో పని నుంచి ఒక రోజు సెలవు తీసుకున్నా. నగరంలోని ఒక ప్రాథమిక పాఠశాలకు వెళ్లి, చివరకు దానిని పొందాను" అని పశ్చిమ యూపీకి చెందిన నిర్మల అనే మహిళ ఒకరు తెలిపారు.

2011 జనాభా లెక్కల ప్రకారం యూపీలో 18 ఏండ్లు పైబడిన మహిళలు దాదాపు 7.7 కోట్ల మంది ఉన్నారు. అయితే భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) గణాంకాల ప్రకారం రాష్ట్రంలో కేవలం 7 కోట్ల మంది మహిళా ఓటర్లు మాత్రమే నమోదయ్యారు. అంటే, దాదాపు 70 లక్షల మంది మహిళా ఓటర్ల పేర్లు గాయబ్ అయ్యాయి. యూపీలోని ఒక్కో నియోజకవర్గం నుంచి సగటున 87,500 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోతున్నారు. ప్రణయ్ రాయ్, దొరబ్ ఆర్ సోపరివాలా రాసిన ది వెర్డిక్ట్ అనే పుస్తకంలో మహిళా ఓటర్ల మిస్సింగ్ విషయం కూడా ప్రస్తావించబడింది. పుస్తకం డేటా ప్రకారం.. 2019 ఎన్నికలకు ముందు, భారత్ అంతటా 2.1 కోట్ల మంది మంది మహిళా ఓటర్లు జాబితా నుంచి మిస్స య్యారు. ఇందులో యూపీ నుంచి అధికంగా ఉన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర (23 లక్షలు), రాజస్థాన్ (12 లక్షలు), బీహార్ (8 లక్షలు), మధ్యప్రదేశ్ (80 లక్షలు)లు ఉన్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికలలో జాతీయ సగటు పరంగా పురుషులు, మహిళా ఓటర్లలో దాదాపు సమాన శాతం పోలింగ్ నమోదు కాగా.. యూపీ వంటి కొన్ని రాష్ట్రాలు వెనుకబడి ఉన్నాయి.

యూపీలో ఓటర్ల సంఖ్య 2021లో 14.71 కోట్ల నుంచి 15.02 కోట్లకు పెరిగింది. ఇందులో దాదాపు 7 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 2022లో, అప్పటి యూపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ అజయ్ కుమార్ శుక్లా మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాల సవరణ సమయంలో మహిళలు పెద్ద సంఖ్యలో నమోదు చేసుకోవడం వల్ల లింగ నిష్పత్తి 11 పాయింట్లు మెరుగుపడిందనీ, నవంబర్ 1, 2021 నాటికి 1,000 మంది పురుష ఓటర్లకు 857 మంది మహిళలు ఉన్నారనీ, డిసెంబర్ 5, 2021 నాటికి అది 868కి చేరిందని వివరించారు.

"నా ఓటరు గుర్తింపు కార్డును నా భర్త పొందాడు. ఒకరోజు నా ఆధార్ కార్డు తీసుకుని దరఖాస్తు చేశాడు. నేను ఏ రాజకీయ పార్టీకి లేదా గుర్తుకు ఓటు వేయాలో అర్థం కావడం లేదు. ఆయన సూచించే పార్టీకే నా ఓటు వేస్తాను" అని కవిత(25) అన్నారు. ఓబీసీలు అధికంగా ఉండే యూపీలోని ఖేరా గ్రామంలో అమత కశ్యప్(35) మాట్లాడుతూ.. ఒక పంచాయతీ సభ్యుడు తన మామగారిని తట్టి లేపిన తర్వాతే తనకు ఓటరు ఐడీ కార్డు వచ్చిందని చెప్పారు. "ఇక్కడి మహిళలు, అత్తమామలు అనుమతించిన తర్వాతే ఓటరు గుర్తింపు కార్డులు పొందడం ఆనవాయితీ. మేము వెళ్లి దానిని ఎలా డిమాండ్ చేస్తాము?" అని ఆమె వాపోయారు.

'మాకు రోడ్డు ఎందుకు లేదు?'

బాగ్‌పత్ గ్రామాల్లోని మహిళా ఓటర్లకు, మద్యపానం నుంచి మహిళల భద్రత వరకు సంక్షేమ పథకాల పంపిణీ వరకు అన్నీ సమస్యాత్మకంగానే ఉన్నాయని అక్కడి స్థానికులు చెప్తున్నారు. ఖేరాకు చెందిన ఒక ఇంటి పనిమనిషి(40) డాలీ కశ్యప్ మాట్లాడుతూ.. బాగ్‌పత్‌లో అక్రమ మద్యం కారణంగా ఇటీవల నలుగురు మరణించారని చెప్పారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో, యూపీ ఎక్సైజ్ ఆదాయంలో ఆల్ టైమ్ హై రికార్డ్‌తో కర్నాటకను అధిగమించింది. 2017లో రూ.14,000 కోట్ల నుంచి రూ.42,250 కోట్లకు చేరుకున్నది. "మా ప్రాంతంలో మద్యం దుకాణాలు పెరుగుతున్న కారణంగా ఎక్కువ మంది పురుషులు దానికి బానిసలవుతున్నారు. గత ఆరు నెలల్లో నలుగురు వ్యక్తులు మరణించారు. భర్త చనిపోయిన తర్వాత ఇంటి నిర్వహణ భారం భార్యదే. కానీ వచ్చే కొద్దిపాటి సంపాదనతో పిల్లలను ఎలా చదివించగలుగుతాం?" అని డాలీ ప్రశ్నించారు.

మల్కాపూర్‌లోని ఇటుక బట్టీల వద్ద ఉన్న మహిళలు కొందరు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం తమకు ఇంకా అందలేదని మల్కాపూర్ గ్రామస్తులు చెప్పారు. "పోలింగ్ రోజున, మా గ్రామం నుంచి ఒక ట్రాక్టర్ పోలింగ్ బూత్‌కు వెళ్తుంది. కానీ అది పురుషులతో నిండి ఉంటుంది. మేము వారితో ఎలా ప్రయాణించగలం? ఇది మమ్మల్ని ఓటు వేయకుండా నిరుత్సాహపరుస్తుంది" అని మహిళా ఓటర్లు వాపోయారు.

ఖస్పురా గ్రామంలో మహిళలు కనెక్టివిటీ సరిగా లేదని కొందరు మహిళలు ఫిర్యాదు చేశారు. లక్ష్మీ త్యాగి అనే 65 ఏండ్ల వృద్ధుడు మాట్లాడుతూ.. గ్రామాన్ని పోలింగ్ స్టేషన్‌కు కలిపే రహదారి లేదు అని చెప్పాడు. వైశాలి త్యాగి అనే యువతి(24) మాట్లాడుతూ.. "ఈ గ్రామంలోని చాలా మంది యువతులలాగే నేను కూడా గ్రాడ్యుయేట్. కానీ రవాణా సౌకర్యం లేకపోవడంతో కెరీర్‌ను కొనసాగించలేక పోతున్నాం. అలాంటప్పుడు మన చదువు వల్ల ఉపయోగం ఏమిటి? మోడీ ప్రభుత్వం మాలాంటి మహిళల కోసం ఎందుకు రహదారిని నిర్మించలేదు?" అని సదరు యువతి ప్రశ్నించారు.

ఇది నయవంచక పాలన ...!

- మోడీ ఏలుబడిలో మహిళల బతుకులు దుర్భరం
- పెరిగిపోతున్న లైంగిక వేధింపులు, హింస, అవమానాలు
- రాజకీయ రిజర్వేషన్లపై దాటవేత... మహిళా బిల్లుపై మౌనం
- మైనారిటీ మహిళల అభివృద్ధికి చట్టం అవసరం
- వారిది ఆది నుండీ పురుషాధిక్య సిద్ధాంతమే

నరేంద్ర మోడీ పాలనలో మహిళల బతుకులు దుర్భరంగా మారాయి. వారిపై అకృత్యాలు, అఘాయిత్యాలు, దాష్టీకాలు నానాటికీ పెరిగిపోయాయి. బీజేపీ నాయకులే ఈ అమానుష చర్యలకు తెగబడుతున్న ఉదంతాలు కోకొల్లలు. పురుషాధిక్య సిద్ధాంతాన్ని ప్రవచించే బీజేపీ నేతలు మహిళలు చెప్పు కింద తేలు మాదిరిగా పడి ఉండాలని కోరుకుంటున్నారు. ఎన్నికల సమయంలో వారికి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా పచ్చి మోసానికి పాల్పడుతున్నారు. లైంగిక మైనారిటీల హక్కులను కూడా కాలరాయాలని చూస్తున్నారు.

న్యూఢిల్లీ : 'మహిళా సమ్మాన్', 'బేటీ బచావ్...బేటీ పడావ్' వంటి నినాదాలతో మహిళా లోకాన్ని ఆకర్షించి వారి ఓట్లను కొల్లగొట్టాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. ఉద్యోగావకాశాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తానంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పింది. రాజకీయాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తానని ఊరించింది. లైంగిక మైనారిటీల అభివృద్ధికి చట్టాన్ని తీసుకొస్తానంటూ తీయని కబుర్లు చెప్పింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీలన్నింటినీ గాలికి వదిలేసింది. వాస్తవానికి మోడీ ప్రభుత్వ పాలనలో మహిళల బతుకులు మరింత దుర్భరమయ్యాయి. మహిళలు, బాలికలపై లైంగిక దాడులు నిత్యకృతమయ్యాయి.

చెప్పిందేమిటి?

మోయలేని భారం

కుటుంబ బాధ్యతలను మోస్తున్న మహిళలపై ద్రవ్యోల్బణం కారణంగా తీవ్రమైన ఒత్తిడి కలుగుతోంది. నిరుద్యోగం, వలసలు పెరిగిపోతుండడంతో మహిళలపై బాధ్యతల భారం పెరుగుతోంది. చాలీచాలని వనరులతో కుటుంబ బాధ్యతలను తలపై వేసుకోవాల్సి రావడంతో మహిళలు పౌష్టికాహారలోపంతో అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రపంచంలోని 126 దేశాల్లో పౌష్టికాహారలోపంపై అధ్యయనం నిర్వహించగా భారత్ 107వ స్థానంలో నిలిచింది.

8 నయవంచన!

ఉద్యోగాలు లేవు... ఉన్నా వేతనాలు అంతంతే


ఉద్యోగుల్లో మహిళల సంఖ్య పెరగాల్సింది పోయి తగ్గిపోతోంది. ఒకవైపు ఉద్యోగావకాశాలు సన్నగిల్లుతుంటే మరోవైపు ఉన్న ఉద్యోగాల కోసం తీవ్రమైన పోటీని ఎదుర్కోవాల్సి వస్తోంది. దీంతో ఉద్యోగుల్లో మహిళల సంఖ్య పడిపోతోంది. మహిళలు ఎక్కువగా అనధికారిక, అసంఘటిత రంగాల్లో పనిచేస్తుంటారు. దీంతో వారికి అత్యంత తక్కువగా వేతనాలు లభిస్తున్నాయి. సేవలకు సంబంధించిన రంగాల్లో మహిళలు ఎక్కువగానే పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు వారిని అగౌరవపరిచేలా ఉంటున్నాయి. వీరికి సగటున నెలకు కేవలం ఐదు వేల రూపాయలు మాత్రమే లభిస్తున్నాయి.

పెచ్చరిల్లిన దాష్టీకాలు

గడచిన పది సంవత్సరాల కాలంలో అంటే మోడీ ప్రభుత్వ హయాంలో మహిళలపై లైంగిక వేధింపులు, హింస, దూషణలు పెరిగిపోయాయి. 2011లో ఇలాంటి కేసులు 2,28,650 నమోదు కాగా 2022 నాటికి ఆ సంఖ్య 4,28.278కి పెరిగింది. అంటే ఈ తరహా కేసుల సంఖ్య గణనీ యంగా పెరిగిపోయిందని అర్థమవు తోంది. 'ఇండియా స్పెండ్' అనే సంస్థ నిర్వహించిన ఓ అధ్య యనం ప్రకారం గత ఐదు సంవత్సరాల కాలంలో లింగ మైనారిటీలపై హింసాత్మక ఘటనలు నాలుగున్నర శాతం పెరిగాయి.

రాజకీయ రిజర్వేషన్లు ఏవి?

రాజకీయ సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటన చేసినప్పటికీ దాని అమలును 2034 వరకూ వాయిదా వేశారు. ఇలా చేయడం ఎన్నికల సమయంలో మహిళలను మోసం చేయడమే అవుతుంది. కాగా లైంగిక మైనారిటీలు వ్యతిరేకించినప్పటికీ ట్రాన్స్‌జెండర్ చట్టాన్ని, నిబంధనలను శాసనసభలో ఆమోదించారు.



బీజేపీ నేతలూ దోషులే

మహిళలపై బీజేపీ నేతలు వేధింపులకు పాల్పడిన కేసులు అనేకం వెలుగులోకి వచ్చాయి. ఉన్నావ్ కేసులో కుల్‌దీప్ సింగ్ సహా ఆరుగురు బీజేపీ సభ్యులకు ప్రమేయం ఉంది. ఓ చిన్నారిపై ఆటవికంగా అత్యాచారం జరిపి, హత్య చేసిన కేసులో ఏడుగురు బీజేపీ అనుబంధ వ్యక్తులు నిందితులు. గుజరాత్‌లో వెలుగు చూసిన బిల్కిస్ బానో కేసులో బీజేపీతో సంబంధమున్న ఏడుగురు వ్యక్తులు దోషులుగా తేలారు. మహిళా రెజ్లర్లపై బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడిన ఉదంతం దేశంలో పెను సంచలనమే రేపింది. వీరందరికీ బీజేపీ బాసటగా నిలిచింది. వారికి బహిరంగంగా మద్దతు తెలిపింది. పైగా వారిని ప్రశంసించింది కూడా. మణిపూర్‌లో మహిళలను బహిరంగంగా వేధించి అవమానిస్తే ప్రధాని మోడీ మౌనం వహించారు. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలపై లైంగిక వేధింపులు, నేరాలకు పాల్పడే దుండగులు ఎందుకు భయపడతారు?

మహిళా బిల్లుపై మోసం

మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటులో అంగీకారం తెలిపిన తర్వాత, ప్రజల నుండి డిమాండ్ పెరిగిన నేపథ్యంలో దానిని అమలు చేస్తానని నమ్మబలికిన తర్వాత బీజేపీ తన వైఖరిని మార్చుకుంది. అది కూడా ఎన్నికలు ముగిసిన తర్వాత. 2034 తర్వాతే బిల్లును అమలు చేస్తానని చెప్పి చివరికి ప్రజలను మోసం చేసింది.

మైనారిటీ మహిళలపై చిన్నచూపు

మైనారిటీ మహిళల హక్కులకు 'నల్సా తీర్పు' ఓకే చెప్పింది. ప్రభుత్వానికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే దానిని అమలు చేయాల్సిన ప్రభుత్వం, లోక్‌సభలో బిల్లును ఆమోదించి అందుకోసం అంగీకారం పొందింది. అయితే దానికి ఇప్పటి వరకూ రాజ్యసభ ఆమోదం లభించ లేదు. మైనారిటీ మహిళలకు చెందిన సంఘాలన్నీ దీనిని వ్యతిరేకించాయి. ఎందుకంటే లింగ గుర్తింపును ప్రభుత్వ అధికారులే సరిచూడాలని అవి డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వ చర్య మైనారిటీ మహిళలను కించపరిచేలా, వారిని అణచివేసేలా ఉంది. అంతేకాక వివాహం, దత్తత, వారసత్వ ఆస్తికి సంబంధించి ఆ తరగతికి చెందిన వారికి ఉన్న హక్కులను ఈ బిల్లు తోసిపుచ్చుతోంది. మహిళలు, లైంగిక మైనారిటీల సంక్షేమం గురించి మాట్లాడుతున్న బీజేపీ వాస్తవానికి వారిని వంచిస్తోంది. వారి జీవితాలను అణచివేస్తోంది.

వారిది పురుషాధిక్య సిద్ధాంతం

బీజేపీ, సంఘ్ పరివార్ ప్రాథమికంగా పురుషాధిక్యతను కోరుకుంటాయి. అంబేద్కర్ ప్రతిపాదించిన హిందూ కోడ్ బిల్లు వంటి మహిళల హక్కుల పరిరక్షణకు ఉద్దేశించిన బిల్లులను సైతం వ్యతిరేకించిన చరిత్ర వాటికి ఉంది. మహిళలు పురుషుల అధీనంలో ఉండాలని, పిల్లలను సాకడం, పెంచడమే వారి ఏకైక బాధ్యత అని అవి సిద్ధాంతీకరించాయి.


సంపాదకీయం

వచ్చారు సరే.. తెచ్చిందేమిటి...?

సారొచ్చారు.. అలా వచ్చి ఇలా వెళ్లారు. త్వరలోనే ఆయన మళ్లీ వస్తారు. ఎందుకంటే ఇది ఎన్నికల సీజన్ కాబట్టి. కానీ ఆయన ఎన్నిసార్లు రాష్ట్రానికి వచ్చినా ఇప్పటిదాకా మనకేం ఇచ్చారో, భవిష్యత్‌లో ఏం ఇవ్వబోతారో చెప్పరు గాక చెప్పరు. ఎందుకంటే ఇప్పటిదాకా ఇచ్చిందే లేదు. మున్ముందు ఇవ్వబోయేది కూడా ఏమీ ఉండదు కాబట్టి. మోడీ తాజాగా మెతుకు సీమకు వచ్చారు. త్వరలో వరంగల్, వేములవాడ, మహబూబ్‌నగర్, హైదరాబాద్‌లో కూడా ఆయన పర్యటించనున్నారు. ఎలక్షన్ల క్యాంపెయిన్ సందర్భంగా రాష్ట్రానికి ఆయన రావొచ్చును, పోవచ్చును, తన పార్టీ తరపున ప్రచారం చేసుకోనూ వచ్చును. కానీ గత పదేండ్ల నుంచి గద్దె మీద కూర్చున్న పార్టీగా బీజేపీ తెలంగాణకు ఏం చేసింది? ఏమిచ్చిం దనేది చెప్పటం ప్రధానిగా ఆయన కనీస బాధ్యత, ధర్మం. కానీ పొద్దున లేస్తే దేశం కోసం.. ధర్మం కోసమంటూ ఊకదంపుడు ఉపన్యాసాలతో ఊదరగొట్టే ఆ పెద్ద మనిషి...తన కర్తవ్యాన్ని, బాధ్యతను విస్మరించారు. మరోసారి రాష్ట్ర ప్రభుత్వంపైనా, ముఖ్యమంత్రి రేవంత్ పైనా విమర్శలు గుప్పించేందుకే పరిమితమయ్యారు. 'ఆర్‌ఆర్ (రేవంత్ రెడ్డి) ట్యాక్స్' అంటూ సరికొత్త పదాన్ని జనం మీదికి వదిలి, తన తప్పిదాల గురించి 'తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ...' అనే లెవల్లో ఫోజుకొట్టారు. షరా మామూలుగా ముస్లింలకు సంబం ధించిన రిజర్వేషన్లపై మరోమారు తన అక్కసును వెళ్లగక్కటమనేది ఆ అంశంపై బీజేపీ విధానాన్ని తేటతెల్లం చేసింది.

> రిజర్వేషన్లకు సంబంధించి గతంలో సుప్రీంకోర్టు తీర్పులు, వివిధ కమిషన్ల సిఫారసులు, వీటన్నింటికీ మించి అత్యున్నతమైన రాజ్యాంగం, దాని దిశా నిర్దేశంలో నడిచే పార్లమెంటు... ఇలా అనేక వ్యవస్థలున్నప్పుడు వాటిని కాదని ఓట్ల కోసం ఏకోన్ముఖంగా అడ్డగోలు వ్యాఖ్యలు చేయటం ప్రధానికే చెల్లింది. ఇలాంటి టక్కుటమారా గజకర్ణ గోకర్ణ విద్యలకు చైతన్య వంతమైన తెలంగాణ సమాజం లొంగబోదనే విషయాన్ని బీజేపీ పరివారం గ్రహిస్తే మంచిది.

దేశవ్యాప్తంగా ఇటీవల చర్చనీయాంశమైన అంశం ఎలక్టోరల్ బాండ్లు. ఈ రూపేణా వచ్చిన ఫండులో సగానికి (రూ.8,268 కోట్లు) పైగా కాషాయ పార్టీ ఖాతాలోకే వెళ్లాయన్నది దేశ ప్రజలందరికీ తెలిసిందే. అలా ఇవ్వని




కంపెనీలపై ఈడీ, సీబీఐ, ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులతో దాడులు చేయించింది ఆ పార్టీ. ఈ దాడులు జరిగిన మరుసటి రోజే కమలం ఖాతాలోకి అప్పనంగా సొమ్ములొచ్చి పడ్డాయనేది ప్రజలందరికీ తెలుసు. దీన్నిబట్టే బీజేపీకి, కార్పొరేట్ సంస్థలకు మధ్య ఎంత బలమైన బంధముందో విదితమవుతున్నది. ఇలాంటి వాస్తవాలన్నింటినీ మరుగుపరిచి, మసిపూసి మారేడుకాయ చేయటం మోడీకే చెల్లింది. ఆర్‌ఆర్ ట్యాక్స్ రూపంలో హస్తం పార్టీకి కొందరు గుత్తేదారులు వెనుక దర్వాజా ద్వారా నుంచి సొమ్ములు పంపుతున్నారన్నది ఆయన మెదక్‌లో చేసిన ఆరోపణ.

ఆ రకంగా వచ్చిన డబ్బు సంచులను ఆర్‌ఆర్ ఢిల్లీకి (కాంగ్రెస్ అధిష్టానం) పంపుతున్నారనేది పీఎం వాదన. ఈ ఆరోపణలు, వాదనల గురించి మాట్లాడాల్సి వస్తే... అసలు గత పదేండ్ల నుంచి కమలం పార్టీ చేసిందేమిటి..? సంపన్నులకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల మేర రాయితీలిచ్చి కార్పొరేట్ల గరిసెలను నింపింది మోడీ కాదా..? ఆర్‌ఆర్ ట్యాక్స్ అంటూ ఎద్దేవా చేస్తున్న ఆయన 'ఒకే దేశం-ఒకే పన్ను' పేరిట జీఎస్టీని తీసుకొచ్చి చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతీ సరుకు మీద పన్ను విధించింది వాస్తవం కాదా...? జీఎస్టీ ద్వారా వచ్చే పన్నుల్లో 64 శాతం పేదలు, మధ్య తరగతి ప్రజానీకం నుంచే వసూలవుతుండగా, కేవలం మూడు శాతం మాత్రమే దేశంలోని టాప్ పది మంది ధనవంతుల నుంచి వస్తోన్నట్టు ఆక్స్‌ఫామ్ తన నివేదికలో స్పష్టం చేసింది. 'కమల నాథులు' మాత్రం దీనిపై నోరు విప్పరు గాక విప్పరు.

అదే మెదక్ సభా వేదిక నుంచి రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు, హామీల గురించి ప్రస్తావించని ప్రధాని... మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు మాత్రం శతవిధాలా ప్రయత్నించారు. అసందర్భ ప్రేలాపనలాగా... 'ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను నేను బతికున్నంతకాలం ముస్లింలకు ఇవ్వబోను...' అని బల్లగుద్ది మరీ చెప్పటం దేనికి సంకేతం. ఆయన అలా చెప్పటం ద్వారా దేశ ప్రజలకు ఏం సందేశం ఇవ్వదలిచారు...? ఆ రిజర్వేషన్లకు సంబంధించి గతంలో సుప్రీంకోర్టు తీర్పులు, వివిధ కమిషన్ల సిఫారసులు, వీటన్నింటికీ మించి అత్యున్నతమైన రాజ్యాంగం, దాని దిశా నిర్దేశంలో నడిచే పార్లమెంటు... ఇలా అనేక వ్యవస్థలున్నప్పుడు వాటిని కాదని ఓట్ల కోసం ఏకోన్ముఖంగా అడ్డగోలు వ్యాఖ్యలు చేయటం ప్రధానికే చెల్లింది.

ఇలాంటి టక్కుటమారా గజకర్ణ గోకర్ణ విద్యలకు చైతన్య వంతమైన తెలంగాణ సమాజం లొంగబోదనే విషయాన్ని బీజేపీ పరివారం గ్రహిస్తే మంచిది. సాయుధ రైతాంగ పోరాట వారసులుగా ఆ చైతన్యాన్ని మనం ఇప్పుడు ప్రదర్శించాల్సిన తరుణం ఆసన్నమైంది.

మోడీ గ్యారంటీలు - ప్రచారార్భాటం



సారంపల్లి మల్లారెడ్డి
9490098666

18వ లోక్‌సభ ఎన్నికలు 2024 ఏప్రిల్ 19 నుంచి జూన్ 2 వరకు 7 విడతలుగా పోలింగ్ జరుగుతున్నది. తిరిగి 3వ సారి అధికారం చేపట్టడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని బీజేపీ కూటమి 'మోడీ గ్యారంటీల' పేరుతో విస్తృత ప్రచారం గావిస్తున్నది. ప్రచార, ప్రసార సాధనాలను వినియోగించడమేకాక సొంత సోషల్ మిడియా ద్వారా జరుగుతున్న ప్రచారం వెగటు పుట్టిస్తున్నది. గత పదేండ్లలో జరగని కృషిని జరిగినట్లు చెప్పడంతో పాటు 2047 నాటికి 'వికసిత భారత్' ఏర్పాటు చేస్తామని చెబుతున్నది. ప్రస్తుతం దేశం 'ఆత్మ నిర్భర్ భారత్'(స్వయం పోషకత్వ దేశం)గా మారిందని చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదు. 144 కోట్ల జనాభాలో నేటికి దారిద్ర్యరేఖకు దిగువన 30శాతం మంది ప్రజలున్నట్లు ఆర్‌బిఐ మాజీ అధ్యక్షులు రంగారాజన్ కమిషన్ చెబుతుండగా, మోడీ ప్రభుత్వం తమ పదేండ్ల పాలనలో 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖనుంచి ఎగువకు తెచ్చామని చెప్పింది. అదే సందర్భంలో 81 కోట్ల మందికి రానున్న ఐదేండ్లకు నెలకు 5 కిలోల చొప్పున ఉచిత ఆహార పంపిణీ చేస్తామని వాగ్దానం చేసింది. ఈ పథకం ద్వారా పరోక్షంగా దారిద్ర్యం ఉన్నట్లు అంగీ కరించడమే. బీజేపీ పాలనలో ఒకశాతం కార్పొరేట్లకు 40 శాతం దేశ సంపద పోగుబడినట్లు, 50శాతం అట్టడుగు జనాభా చేతిలో మూడు శాతం సంపద మాత్రమే ఉందని 'ఆక్స్‌ఫామ్' నివేదిక వెల్లడించింది. 2020 నాటికి దేశంలో శతకోటీశ్వరులు 102 నుంచి 1695కు పెరి గారు. దేశ ఆర్థిక సంపద కార్పొరేట్‌ల చేతులలో బందీ అయిందని చెప్పడానికి ఇంతకన్నా ఉదహరణ అవసరం లేదు. మోడీ గ్యారంటీల పేరుతో జరిగిన అభివృద్ధి పట్టికలో చూడొచ్చు.



డబుల్ ఇంజన్ సర్కార్ పేర బీజేపీ పాలిత రాష్ట్రాలలో అభివృద్ధి బాగా జరిగినట్లు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదు. దారిద్ర్యం, నిరుద్యోగం పెరగడమేకాక శాంతి-భద్రతల సమస్య తీవ్రంగా ఉంది. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో భాగంగా 'వాషింగ్ మిషన్' విధానాన్ని అమలు జరుపుతున్నది. అనగా వేలకోట్ల అవినీతిపరులు తమపార్టీలోకి రావడంతో వారి అవినీతి ఆరోపణలను తొలగించి వేస్తున్నారు. అశోక్ చౌహన్(కార్గిల్ ఇండ్ల కుంభకోణం), అజిత్ పవార్ (రూ.25 వేల కోట్లు), నవీన్ జిందాల్ (ఎన్నికల బాండ్లు), గాలిజనార్దన్‌రెడ్డి (వేల కోట్ల ఐరన్ ఒర్), తపస్ రాయ్, సువేందర్‌రాయ్ లాంటి 60 మందికి వాషింగ్ మిషన్ పథకం కింద అవినీతి నేరాలను తొలగించారు. ఇప్పటికి ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సొరేన్‌తో పాటు అనేకమంది ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా జైలులో పెట్టారు. మాజీ ముఖ్యమంత్రి మధుకోడాను అక్రమ గనుల కేసులో అరెస్టు చేసి అతని భార్యను బీజేపీలో చేర్చుకుని కేసు ఉపసంహరింప జేశారు.

రాజ్యాంగ హననం

రాజ్యాంగం కల్పించిన హక్కులను కాజేసి, ప్రథమిక హక్కులను హరించివేస్తున్నారు. 370 ఆర్టికల్ సవరణతో శాసన సభను రద్దు చేసి కాశ్మీర్ రాష్ట్రాన్ని, లడక్‌ను కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చారు. రాష్ట్రాల పన్ను ఆదాయాన్ని తగ్గించడానికి, ముఖ్యంగా బీజేపీయేతర రాష్ట్రాల ఆధాయాన్ని దెబ్బకొట్టడానికి ఒకే పన్ను విధానం 'జీఎస్‌టి' తెచ్చింది. బ్యాంకులకు వేల కోట్లు ఎగనామం పెట్టిన కార్పొరేట్లకు తిరిగి రుణాలు ఇవ్వడానికి బ్యాంకుల సవరణ చట్టం ద్వారా 27 బ్యాంకులను 12 గ్రూపులుగా మార్చారు. అక్రమ లావాదేవిలతో అధిక ఆదాయాన్ని ప్రకటించిన అదాని కార్పొరేట్‌పై అమెరికా సంస్థ హిండెన్ బర్గ్ సంస్థ చేసిన పరిశోధనలను పార్లమెంట్‌లో చర్చించడానికి మోడీ ప్రభుత్వం నిరాకరించింది. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం రాజ్యాంగ విరుద్ధంగా కొనసాగిస్తున్నది. ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే టారిఫ్, ఒకే ఛానల్ పేరుతో విద్యా విధానాన్ని, విద్యుత్‌చ్ఛక్తిని, మీడియాను కేంద్రం అదీనంలోకి తీసుకుంది. త్రిశూలం పేర ఈడి, ఐటి, సిబిఐ సంస్థలతో ప్రతిపక్షాలపై దాడులు సాగిస్తున్నది. ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నది. అక్రమంగా ఉపాచట్టం కింద మేధావులను అరెస్టు చేయడమేకాక, తమకు వ్యతిరేకంగా రాసిన 60 మంది జర్నలిస్టులను హత్యలకు గురయ్యారు. న్యూస్ క్లిక్ సంస్థ ఎడిటర్ ప్రబీర్ పురకాయస్తను జైళ్లో పెట్టారు. రాష్ట్రాల హక్కులను కాజేసే విధంగా రాజ్యాంగ చట్ట సవరణలు చేశారు.

పౌరసత్వ సవరణ చట్టం చేసి అఫ్ఘానిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుంచి వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వ హక్కులు అమలు చేస్తున్నారు. ముస్లింలకు గల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెబుతున్నారు. ఇప్పటికే దళిత, గిరిజన, మహిళా ఇతర మైనార్టీలపై భౌతిక దాడులకు దిగుతున్నారు. మోడీ మళ్లీ వస్తే ముస్లిం పర్సనల్‌లాను రద్దు చేయడంతో మైనార్టీలతో పాటు ఎస్సీ,ఎస్టీ, ఇతరులకు కల్పించే రిజర్వేషన్ హక్కులను కూడా రద్దు చేస్తారు. పార్లమెంట్‌ను రాజ్యాంగబద్దంగా నిర్వహించ కుండా బిల్లులన్ని మూజువాణి ఓటుతో అంగీకరింప చేసుకున్నారు. పార్లమెంట్ సమావేశ కాలాన్ని సగానికి కుదించారు. మూడోసారి బీజేపీ అధికారానికి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసి, అధ్యక్షతరహా పాలన తేస్తామని ఆర్ఎస్ఎస్ ప్రచారం చేస్తున్నది. గవర్నర్ల వ్యవస్థ ద్వారా బీజేపీయేతర రాష్ట్రాలలోని శాసనసభలలో ఆమోదించిన బిల్లులను ఆమోదించకుండా పెండింగులో పెట్టారు. తమిళనాడు, కేరళ, తెలంగాణ సుప్రీం కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ గవర్నర్ల వ్యవస్థలో ఎలాంటి మార్పు రాలేదు. ఎన్నికల కమిషన్ ఏర్పాటుకు ప్రధాని ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు జడ్జితో కలిసి త్రిసభ్య కమిటీ రికమండేషన్ చేయాల్సి ఉండగా సుప్రీంకోర్టు జడ్జిని తొలగించి కేంద్ర కేబినెట్ మంత్రితో త్రిసభ్య కమిటీ వేసి ప్రస్తుత ఎన్నికల కమిషన్‌ను రికమండ్ చేసి భారత అధ్యక్షునిచే ఆమోదింపజేసుకున్నారు.

వివరం	2014	2024
పెట్రోల్ లీటర్	రూ.71	రూ.102
క్రూడాయిల్ బ్యారల్	డాలర్లు 113	83
డాలర్‌తో రూపాయి విలువ	రూ.62	రూ.86
వంట గ్యాస్	రూ.410	రూ.1160 (855)
దేశ రుణాలు(లక్షలకోట్లు)	రూ.55.85	రు.155.31
పెద్దనోట్ల రద్దు	రూ.1000,2000 నోట్ల రద్దు వలన 99 శాతం బ్యాంకులకు నోట్లు వచ్చినప్పటికి 'బ్లాక్‌మని' రాలేదు	
ఉద్యోగాలు	యేటా రూ.2 కోట్లు ఇస్తాం, కానీ గత ప్రభుత్వ ఉద్యోగాలలో 50 శాతం కోత పెట్టారు.	
దేశ ఉద్యోగిత	18-64సం॥ల వారు 46.3 శాతం మాత్రమే. ప్రపంచంలో అతితక్కువ ఉద్యోగిత	
ధరలు	నిత్యావసరసరుకుల ధరలు పెరగడం వలన ఆకలిలో దేశం 111 వ స్థానానికి చెరింది.	
మహిళ రక్షణ చట్టం	మణిపూర్ హత్యలు, బ్రిజ్‌బూషణ్‌చే రెజ్లింగ్ క్రిడాకారులపై లైంగిక దాడులు	
అవినీతి 	రూ.16 వేల కోట్ల ఎన్నికల బాండ్లలో బీజేపీకి రూ.8250 కోట్లు వచ్చాయి. ఇచ్చిన వారికి లైసెన్సులు, కాంట్రాక్టులు 'క్విడ్-ప్రోకో'గా సహకరించారు.	
ఇడీ కేసులు 	ఈడి పెట్టిన కేసులలో 0.42 శాతం మాత్రమే పరిష్కారం జరిగాయి. 140 రకాల నేరాలకు విస్తరించారు. 2014, 22 మధ్య 121 మంది రాజకీయ నాయకులలో 115 మంది ప్రతిపక్షనేతలే అరెస్టు అయ్యారు.	
ఎన్నికల్లో ధనప్రవాహం 	2024 ఏప్రిల్ 17 నాటికి దేశంలో రూ.4,600 కోట్లు పట్టుకున్నారు. సగటున రోజుకు 100 కోట్లు పట్టుకోవడం జరిగింది. పట్టుబడని డబ్బు ఇంతకు నాలుగురేట్లు ఓటర్లకు చేరవేయడానికి పాలక వరాలు ప్రయత్నిస్తున్నాయి.	

> పౌరసత్వ సవరణ చట్టం చేసి అఫ్ఘానిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుంచి వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వ హక్కులు అమలు చేస్తున్నారు. ముస్లింలకు గల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెబుతున్నారు. ఇప్పటికే దళిత, గిరిజన, మహిళా ఇతర మైనార్టీలపై భౌతిక దాడులకు దిగుతున్నారు.మోడీ మళ్లీ వస్తే ముస్లిం పర్సనల్‌లాను రద్దు చేయడంతో మైనార్టీలతో పాటు ఎస్సీ,ఎస్టీ, ఇతరులకు కల్పించే రిజర్వేషన్ హక్కులను కూడా రద్దు చేస్తారు. పార్లమెంట్‌ను రాజ్యాంగబద్ధంగా నిర్వహించకుండా బిల్లులన్ని మూజువాణి ఓటుతో అంగీకరింపచేసుకున్నారు. పార్లమెంట్ సమావేశ కాలాన్ని సగానికి కుదించారు. మూడోసారి బీజేపీ అధికారానికి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసి, అధ్యక్షతరహా పాలన తేస్తామని ఆర్ఎస్ఎస్ ప్రచారం చేస్తున్నది.

ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ

దేశాన్ని 2025 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కలిగే విధంగాను ప్రపంచంలో 3వ ఆర్థిక వ్యవస్థగాను తెస్తామని ఆర్ఎస్ఎస్ నేతృత్వ బీజేపీ నిరంతరం ప్రచారం చేస్తున్నది. ప్రపంచంలో 1వ స్థానంలో అమెరికా 26 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో, 2వ స్థానంలో చైనా 17.57 ట్రిలియన్ డాలర్లతో, 4.23 ట్రిలియన్‌డాలర్లతో జర్మనీ, 4.21 ట్రి.డాలర్లతో జపాన్ దేశాలు ఉన్నాయి. ప్రస్తుత దేశ ఆర్థిక వ్యవస్థ 3.7 ట్రిలియన్ డాలర్లుతో 5వ స్థానంలో ఉంది. 3, 4 స్థానాలను అధిగమించ లేని దేశ ఆర్థిక పరిస్థితి 2వ స్థానంలోని చైనా ఆర్థిక వ్యవస్థకు చేరుకోగలమా? అయినా మోడీ ప్రభుత్వం కుహనా ఆర్థికవేత్తల ద్వారా 3వ స్థానానికి ఎదగగలమని ప్రచారం చేస్తున్నది. తలసరి ఆదాయంలో ప్రపంచంలో 120 స్థానంలో ఉన్నాం. కానీ జనాభాలో మొదటి స్థానంలో ఉన్నాం.

ఆర్థిక వ్యవస్థను చక్కదిద్ద డానికి అంగీకరించని బీజేపీ ప్రభుత్వం మతోన్మాద చర్యలను రెచ్చగొట్టి ప్రజలలో విభజనలు తెస్తున్నది. 5 వందల సంవత్స రాల పోరాట ఫలితంగా రామజన్మ ప్రాణప్రతిష్ఠ జరపడానికే వేల కోట్ల రూపాయలు వ్యయం చేసినట్లు చెబుతున్నారు. మతాల మధ్య ఘర్షణ సృష్టించి 3వ సారి గెలవడానికి ఎన్నికల గ్యారంటీలను ప్రచారం చేస్తున్నది. పదేండ్ల అనుభవం తరువాత 'మోడీ గ్యారంటీలు' అభూతకల్పనలేనన్న అభిప్రాయానికి వచ్చిన ఓటర్లు ప్రస్తుత బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లువేస్తారని గమనించాలి. ■

విద్వేష వాక్కుల వీరంగం

పోలింగ్ ముగిసిన రెండు రోజుల తర్వాత ప్రధాన మంత్రి చేసిన పైత్యప్రకోపిత ప్రసంగం దేశంలోనూ విదేశాల్లోనూ తీవ్ర ఖండనలకు గురైంది. ముస్లింలపై ఆయన వాడిన విద్వేష భాష, అలాగే వారి పట్ల బుజ్జగింపు ధోరణి అనుసరిస్తున్నట్లుగా ఆయన ఆరోపిస్తున్న పార్టీలపై వేసిన నిందలు ఆయన గుజరాత్ రోజులను గుర్తుచేస్తున్నాయి. 2002లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న ఆయన 2002 జాతి హత్యాకాండ తర్వాత ఇదే విధమైన రెచ్చగొట్టుడుకు పాల్పడ్డారు. ఇప్పుడు ఎన్నికల పోరాటం తొలి దశలోనే మళ్లీ ఆ భాషకు దిగాలని ఆయన ఎందుకు భావించాల్సి వచ్చిందనేది ఇక్కడ కీలకంగా విశ్లేషించ వలసిన అంశం.

ఏప్రిల్ 19న 120 సీట్లకు పోలింగ్ జరిగింది. ఇందులో 40 తమిళనాడు, పాండిచ్చేరిలో వున్నాయి. వీటిలో బీజేపీకి వచ్చే సీట్లు శూన్యం. మిగిలిన వాటిలో రాజస్థాన్‌లో 12,



ఉత్తరప్రదేశ్‌లో 8, మధ్యప్రదేశ్‌లో 6, ఉత్తరాఖండ్-మహారాష్ట్ర-అస్సాంలలో ఐదేసి చొప్పున, బీహార్‌లో 4, పశ్చిమ బెంగాల్‌లో 3, ఈశాన్యంలో 6, చత్తీస్‌గఢ్‌లో 1, జమ్ము కాశ్మీర్‌లో 1 వున్నాయి. గతసారి బీజేపీ ఈ రాష్ట్రాల్లో విజయం సాధించింది. కానీ ఈసారి ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో పరిస్థితి అంత సానుకూలంగా వున్నట్టు కనిపించడం లేదు. అదే నిజమైతే మూడో దఫా అధికారంలోకి రావాలనే ఆ పార్టీ కల కలగానే మిగిలిపోతుంది. అది నెరవేరడం అసాధ్యమవుతుంది.

PEOPLE'S DEMOCRACY

తమ పట్ల పెరుగుతున్న ఈ విస్తృత నిరసన మింగుడు పడని ఫలితమే ముస్లింలపై, వారిని బుజ్జగిస్తాయని ఆరోపించే పార్టీలపై ద్వేషం మరింత పెంచిన ప్రధాని స్పందనకు కారణం. ఇది ఆయనకు అలవాటైన పాత విద్యే. రాజస్థాన్‌లోని బాన్స్‌వారాలో ఆయన చేసిన ప్రసంగం అందుకే. కొద్ది మాసాల కిందట జరిగిన ఎన్నికలలో బీజేపీకి రాజస్థాన్ మంచి విజయాన్నే అందించింది. అలాంటి చోట ఏప్రిల్ 19 తొలి దశ పోలింగ్‌లో పరిస్థితి మారడం ఇందుకు కారణమైంది. దాంతో ప్రధాని కాంగ్రెస్‌పై దురుద్దేశపూరితమైన అసత్య ప్రచారానికి దిగారు. ముస్లింలు చొరబాటుదారులనీ ఎక్కువగా పిల్లలను కంటారనీ ఆరోపిస్తూ కాంగ్రెసు సంపద కట్టబెట్టేందుకు మొదటి అవకాశం ఇస్తుందని అభాండం వేస్తున్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఈ మేరకు వాగ్దానం చేశారని పచ్చి అవాస్తవం చెప్పేస్తున్నారు. కాంగ్రెసును గనక ఎన్నుకుంటే హిందూ మహిళల మంగళసూత్రాలను కొల్లగట్టి అందులోని బంగారం అత్యధికంగా ముస్లింలకు ధారాదత్తం చేస్తారని ఆరోపిస్తున్నారు. ఇది హిందూ మహిళలను రెచ్చగొట్టేందుకు చేసిన ప్రయత్నం. ఇక అదే రాజస్థాన్‌లో మరో తప్పుడు ఆరోపణ తెచ్చారు. కాంగ్రెస్ వస్తే దళితులు, గిరిజనుల రిజర్వేషన్లు తీసేసి ముస్లింలకు ఇస్తారని మాట్లాడారు. తన విధానాలను వ్యతిరేకించే పేద వర్గాలలో చీలికలు పెంచే పాచికే ఇది.

బీజేపీ అధికారంలోకి రావాలంటే హిందీ రాష్ట్రాలే కీలకం. కనుక ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో ఇలాంటివే మరిన్ని జరుగుతాయని భావించవచ్చు. ఇప్పటికే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆ పని మొదలెట్టేశారు కూడా. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే షరాయిత్ చట్టం అమలు చేస్తుందని ఆయన ఆరోపించారు.

ప్రధాని ప్రసంగాలు బీజేపీ నిబద్ధ ఓటర్లలో అత్యుత్సాహ పూర్వకమైన స్పందన తెచ్చాయి. ఇప్పటికిప్పుడు జరిగే ఎన్నికల్లో ప్రయోజనం కోసం తమ మౌలిక భావజాలానికి తిరిగి వెళ్లడం వారికి నచ్చింది. అంతేగాక తమ విధానాలపై పెరుగుతున్న నిరసనను ఎదుర్కోవడానికి కూడా ఇది ఉపయోగమని వారి ఆలోచన. ఆస్తుల పున:పంపిణీని, కుబేరులపై అదనపు పన్ను విధింపును కచ్చితంగా వ్యతిరేకిస్తూ ప్రధాని మాట్లాడినదానికీ దేశంలోనూ వెలుపలా కార్పొరేట్ ప్రపంచంలో కొందరు కూడా ఉత్సాహపడిపోయారు. ఆర్థిక అసమానతల తగ్గింపు కోసం ఇలా చేయాలనే యోచనను ప్రధాని పూర్తిగా తోసిపుచ్చడం వారికి నచ్చింది.

ప్రధానమంత్రి మాట్లాడిన తీరుపై సీపీఐ(ఎం), ఇతర ప్రతిపక్షాలు, దీనిపై ఆందోళన చెందిన పౌరులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ప్రజల్లో వివిధ తరగతుల మధ్య మనస్పర్ధలు సృష్టించే ఈ ప్రసంగం రాజ్యాంగ విరుద్ధమని, ఎన్నికల నియమావళికి వ్యతిరేకమని తెలిపాయి. ఈ ప్రసంగంపై ఎన్నికల సంఘం మొదట ఏమీ స్పందించలేదు. తర్వాత ఫిర్యాదును అధ్యయనం చేస్తున్నట్టు చెప్పింది. ఎన్నికల కమిషన్ తన రాజ్యాంగ బాధ్యత ఏ మేరకు నిర్వహిస్తుందనే దానిపై లక్షలాది మంది ఎదురు చూస్తున్నారు. అది ఆ విషయంలో విఫలమైతే ప్రజాస్వామ్యానికి అనర్థం. ఈ విషయంలో ఏం జరుగుతుందనేదాన్ని బట్టి ఎలక్షన్ కమిషన్ ఏ మేరకు మచ్చిక అయిందనేది తెలుసుకోవచ్చు. (ఇందులో సందేహించినట్టే ఎన్నికల కమిషన్ బీజేపీ అధ్యక్షుడు జె.పి. నడ్డాకు మాత్రమే..అది కూడా పైపై మాటలతో మొక్కు బడిగా తాఖీదు ఇచ్చి సరిపెట్టింది) మోడీ విద్వేష ప్రసంగాలు సన్నగిల్లిపోతున్న ఆ పార్టీ అవకాశాలను ఏ మేరకు మెరుగుపరుస్తాయి? అధిక ధరలు, నిరుద్యోగం, అవినీతి వంటి సమస్యలు ఓటర్లను చాలా ఆందోళన పరుస్తున్నాయని అనేక సర్వేలు చెబుతున్నాయి. నిజంగా అదే నిజమైతే వారిని పక్కదోవ పట్టించే ఇలాంటి తంతులు వృథానే అవుతాయి. అయినా అవి ఖండనపాత్రమే.

(ఏప్రిల్ 24 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

ప్రకృతి క్షేత్రం

"అమ్మా నేనెవరికి పుట్టాను?"
"నేను వేశ్యను నాయనా"
"మళ్ళీ అడుగుతున్నా;
నా తండ్రి ఎవరు?"
"ఎలా చెప్పగలను తండ్రీ...
ఆకలి నా అవసరం
మృగకామం వాడి అవసరం
అవసరానికి కులం ఏమిటి?
మతం ఏమిటి?
అవసరం అవసరమే
ఏ రేణువు కారణమో
ఎలా చెప్పగలను తండ్రీ..!"
"భయపడకమ్మా
నేను పరశురాముడ్ని కాను
ఈ కాలపు కొడుకును
కడవరకు నిన్ను కాసుకుంటా..
నవ మాసాలు మోసావు
పాలిచ్చి పెంచావు
ఈ జన్మకు జీవితానికి
సాక్షిగా నన్ను నిలిపావు"
"ధన్యుడిని తండ్రీ
గుర్తించావు
ఆకలికి కామానికి
తండ్రి గొడవెందుకు నాయనా?
మళ్ళీ మళ్ళీ చెబుతున్నా...
నీ జన్మ స్థానం
కుల మతాతీతమైన
ప్రకృతి క్షేత్రం.
తల్లి వాస్తవం
తండ్రి నమ్మకం
జన్మ జన్మల రహస్యం
ఇదేకద నాయనా..!"

-కె. శాంతారావు
9959745723

దేశ భవిష్యత్తుకు ఓ.. హెచ్చరిక



ఎన్ అజయ్ కుమార్

అక్కడ జరుగుతున్న సభ నక్సల్స్‌ది కాదు, పాకిస్తాన్ నుంచి అక్రమంగా చొరబడిన టెర్రరిస్టులది అంతకన్నా కాదు. ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు రచిస్తున్న ప్రణాళిక కూడా కానే కాదు. ఎక్కడో ఆడవి లోనో, రహస్య ప్రదేశంలో పెట్టుకున్న సమావేశం కూడా కాదు. దేశంలో అంతరిస్తున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడు కోవాలనే ధృడ సంకల్పంతో కలాలు, గళాలు ఒక్కటైన వేళ.. వరంగల్ నగరం నడిబొడ్డున కాకతీయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసుకున్న 'సమూహ' లౌకిక వేదికది. దేశాన్ని మనువాదంతో పాలించాలనుకునే ఆరెస్సెస్ పరివారానికి చెందిన ఏబీవీపీ ఈ సభపై దాడి చేయడం హేయమైన చర్య. దేశంలో ఇలాంటి దారుణాలు, మారణహోమాలు, విద్వేషపూరిత ఘర్షణలు జరగకుండా ఉండేందుకు, సమాజంలో లౌకిక స్ఫూర్తిని పెంపొందించే దృక్పథంతో అభిప్రాయాల్ని పంచుకుంటున్న సభపైనే ఈ దాడి జరగడం అత్యంత శోచనీయం. ఇలాంటి ఘటనలు చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యం ఉందా? లేదా అనే అనుమానం కలుగుతున్నది. సగటు మనిషిగా హృదయం ఆవేదనతో రగిలిపోతున్నది.

దేశాన్ని మనువాదంతో పాలించాలనుకుంటున్న బీజేపీకి ఇలాంటి సభలు, సమావేశాలు రుచిం చడం లేదు. 'సమూహ' సభపై జరిగిన దాడే కాదు, ఇటీవల హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ లో కూడా ప్రగతిశీల భావాలు గల కార్యకర్తలపై ఏబీవీపీ నాయకులు దాడికి పూనుకున్నారు. ఈ మధ్య అక్కడ జరిగిన ఎన్నికల్లో ఏబీవీపీపై ఎస్ఎఫ్ఐ కూటమి విజయం సాధించిన విషయం విదితమే. సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం సందర్భంగా వాల్‌పోస్టర్లు, బ్యానర్లు కడుతున్న కార్యకర్తలపై ఇలాగే ఘర్షణకు దిగారు. వారిపై కట్టెలతో దాడి చేయడంతో ఒకరి తలపగిలి ఆస్పత్రిలో చేరాల్సి వచ్చింది.ఇలాంటి ఘటనలు మొదలు కాదు, ముగింపు కాదు. నిత్యం ఏదోఓ చోట జరుగుతున్నవే. గతేడాది భారత నాస్తిక సమాజం అధ్యక్షుడు బైరి నరేష్‌పైన కూడా ఇలాంటి దాడే జరిగింది.

నిజామా బాద్ జిల్లా కోటగిరిలో ఓ ఉపాధ్యాయుడు గణేష్ చందా ఇవ్వనందుకు హిందూ దేవతల్ని అవమానిం చాడని కొంత మంది విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు ఆందోళన చేసి అతన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయంలో క్షమాపణ చెప్పించారు. ఇలా బీజేపీ-ఆరెస్సెస్ అనుబంధ సంఘాలైన ఏబీవీపీ, భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్, రెచ్చిపోయి దాడులకు తెగబడటం, తద్వారా ఘర్షణా పూరిత వాతావరణాన్ని నెలకొల్పి ఉద్వేగాలను రెచ్చగొట్టడం పరిపాటిగా మారింది. దీన్ని అడ్డుకట్ట వేసేందుకు వారి నాయకత్వం చొరవ తీసుకోకపోవడం చూస్తుంటే హింసను ప్రేరేపించ డంలో భాగమే ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తోందనే అభిప్రాయానికి రావాల్సి వస్తున్నది.

'సమూహ' సెక్యులర్ రైటర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో 'లౌకిక విలువలు-సాహిత్యం' అనే అంశంపై జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సుపై వ్యూహాత్మకంగానే దాడికి పాల్పడినట్టు తెలుస్తోంది. ఎందుకంటే ఈ సదస్సుకు సంబంధించి చాలా రోజుల ముందు నుంచే కరపత్రాలు, వాల్‌పోస్టర్లు, సోషల్ మీడియాలో ప్రచా రం జరిగింది. సెనెట్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పలు జిల్లాల నుంచి లౌకిక వాదాన్ని బలపరిచే మేధావులు, విద్యావంతులు, కవులు, రచయితలు హాజరయ్యారు. వారంతా



> భిన్నభిప్రాయాలు కలిగి ఉండేదే ప్రజాస్వామ్యం. విమర్శల్ని స్వీకరించి పాలనలోని లోపాలను సరిచేసుకోవాల్సిన బీజేపీ కేంద్ర నాయకత్వం ప్రశ్నించేవారిని వేధిస్తున్నది. ఉపా చట్టం కింద నిర్బంధి స్తున్నది. చాలామందిని హతమారుస్తుననది. నిలదీసే వారిని దేశద్రోహులుగా ముద్రవేసి ప్రజాస్వామ్యపు గొంతు నులిమేస్తున్నది. వారి ఆగడాలకు, దుశ్చర్యలకు ఎవరూ అతీతులు కాదు. జర్నలిస్టులు, పౌర హక్కుల నాయకులు, ప్రొఫెసర్లు, రైటర్స్ అందరూ బాధితులే. వారి బారినపడి జైళ్లలో మగ్గుతున్నవారే. మరి ఇలాంటి దారుణ ఘటనలు జరుగుతుంటే ప్రజలు ఎంతకాలమని భరిస్తారు? ప్రశ్నకు సమాధానం, సమస్యకు పరిష్కారం కూడా దొరకని ఈ రాజ్యంలో ఎంతకాలం స్వేచ్ఛను కోల్పోతారు? ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా చెప్పుకునే దేశంలో మతోన్మాదులు ఆ విలువల్ని నడిరోడ్డుపై గొయ్యితీసి పాతరేస్తుంటే ప్రజాస్వామ్యానికి ఇక దిక్కెవరు?

రాజ్యాంగం కల్పించిన హక్కుల రక్షణకు చేయాల్సిన కృషిపై ప్రసంగిస్తుండగా అడ్డుకుని దాడిచేశారు. బ్యానర్లు, ఫ్లెక్సీలు చింపివేశారు. డాక్టర్ పసునూరి రవీందర్‌తో సహా ముగ్గురు కవులకు గాయాలయ్యాయి. ఇలాంటి భౌతికదాడులు ఒకప్పుడు రాజకీయ పార్టీల్లోనే కనిపించేవి. కానీ బీజేపీ మతోన్మాద అరాచక పాలనపై సాహిత్యం ఉద్భవిస్తూ, సామాన్యులను కూడా ఆలోచింపజేస్తున్న తరుణంలో కవులు, రచయితల సభలపైన మనువాద మూక దాడులు పెరిగాయి.

భిన్నభిప్రాయాలు కలిగి ఉండేదే ప్రజాస్వామ్యం. విమర్శల్ని స్వీకరించి పాలనలోని లోపాలను సరిచేసుకోవాల్సిన బీజేపీ కేంద్ర నాయకత్వం ప్రశ్నించేవారిని వేధిస్తున్నది. ఉపా చట్టం కింద నిర్బంధి స్తున్నది. చాలామందిని హతమారు స్తుననది. నిలదీసే వారిని దేశ ద్రోహులుగా ముద్రవేసి ప్రజాస్వామ్య పు గొంతు నులిమేస్తున్నది. వారి ఆగడాలకు, దుశ్చర్యలకు ఎవరూ అతీతులు కాదు. జర్నలిస్టులు, పౌర హక్కుల నాయకులు, ప్రొఫెసర్లు, రైటర్స్ అందరూ బాధితులే. వారి బారినపడి జైళ్లలో మగ్గుతున్నవారే.

మరి ఇలాంటి దారుణ ఘటనలు జరుగుతుంటే ప్రజలు ఎంతకాలమని భరిస్తారు? ప్రశ్నకు సమాధానం, సమస్యకు పరిష్కారం కూడా దొరకని ఈ రాజ్యంలో ఎంతకాలం స్వేచ్ఛను కోల్పోతారు? ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా చెప్పుకునే దేశంలో మతోన్మాదులు ఆ విలువల్ని నడిరోడ్డుపై గొయ్యితీసి పాతరేస్తుంటే ప్రజాస్వామ్యానికి ఇక దిక్కెవరు?

ఈనెల 13న ప్రజల కర్తవ్యమేంటో ఈ ఘటనల తర్వాతనైనా స్పష్టమవ్వాలి. భారత రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని ప్రజల నెత్తిన రుద్దేందుకే ఈ చర్యలన్నీ దారితీస్తాయి. 'సమూహ' పై దాడి కూడా దాన్లో భాగమే. ■

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
గురువారం | మే 02, 2024 | www.navatelangana.com



రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

- ఆత్మీయ సమావేశంలో సీపీఐ(ఎం)

రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

నవతెలంగాణ-ఖమ్మం

లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రామి రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. బుధవారం పోలీస్ హౌసింగ్ కాలనీలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో అయన మాట్లాడుతూ ప్రజా సేవ కోసం ఎంపీగా పోటీ చేస్తున్నారని, అంతా ఆదరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ముమ్మరంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, విద్యా, మౌలిక వసతుల చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డాక్టర్ ఎంఎఫ్.గోపీనాథ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్ జావేద్, సీనియర్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, మద్దినేని స్వర్ణ కుమారి, ఎంపీపీ మంగీ లాల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలి

నవతెలంగాణ-తల్లాడ



ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పని దినాలపై కార్మికులు పోరాటాలు నిర్వహించాలని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు డి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు, మే డే సందర్భంగా తల్లాడలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కే.వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు పి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

30 మందికి కూరగాయల వితరణ

మేడే ను పురస్కరించుకొని తల్లాడ ఎస్సీ కాలనీలో 30 మందికి టీసీసీ అధ్యక్షులు కే.ఇజ్రాయిల్ కూరగాయలను అందించారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించి మేడే వేడుకలను నిర్వహించారు. సీఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి తెచ్చుకున్న చట్టాలను అమలు చేసే వరకు అలుపెరుగని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అయినాల రామలింగేశ్వర రావు, చిర్రా లింగయ్య, తమ్మిశెట్టి శ్రీను, చల్లా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరి సురేష్‌ను పరామర్శించిన నాయకులు

నవ తెలంగాణ - బోనకల్

దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రావినూతల గ్రామానికి చెందిన తాళ్లూరి సురేష్‌ని ఆ పార్టీ నాయకులు బుధవారం రావినూతలలో పరామర్శించారు. బీజేపీ ఆధ్వర్యంలో కొత్తగూడెం జరిగిన జనసభలో తాళ్లూరి సురేష్ పాల్గొన్నారు. ఆ తర్వాత సురేష్ వడదెబ్బకు గురై ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు. దీంతో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతు జ్వాలా నరసింహారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భోళ్ల బిక్షపతి జిల్లా సీనియర్ నాయకులు జీడుగు వెంకటేశ్వర్లు పరామర్శించారు. పరామర్శించిన వారిలో జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి జంపాల రవి, మండల ఉపాధ్యక్షుడు బంధం నాగేశ్వరరావు, యువ మోర్చా మండల అధ్యక్షుడు కాలసాని పరశురాం తదితరులు పాల్గొన్నారు.

రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-కల్లూరు

కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే ఖమ్మం ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కంకణ బదులు కావాలని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, పొంగులేటి శ్రీలక్ష్మి కార్యకర్తలను కోరారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని బోడిమల్లె , వాచ్య నాయక్ తండా, లింగాల, యర్ర బోయినపల్లి, చెన్నూరు, చిన్నకోరుకొం పెద్దకోరుకొండి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పసుమర్తి మోహన్రావు, పసుమర్తి చంద్రరావు, కె.వి, ఏనుగు సత్యంబాబు పాల్గొన్నారు.



తూటికుంట్లలో

చేతి పంపును ప్రారంభించిన హుస్సేన్

నవతెలంగాణ-బోనకల్

మండల పరిధిలోనే తూటికుంట్ల గ్రామంలో గ్రేస్ సర్వీస్ సంస్థ వారిచే బీసీ కాలనీలో వేసిన చేతిపంపును శ్రీ చైతన్య విద్యాలయం కరస్పాండెంట్ షేక్ హుస్సేన్ బుధవారం ప్రారంభించారు. తూటికుంట్ల రోడ్డు వెంట ఉన్న ప్రజలకు మంచినీళ్లు లేక ఇబ్బంది పడుతుండటంతో వారికి నీటి అవసరాల నిమిత్తం 50 వేల రూపాయల చేతిపంపును గ్రేస్ సర్వీస్ సంస్థ ఉచితంగా వేసింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ బోనకల్ మండల మాజీ ఎంపీపీ తుళ్లూరు రమేష్, మాజీ సర్పంచ్ పాపినేని రామ నరసయ్య, మాజీ వార్డ్ మెంబర్ కంచర్ల కృష్ణ, గ్రామస్తులు పాపినేని వెంకటయ్య, సాధినేని వెంకటేశ్వరరావు, పాపినేని అప్పారావు, పాపినేని వెంకట్రావు, పాపినేని రమేష్, కంచుమర్తి రామారావు, పాశం వెంకటేశ్వర్లు, ఆ కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సొసైటీ డైరెక్టర్ యాదగిరి కాంగ్రెస్‌లో చేరికపై రగడ

నవతెలంగాణ-కామేపల్లి

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరే నాయకులను కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ప్రోత్సహించవద్దని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం పాత లింగాల గ్రామంలో ఎంపీ ఎన్నికల కార్యకర్తల సన్నహాక సమావేశం అనంతరం మండల పరిధిలోని జాస్తి పల్లి గ్రామానికి చెందిన కామేపల్లి సొసైటీ డైరెక్టర్ దేవండ్ల యాదగిరి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు టీపీసిసి ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకోవడంతో గ్రామ శాఖ నాయకులు తీవ్రంగా ఖండించారు. పార్టీ కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలను పట్టించుకోవాలే తప్ప, అధికారం కోసం వచ్చే నాయకులను ప్రోత్సహించటం బాధాకరమని అన్నారు. గ్రామ శాఖ అధ్యక్షులకు తెలియజేయకుండా పార్టీలోకి ఆహ్వానించడం బాధాకరమని, బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోకుండా పక్కన పెట్టాలని డిమాండ్ చేశారు. గోపాల్ రెడ్డి కార్యకర్తలను సముదాయించి పంపారు.

ఎన్నికల నిర్వహణలో పీవో, ఏపీవో, ఓపివోల పాత్ర కీలకం

కలెక్టర్ వి.పి. గౌతమ్

నవతెలంగాణ-ఖమ్మం

ఎన్నికల నిర్వహణలో పీవో, ఏపీవో, ఓపివోల పాత్ర ఎంతో కీలకమని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం ఖమ్మంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు, మధిర, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల పీవో, ఏపీవో, ఓపివో లకు చేపట్టిన శిక్షణ కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పిఓ, ఏపిఓ, ఓపిఓల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈవీఎం మెషిన్ ల నిర్వహణ, మాక్ పోల్, పిఓ డైరీ, 7ఏ, 7సి, బుక్ లెట్ సరిగా పూరించి, ఎన్నికలను విజయవంతం చేయాలని అన్నారు. పోలింగ్ రోజు ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ మొదలు పెట్టాలని, రాజకీయ పార్టీల పోలింగ్ ఎజెంట్స్ రాకుంటే 15 నిముషాలు వేచిచూసి కచ్చితంగా ఉదయం 5-45 గంటలకు మాక్ పోలింగ్ చేపట్టాలని, ఎలాంటి తప్పులు లేకుండా ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, ఏఎల్ఎంటీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మే డే వద్దన్న మోడీని ఓడిద్దాం



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-ఖమ్మం

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే విదేశీయులకు చెందిందని, మే డేని రద్దు చేస్తానని పిలుపునిచ్చిన ప్రధాని మోడీని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓడించి కార్మిక ఐక్యతను చాటుకుందామని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం నగరంలోని గ్రేయిన్ మార్కెట్ ఎదురుగా సీఐటీయూ కార్యాలయం వద్ద మే డే 138వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మిక వర్గం ప్రాణతర్పణం చేసి సాధించుకున్నారని గుర్తు చేశారు. నేడు కార్మిక వర్గం అనుభవిస్తున్న ఏ హక్కు కూడా ఒకరి దయాదాక్షిణ్యాల మీద వచ్చినవి కాదని, పోరాడి సాధించుకున్న హక్కులని గుర్తు చేశారు. కానీ నేడు కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఆ కార్మిక చట్టాలన్నీ రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తెస్తుందన్నారు. భూక్య శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది ఈ సభలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరావు, సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు టి. విష్ణు, వై.విక్రమ్, బండారు యాకయ్య వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి తుషాకుల లింగయ్య, వివిధ సంఘాల నాయకులు దొంగల తిరుపతిరావు, పత్తిపాక నాగ సులోచన, కార్పొరేటర్లు ఎర్రా గోపి, యల్లంపల్లి వెంకటరావు, నాయకులు ఎస్‌కే సైదులు, వజినేపల్లి శ్రీనివాసరావు, షేక్ ఇమామ్, మద్ది సత్యం, మండల వీరాస్వామి, ఎర్ర మల్లికార్జున్, పాశం సత్యనారాయణ, వేల్పుల నాగేశ్వరరావు, గబ్బేటి పుల్లయ్య, రంగు హనుమంతాచారి, కొట్టే అలివేలు, ఉపేంద్ర, మీనాల మల్లికార్జున్ పాల్గొన్నారు.

వడదెబ్బతో ఒకే గ్రామంలో ముగ్గురు మృతి

నవతెలంగాణ- కూసుమంచి

వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు, వేడి గాలుల కారణంగా రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతోంది. దీంతో మనుషులు పిట్టల్లా రాలిపోతున్నారు. ఎండలు తట్టుకోలేక వృద్ధులు, దీర్ఘకాలికంగా వ్యాధులకు మందులు వాడుతున్న వారికి ప్రాణాపాయ స్థితి ఏర్పడుతుంది. మంగళవారం ఎండ తీవ్రతకు తట్టుకోలేక మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున గ్రామంలో ఉల్లోజు శ్రీరాములు(50), దొంతగాని మంగమ్మ(55), ఎల్లబోయిన (65) నరసయ్య ఎండ వడదెబ్బతో మృతి చెందారు. ఒకేరోజు గ్రామంలో ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎండలను చూసి గ్రామస్తులు భయపడుతున్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సన్మానం

- ఆర్థిక ప్రోత్సాహం అందించిన బాలరాజు, రాజేష్

నవతెలంగాణ-కామేపల్లి

పదో తరగతి ఫలితాల్లో పట్టుదలతో చదివి 9.8 జీపీఏ సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ముచ్చర్ల గ్రామానికి చెందిన దేవండ్ల భవ్యను వీఆర్వోల సంక్షేమ సంఘం మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ధన్నూరి బాలరాజు, ముచ్చర్ల గ్రామంలో శ్రీ సాయి ఫెర్టిలైజర్ షాపు నిర్వాహకులు నర్సింగ్ రాజేష్ లు బుధవారం శాలువాతో ఘనంగా సత్కరించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా భవ్యకు వారు ఒక్కొక్కరు రూ.5000 ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించారు.

బలరాం నాయక్ గెలుపు కోసం

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

నవతెలంగాణ-కామేపల్లి

మహబూబాద్ పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి, ఎన్నికల ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి పగడాల మంజుల అన్నారు. పాత లింగాల గ్రామంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 6న కొత్త లింగాల సెంటర్ లో జరుగు మండల ఎన్నికల బహిరంగ సభను, అన్ని గ్రామ శాఖల ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంత చేయాలని కోరారు. ఈ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.కె పత్తే మహమ్మద్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి, ఇంజం నాగభూషణం, సిపిఐ జిల్లా నాయకులు ఏపూరి లతా దేవి, టిడిపి సీనియర్ నాయకులు కిలారి కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, కామేపల్లి సొసైటీ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మాలోతు శంకర్ నాయక్ పాల్గొన్నారు.

కేంద్ర పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్

- అడిషనల్ డీసీపీ లాండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు

నవతెలంగాణ-రఘునాథపాలెం

శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలుగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా స్థానిక పోలీసు, కేంద్ర పోలీసు బలగాలతో రఘునాథపాలెం గ్రామంలో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి, సిఐలు శ్రీహరి, భానుప్రకాశ్, ఉదయ్ కుమార్ రమేష్ ,సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- టీడీపీ కార్యాలయానికి వెళ్లి

పోస్ట్ కార్డు ఉద్యమానికి మద్దతు

నవతెలంగాణ-ఖమ్మం

విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, మాజీ ముఖ్య మంత్రి సీనియర్ ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాల్సిందేనని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డితో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత రత్న ఇవ్వాలని చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమానికి మద్దతు తెలిపి ఆయన, రఘు రాం రెడ్డి కలిసి కార్డులపై సంతకాలు చేసి..పోస్టు చేశారు. అనంతరం పార్టీ నేతలు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కేత్తినేని హరీష్ లతో కలిసి మాట్లాడారు. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ తర్వాత ఎన్టీఆర్ రాజకీయాల్లో అనేక సంస్కరణలు తెచ్చారని అన్నారు.ఆ ఫలితంగానే.. కొత్త వారు రాజకీయాల్లో రాణించగలుగుతున్నారు అని ప్రశంసించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా అనేకమందికి ఎన్టీఆర్ రాజకీయ జీవితం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, విద్యా, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, నాయకులు ఎండీ.ముస్తఫా, కొప్పుల చంద్రశేఖర్ రావు, బాణోతు ఉత్తేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





తెలుగు తమ్ముళ్ళూ కలిసి రండి

లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ, సీపీఐ(ఎం) బలపర్చిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘు రాం రెడ్డికి మద్దతు ఇచ్చి.. అందరి సహకారంతో భారీ విజయాన్ని అందిద్దామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. అభ్యర్థి రఘు రాం రెడ్డితో కలిసి బుధవారం నగరంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయానికి మంత్రి వెళ్లారు. అక్కడి బాధ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కేతోనేని హరీష్, ఇతర ముఖ్య నాయకులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. తెలుగు తమ్ముళ్లు నేరుగా వచ్చి కలవొచ్చుని భరోసా ఇచ్చారు. రఘురాం రెడ్డికి అంతా మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, విద్యా, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, నాయకులు ఎండీ. ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

రామసహాయం గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

సత్తుపల్లి : కాంగ్రెస్ పార్టీ తరఫున ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి పోటీచేస్తున్న రామసహాయం రఘురామిరెడ్డి గెలుపే లక్ష్యంగా అందరం సమిష్టిగా కృషిచేద్దామని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కాంగ్రెస్ శ్రేణులను కోరారు. రామసహాయం విజయాన్ని కాంక్షిస్తూ సత్తుపల్లిలోని హనుమాన్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే పూజలు నిర్వహించి అక్కడి నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలుచోట్ల గోడలపై పోస్టర్లు అంటించే కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, గాదె చెన్నకేశవరావు, ఎండీ కమల్‌పాషా, బీసీసంఘం నారాయణవరపు శ్రీనివాస్, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, మందపాటి పద్మజ్యోతి, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, టెక్సమో రెడ్డి, దోమ ఆనంద్, రఫీ, నరేందర్‌రెడ్డి, మార్సుల్ రామకృష్ణ, పామర్తి నాగమయ్య పాల్గొన్నారు.

సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



బోనకల్



కూసుమంచి



కామేపల్లి



ఖమ్మం రూరల్

నవతెలంగాణ - బోనకల్

బోనకల్ మండలంలో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. చిరునోముల, చొప్పకట్లపాలెం, రావినూతల, ముష్టికుంట్ల, గోవిందాపురం ఎల్, తూటికుంట్ల, బోనకల్, పెద్ద బీరవల్లి, లక్ష్మీపురం, జానకిపురం తదితర గ్రామాలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీఐ(ఎం) దిమ్మలపై ఆ పార్టీ పతకాలను నాయకులు ఆవిష్కరించారు. ముష్టికుంట గ్రామంలో ఉపాధి హామీ పనులు జరిగే వద్ద సిపిఎం పతాకాన్ని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బంధం వెంకటరాజ్యం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కందికొండ శ్రీనివాసరావు, కార్మికులు దుంపల ఆనందరావు, దిల్ రాజు, భద్రాచలం, సీతారాములు, వీరబాబు పాల్గొన్నారు.

చిరునోములలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ నిమ్మ తోట ఖానా సీపీఐ(ఎం) పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నిరల రామారావు, నీలకంఠం రాము, సత్యాల వెంకటరామయ్య, ముంగి వెంకన్న, గొల్ల కోటేశ్వరరావు, అల్లిక రంగయ్య పాల్గొన్నారు.

రావినూతల గ్రామంలో సీపీఐ(ఎం) నాయకులు గుగులోతు పంతు, కొంగర గోపి, గండు సైదులు, మంద వీరభద్రం పాల్గొన్నారు. గోవిందాపురం ఎల్ గ్రామంలో సీపీఐ(ఎం) నాయకులు మాదినేని వీరభద్రరావు, జొన్నలగడ్డ సునీత, కళ్యాణ్ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

తూటికుంట్ల సీపీఐ(ఎం) నాయకులు తుళ్లూరు రమేష్, నోముల పుల్లయ్య, కంకణాల సౌభాగ్యం, పాపినేని అప్పారావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. పెద్ద బీరవల్లిలో సిపిఎం నాయకులు పెద్దపోలు కోటేశ్వరరావు, ఆళ్ల ప్రసాద్, మాదినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

చొప్పకట్లపాలెం లో సిపిఎం నాయకులు కిలారి సురేష్ చలమల హరికిషన్ రావు, తోటకూర మాధవరావు, బొప్పాల రమేష్, బండి శ్రీనివాస రావు, బోయినపల్లి పున్నయ్య, బోయినపల్లి సూర్యనారాయణ, బూసి వెంకటేశ్వర్లు, ఉన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రామాపురం లో కొమ్మినేని నాగేశ్వరరావు, కొండ నాగేశ్వరరావు, బంధం నారాయణ పాల్గొన్నారు. గోవిందాపురం ఎల్ గ్రామంలో ఏడు నూతల లక్ష్మణరావు కోట కాటయ్య పాల్గొన్నారు. చిన్న బీరవల్లి, బ్రాహ్మణపల్లి, మోటమర్రి గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు.

మండలంలో ఘనంగా మేడే కార్యక్రమాలు...

కూసుమంచి : మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో మే డే సందర్భంగా బుధవారం మండల కమిటీ సభ్యుడు సీనియర్ నాయకులు హాళవత్ బాసునాయక్ ఎర్ర జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, మల్లెల సన్యతరావు, తోటకూరి రాజు, బిక్కసాని గంగాధర్, గన్యా నాయక్, వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, హరిలాల్, కెవిపిఎస్ జిల్లా నాయకులు వేణు, బిక్యా తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం, ఐఎఫ్టియు, మండలంలోని జీళ్ల చెరువు గ్రామంలో మిషన్ భగీరథ 90 ఎంఎల్డిలో సీఐటియు ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు, ఐఎఫ్టియు సంఘాల జిల్లా నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

సత్తుపల్లి మండలంలో ఘనంగా మే డే

సత్తుపల్లి : ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కాకర్లపల్లి, తాళ్లమడ, గంగారం, బేతుపల్లి ప్రకాష్ నగర్, కిష్టాపురం, సిద్ధారం, తుంబూరు తదితర గ్రామాలలో మే డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్రం లోని మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించేలా పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కాకాని శ్రీనివాసరావు, కె.భాగ్యమ్మ, హాసవత్ కృష్ణ, ఎలాగం రాములు, కృష్ణ పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా మే డే వేడుకలు

నవతెలంగాణ-కామేపల్లి

మండల పరిధిలోని గ్రామాల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. సీపీఐ(ఎం) జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మండల వ్యాప్తంగా జరిగిన వేడుకల్లో పాల్గొని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ముచ్చర్ల క్రాస్ రోడ్ నందు సీఐటీయూ మండల ఆటో యూనియన్ అధ్యక్షులు అలవాల సైదులు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.

రాజీవ్ గృహకల్పలో మేడే వేడుకలు

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి పంచాయతీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో బుధవారం జెండా దిమ్మెకు సుందరయ్యకి శ్రద్ధాంజలి ఘటిస్తూ పూలమాల వేసి అనంతరం జెండా ఆవిష్కరించారు. నవతెలంగాణ ఖమ్మం రూరల్ డివిజన్ ఇంచార్జి గుమ్మడి నరసయ్య జెండా ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు కర్షకులు ఐక్యంగా పోరాడి తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప సిపిఎం శాఖ సభ్యులు ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, ఉపేందర్, పార్టీ మండల నాయకులు నందిగామ కృష్ణ, ఏటుకూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్టులో ఆధారాలు లేని నగదు పట్టివేత

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ చెక్ పోస్టు వద్ద ఆధారాలు లేకుండా రూ.1.30 లక్షలు నగదు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం నుంచి ఇల్లందు వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను కారేపల్లి క్రాస్ రోడ్ లోని చెక్ పోస్టు వద్ద ఆపి తనిఖీ చేయగా ఒకరి వద్ద నుండి రూ. 60 వేలు, మరోకరి వద్ద నుండి రూ. 70 వేలు కనుగొన్నారు. వాటికి సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపకపోవటంతో వాటిని సీజ్ చేసి ఎన్నికల అధికారులకు స్వాధీనం చేసికున్నట్లు ఎస్సై తెలిపారు. డబ్బుకు సంబంధించి తగిన ఆధారాలు చూపిస్తే సంబంధిత వ్యక్తులకు నగదు ఇవ్వటం జరుగుతుందని ఎస్సై పేర్కొన్నారు.

నవతెలంగాణ 6
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
గురువారం | మే 02, 2024 | www.navatelangana.com

నవతెలంగాణ కార్యాలయంలో మేడే

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మండల పరిధిలోని గుర్రాలపాడు పంచాయతీ కాశయ్యనగర్‌లోని నవతెలంగాణ దినపత్రిక ఎడిషన్ కార్యాలయంలో బుధవారం మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అకౌంటెంట్ శివారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఎస్‌డీ జావీద్ జెండావిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులు పరిరక్షించాలని, కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ సిబ్బంది ఇరుగు వెంకటేశ్వర్లు, నారాయణ, శివారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వెంకటేష్, ఉపేందర్, బీరయ్య, భగత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.





మేడే స్ఫూర్తితో ఫాసిస్టు బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

జెండావిష్కరణ సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



నవతెలంగాణ-ఖమ్మం

మేడే స్ఫూర్తితో ఫాసిస్టు బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో బుధవారం మేడే దినోత్సవం జరిగింది. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రం అధ్యక్షతన జరిగిన సభలో నున్నా మాట్లాడుతూ చికాగో కార్మికుల చారిత్రాత్మక వీరోచిత పోరాటానికి మే ఒకటితో 138 ఏళ్ళు పూర్తి అవుతుందన్నారు. 8 గంటల పని, ఇతర హక్కులు, సౌకర్యాల కోసం రోడ్లపైకి వచ్చి ఉద్యమం చేస్తున్న కార్మికులపై అమెరికన్ ప్రభుత్వం కాల్పులు జరిపి కార్మికుల ప్రాణాలను బలి తీసుకోవడం జరిగిందన్నారు. నాటి నుండి మే1న కార్మిక దినోత్సవంగా ప్రపంచమంతటా జరుపుకుంటున్నామన్నారు. ఆ కార్మికుల రక్తంతో ఎరుపెక్కిన ఎర్ర జెండా నీడలో అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను నేటి ప్రభుత్వాలు హరించి వేస్తున్నాయన్నారు. మన దేశంలో కార్మికుల హక్కులను కాలరాచే నాలుగు లేబర్ కోడ్‌లను పార్లమెంట్‌లో ఆమోదించుకున్నప్పటికీ, ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగులుతుందనే ఉద్దేశంతో అమలు పర్చడం లేదన్నారు. మళ్ళీ బిజెపి అధికారంలోకి వస్తే ఈ లేబర్ కోడ్‌లను అమలు చేస్తుందని, తద్వారా కార్మికవర్గం తీవ్రంగా నష్టపోతుందని, దీనికి వ్యతిరేకంగా తీవ్ర ప్రతిఘటన పోరాటాలు చేయాల్సి ఉంటుందన్నారు. కేవలం కార్మికులే కాకుండా ఈరోజు సమాజంలో విద్యార్థులు, యువకులు, మహిళలు, అణగారినవర్గాలు ఇలా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని స్వతంత్ర సంస్థలు, వ్యవస్థలను నీరుగారుస్తోందని, అన్నింటిని కాషాయీకరణ చేస్తుందని, కార్పొరేట్లకు పూర్తి వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. ఎన్నికల సభలలో ప్రధాని తన హోదాను మర్చిపోయి ఒక సాధారణ బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలాగా ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా హిందూ ఓటర్లను రెచ్చగొడుతూ ఎన్నికల ప్రసంగాలు చేస్తున్నారని అన్నారు. దేశంలో ప్రస్తుతం అప్రకటిత నియంతృత్వం అమలు జరుగుతుందని అన్నారు. ఈ దేశ రాజ్యాంగాన్ని, లౌకికతత్వాన్ని రక్షించుకోవటానికి దేశవ్యాప్తంగా బిజెపిని ఓడించటానికి "ఇండియా" కూటమి ఏర్పడిందని అన్నారు. ఈ మేడే సందర్భంగా అందరం ఫాసిస్టు బిజెపి పాలనను అంతమొందించేందుకు కంకణం కట్టుకోవాలని, ఇండియా కూటమిని గెలిపించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, ఎం.సుబ్బారావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండారు రమేష్, ఎస్.నవీన్‌రెడ్డి, దొంగల తిరుపతిరావు, తుమ్మ విష్ణు, వాసిరెడ్డి వరప్రసాద్, ఝాన్సీ, పిన్నింటి రమ్య, కె.దేవేంద్ర, బోడపట్ల సుదర్శన్, జిల్లా ఉపేందర్, వై.శ్రీనివాసరావు, నెల్లూరి వీరబాబు, ఎస్.కె.అఫ్జల్, శివన్నారాయణ, కళ్యాణం నాగేశ్వరరావు, నన్నక గోవిందరావు, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, గణపతి, మాచర్ల గోపాల్, పుల్లయ్య, జక్కంపుడి కృష్ణ, తుడుం ప్రవీణ్, గాలి వెంకటాద్రి, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.















సత్తుపల్లి : సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గంగారం, సిద్దారం, తాళ్లమడ, బేతుపల్లి, కాకర్లపల్లి, గౌరిగూడెం, కిష్టాపురం గ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్, నాయకులు బాల బుచ్చయ్య, వేపులపాటి కుమారస్వామి, కాకాని శ్రీనివాసరావు, హసావత్ కృష్ణ, కువ్వారపు లక్ష్మణరావు, త్రిమూర్తి, ఎలగం కృష్ణ, ముత్తిని శ్రీను, పోలాసి భాగ్యమ్మ, రేసు లక్ష్మి, నేరేటి ఆనందరావు, మోహనరావు, ఎలగం రాములు పాల్గొన్నారు.

పెనుబల్లి : మండలంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, గుడిమెట్ల బాబు తడికమళ్ళ చిరంజీవి, చెమట విశ్వనాథం, సిఐటియు నాయకులు కొప్పుల గోవిందరావు, మిద్దె స్వామి, మద్దెల పుల్లయ్య పాల్గొన్నారు

మధిర : మధిర మార్కెట్‌యార్డ్, బంజారా కాలనీ, ధనకొండ స్థూపం, లడక్ బజారు, అంబేద్కర్ సెంటర్, బిల్డింగ్ వర్కర్ల స్తూపాల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మే డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, మండవ ఫణీంద్ర కుమారి, పడకంటి మురళి, వడ్రానపు మధు, హమాలి మేస్త్రి జయ, నాగమల్లేశ్వరరావు, పుల్లారావు, నామాల శ్రీను, రాము, దుర్గయ్య, శ్రీను, కృష్ణ, ఆవల శ్రీనివాసరావు, సంపసల ఎలమంద, వెంకట్రావు, మాధవరావు, సాంబయ్య, ఏ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వేంసూరు: మండల వ్యాప్తంగా మేడే వేడుకలు సీపీఐ(ఎం), సీఐటీయు అనుబంధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అరవపల్లి జగన్ మోహన్‌రావు, సిఐటియు జిల్లా నాయకుడు మల్లూరు చంద్రశేఖర్ రాణి, రుద్రమదేవి, మోరంపూడి వెంకటేశ్వరరావు, కొత్త సత్యనారాయణ, సుదర్శన్, అరవపల్లి గోపాలరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

మధిర: మే దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి పిలుపునిచ్చారు. టీఎస్ యుటిఎఫ్ మధిర ప్రాంతీయ కార్యాలయం వద్ద ఏ.వినోద్‌రావు అధ్యక్షతన జరిగిన మేడే దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. అంతకుముందు పూర్వ జిల్లా కార్యదర్శి సీనియర్ నాయకులు రావిరాల లక్ష్మణరావు ప్రాంతీయ కార్యాలయం ముందు టీఎస్ యుటిఎఫ్ ఉద్యమ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు ఇ.వీరయ్య, భాస్కర్ రావు, కళావతి, మహేంద్ర కుమార్, భీమశంకరరావు, సీనియర్ మరియు ఆల్ పెన్షనర్స్ నాయకులు తాళ్లూరి ఆంజనేయులు, తలుపుల సాంబయ్య, డి.రమేష్, వి.సాంబయ్య, లోవెల్ కుమార్, భూలక్ష్మి, సుజాత, హసీనా బేగం, పి.నాగేశ్వరరావు, జె.లక్ష్మణ్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు

సత్తుపల్లి : మేడే స్ఫూర్తితో ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, గోల్డ్‌స్పాట్ యూనియన్ గౌరవాధ్యక్షుడు బండి రఘుపతిరెడ్డి అన్నారు. సీఐటీయూ జిల్లా నాయకులు కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన బుధవారం సత్తుపల్లిలో 138వ మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిద్దారం రోడ్డులోని గోల్డ్‌స్పాట్ (కిన్లే) ఫ్యాక్టరీ గేటువద్ద ఆ కంపెనీ యూనియన్ అధ్యక్షుడు గాదె ప్రసాద్ జెండాను ఎగుర వేశారు. అనంతరం పాండురంగారావు, రఘుపతిరెడ్డి కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్‌స్టాండ్ ఇన్‌గేటు, జేవీఆర్ ఓసీ, టింబరు డిపోవద్ద మేడే వేడుకలను జరిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి రావుల రాజబాబు, నాయకులు మోరంపూడి వెంకట్రావు, చావ రమేశ్, వలీ, బాష, రాము, వెంకటేశ్వరరావు, గోల్డ్‌స్పాట్ యూనియన్ టీకే ప్రసాద్, రాజేశ్, మురళి, జిలాని, ఆర్టీసీ యూనియన్ నాయకులు సీహెచ్‌వీకే రెడ్డి, వెంకటయ్య జగన్నాథం, టాక్సీ యూనియన్ నాయకులు చెరుకు శ్రీనివాస్, సుధాకర్, టింబరు డిపో నాయకులు రామకృష్ణ, సత్తెనపల్లి వెంకటేశ్వరరావు, కృష్ణ, వెంకటేశ్వరరావు, రవి, నాగరాజు, జేవీఆర్‌ఓసీ వద్ద రమణ, శ్రీనివాస్, ప్రకాశ్, హెూటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకట్రావు, రాము, శ్రీనివాస్, ఆటో అండ్ రిక్షా యూనియన్ నాయకులు రంగయ్య, దివాకర్, రాంబాబు, రవి, హకీం, కరీం పాల్గొన్నారు.

రఘునాథపాలెం: స్థానిక శివాయి గూడెం వద్ద సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి జెండావిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గుగులోత్ కుమార్, ఉదయ్ కుమార్, నాగులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నేలకొండపల్లి : పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ళ సత్యనారాయణ భవనంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను పార్టీ మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి ఎగురవేయగా, మండల కేంద్రంలోని కూసుమంచి రోడ్లో ఏర్పాటుచేసిన పార్టీ పతాకాన్ని కె.వి చారి ఆవిష్కరించారు. మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంఘం జెండాను సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, కట్టెకోల వెంకన్న, మారుతి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, ఏరదేశి నరసింహారావు, పెద్దిరాజు నరసయ్య, వల్లంచెట్ల భాస్కరరావు పాల్గొన్నారు.

ఖమ్మం : ఖమ్మంలోని విద్యుత్, రెవిన్యూ కార్యాలయం, అర్బన్, ట్రాన్స్కో రూరల్ కార్యాలయంలో అనేక చోట్ల మేడే జెండాను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షురాలు బి.పుష్ప రాణి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు, ఎన్పీడీసీఎల్ కార్యదర్శి ఎం.ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.మోహన్‌రావు, డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి సీతయ్య, ఎన్పీడీసీఎల్ నాయకులు గంటా శ్రీనివాసరావు, జిల్లా ట్రెజరరీ కృష్ణమూర్తి, ట్రాన్స్కో నాయకులు, మేస్త్రి, వెంకటేశ్వర్లు, బిల్ కలెక్టర్ల నాయకులు, సత్యనారాయణ, జానీ, కోటేశ్వరరావు, ఆర్టిజన్ నాయకులు కృష్ణారావు, సంధ్యపాల్గొన్నారు.

వైరాటౌన్ : సిఐటియు వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే నిర్వహించారు. హమాలీలు, రిక్షా వర్కర్స్, బిల్డింగ్ వర్కర్స్, మార్కెట్ హమాలీలు, బాట్లింగ్ హమాలీలు, ఆటో వర్కర్స్, ఆర్డబ్ల్యుఎస్ కార్మికులు, గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో మొత్తం 12 సెంటర్లలో సీఐటీయు జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు షేక్ జమాల్, వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, కార్మికులు సాధించుకున్న 8 గంటల పని దినాన్ని తిరిగి 12 గంటలకు తీసుకురావడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, కార్మికులు సాధించుకున్న 42 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తుందని, కార్మిక సమస్యలపై సిఐటీయు నిరంతరం సమరశీల పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నూకల వెంకటేశ్వర్లు, బండ్ల వెంకటేశ్వర్లు, రవి, గిరి, చేబ్రోలు కృష్ణమూర్తి, మల్లు పట్టయ్య రాము, అఫ్జల్, పనితి వెంకటేశ్వర్లు, సైదులు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: ఎర్రుపాలెం రింగ్ సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు మండల కార్యదర్శి సగ్గుర్తి సంజీవరావు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, నాయకులు దూదిగం బసవయ్య, షేక్ నాగుల మీరా, మేకల పుల్ల య్య, గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమం తరావు, గామాసు జోగయ్య, చిత్తారు కిషోర్, ఆంగోతు వెంకటేశ్వర్లు, మంత్రియా, నాగులవంచ వెంకటరామ య్య, లగడపాటి అప్పారావు, షేక్ మస్తాన్, మేడగాని తిరుపతిరావు పాల్గొన్నారు.

వైరాటౌన్: తాడిపూడిలో సిఐటియ జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు జెండాను ఎగురవేశారు. వైరా మండలం వల్లాపురం, రెబ్బవరం, గొల్లనపాడు, దాచాపురం, లింగాన్న పాలెం, విప్పలమడక, పూసలపాడు, లక్ష్మీపురం, ముసలమడుగు, జింకలగుడెం, కొండకొడిమ, ఖానాపురం, గన్నవరం, కొష్టాల, పాలడుగు గ్రామాలలో మేడే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాజోజు రమణ, తూము సుధాకర్, కిలారు శ్రీనివాసరావు, నల్ల మోతు వెంకటనారాయణ, మాగంటి తిరుమలరావు, బాణాల శ్రీనివాసరావు, షేక్ జానిమియా, కష్ణమాచారి, తోటకూర బాబురావు, తోటకూర రామయ్య, తుమ్మల జాన్ పాపయ్య, ద్రోణాల నాగేశ్వరావు, షేక్ కాజా, షేక్ మొహిద్దిన్, ఉప్పాల నాగరాజు, షేక్ బిలాలు, ఖాసిం, జై.పుష్పరాజ్యం పాల్గొన్నారు.

వైరాటౌన్ : మే డే సందర్భంగా ఐఎన్‌టియుసి జెండాను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఎగురు వేశారు. కార్యక్రమంలో కట్ల రంగారావు, బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, శీలం వెంకట నర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, కట్ల సంతోష్, నంద్రు నాగరాజు, చప్పిడి వెంకటేశ్వర్లు, పాణెం భాస్కర్, ఎస్కే మస్తాన్, అంబటిపూడి శ్రీను, పానం బాలరాజు, గుత్తికొండ నవీన్, రాధాకృష్ణ, రామకృష్ణ పాల్గొన్నారు.

ఖమ్మం : కార్మికుల కష్టార్జితంతోనే దేశ ప్రగతి ఆధారపడి ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఖమ్మంలోని కార్మిక దినోత్సవం సందర్భంగా గాంధీ చౌక్ పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో జెండాను తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు.

ఖమ్మం: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఖమ్మం మార్కెట్ యార్డ్ ఎడ్లబండ్ల సంఘం జిల్లా అధ్యక్షులు నున్న మాధవరావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, సీనియర్ నాయకులు బాలగంగాధర్ తిలక్, కల్వకుంట్ల గోపాలరావు, కొప్పెర ఉపేందర్, తల్లాడ రమేష్, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముదిగొండ : కమలాపురం, కట్టకూరు గ్రామాలలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అయా గ్రామాల ప్రధాన సెంటర్లో ఎర్రదిమ్మెల వద్ద సిపిఐ(ఎం) సీనియర్ మండల నాయకులు మరికంటి వెంకన్న ఎర్రజెండా ఎగరవేసి ప్రపంచ కార్మికుల ఐక్యతను చాటారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి కె కుటుంబరావు, కెవిపిఎస్ మండల కార్యదర్శి పి నాగరాజు, సిపిఐ(ఎం) గ్రామ నాయకులు కె రామచంద్రం, బొజ్జ వెంకన్న, షేక్ మదార్, చల్లగొండ్ల గాంధీ, జక్కుల ముత్తయ్య, బొజ్జ గోపి, బొజ్జ వెంకట్, పాతకోటి వెంకటేశ్వర్లు, పి.పుల్లయ్య, పి.నారాయణ, శాఖమూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం : కార్మిక చట్టాలను కాలరాసిన కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు . బుధవారం ఖమ్మంలోని రమణ గుట్ట 50 డివిజన్లోని మేడే దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నకరేకంటి చిరంజీవి అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిఐటియు పట్టణ నాయకులు బోడపట్ల సుదర్శన్, నర్రా రమేష్, గుమ్మడి బిక్షం, శాంతయ్య, గోపి సత్యం, సూరయ్య, ఐద్వా మండల కార్యదర్శి నకిరేకంటి కుమారి, ఐద్వా అధ్యక్షురాలు పావని శ్రీదేవి, మొగిలి విజయ, కొమ్ము రమేష్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

బోనకల్ : సిపిఎం కార్యాలయం అయినా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంపై ఆ పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, నాయకులు బోయినపల్లి వీరబాబు, గండు సైదులు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, బూర్గుల అప్పాచారి, కొంగర గోపి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల కష్టజీవుల ఆశాజ్యోతి అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జయంతి వేడుకలను స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెద్దపోలు కోటేశ్వరరావు, బుక్య శ్రీనివాసరావు, గూగులోతు నరేష్, మచ్చ గురవయ్య, బిల్లా విశ్వనాథం, కళ్యాణపు బుచ్చయ్య, గండు సైదులు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, బూర్గుల అప్పాచారి, షేక్ ఖాదర్ బాబా, కొంగర గోపి, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం : దేశంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం వస్తే మతల మధ్య చిచ్చు పెట్టి మతోన్మాదం పెరిగి దేశ అంతా అల్లకల్లోలం కావడం ఖాయమని, మూడోవ సారి అధికారంలోకి వస్తే మేడే కూడా రద్దు చేస్తారని సీఐటీయూ జిల్లా నాయకులు వై. విక్రమ్ పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం సీఐటీయూ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట మేడే సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు టి విష్ణు, నాయకులు ఎస్కే మీరా సాహెబ్, నారుపోగు నాగేశ్వరరావు, విజయ, మమతా, నాగమణి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల : మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు కార్మిక జెండాను ఎగరవేశారు. అదే విధంగా తనికెళ్ళ, తుమ్మలపల్లి, చిన్నగోపతి, చిన్నమునగాల గ్రామాల్లో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొప్పుల క్రిష్టయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు యం.వెంకటేశ్వరరావు, తాతా వెంకయ్య, కొల్లిపాక వెంకటేశ్వర్లు, అన్నారాపు వెంకటేశ్వర్లు, చింతనిప్పు సూర్యం, యాసా ప్రభాకర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం : కార్మికుల కోసం పేద ప్రజల కోసం కష్టజీవుల కోసం పుట్టిన జెండా ఎర్రజెండా అని సిపిఎం జిల్లా నాయకులు ఎర్రా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఖమ్మంలో మేడే సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో 29వ డివిజన్, 30 డివిజన్, అభినవ్ స్కూల్ దగ్గర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మేడే జెండాలను శ్రీనివాసరావు ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమామ్, రంగు హనుమంత చారి, పెద్దోజు ఉపేంద్ర చారి, ఎర్ర నగేష్, మద్ది శ్రీను, రంగు పుష్పావతి, ఒడుగుల పద్మ వనమాల కృష్ణ, ఊడుగల రవీందర్, ఊడుగుల శ్రీను, లోకేష్, ఆటో యూనియన్ నాయకులు సుధాకర్, నవీన్, శ్రీను, మంగ, నాగయ్య, బుడిగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బోనకల్ : సిఐటియు మండల కార్యాలయం వద్ద సిఐటియు పతాకాన్ని సీఐటీయు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జండాను బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాబా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు చింతల లక్ష్మణ్, బుక్య శ్రీను, బూర్గుల అప్పాచారి, పిల్లలమర్రి వెంకట అప్పారావు, పెద్దపోలు కోటేశ్వరరావు, వరికూటి వెంకటి, షేక్ సైదా, తాటికొండ వెంకటరత్నం, బిల్లా విశ్వనాథం, షేక్ మీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

వైరాటౌన్ : వైరా హెడ్ వర్క్స్ నందు మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి పాపకంటి రాంబాబు మేడే జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకుల గుమ్మా నరసింహారావు, మిషన్ భగీరథ కార్మికులు మంద మధుసూదన్, వేల్పుల రామయ్య, పింగళి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు: మండలంలో సిఐటియు, వ్యకాస, సిపిఎం ఆధ్వర్యంలో వాడవాడనా కార్మిక సంఘాలు జెండాను ఆవిష్కరించారు. కల్లూరులో సిఐటియ నాయకుడు గంప శ్రీనివాసరావు, చెన్నూరులో మీసాల వెంకటి, వెంకటాపురంలో, ముదిగొండలో అంజయ్య, చంద్రుపట్లలో బట్టు నరసింహారావు, ఎర్రబోయిన పల్లిలో దోమతోటి పుల్లయ్య, యజ్ఞ నారాయణపురంలో హనుమయ్య, పెద్ద కోరుకొండలో అబ్బన్న తదితర గ్రామాల్లో ఆయా పార్టీ శాఖల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. చెన్నూర్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, నాయుడు చంద్రావు, సోమ భక్తీ కృష్ణ పాల్గొన్నారు.

























మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

మండల పరిధిలోని నామవరం గ్రామానికి చెందిన యువకుడు మనస్తాపానికి గురి అయి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. సబ్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం నామవరం గ్రామానికి చెందిన బెతి నాగరాజు(25)కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తూ ఒక ద్విచక్ర వాహనాన్ని ఫైనాన్స్‌లో కొనుకున్నాడు. డ్రైవింగ్ లైసెన్స్ కోసం తల్లి వెంకటమ్మను రూ.5వేలు అడగగా ద్విచక్ర వాహనం ఫైనాన్స్ రెండు కిస్తులు వున్నాయి అవే కట్టలేదు ఇప్పుడు డబ్బులు లేవు అనడంతో మనస్తాపానికి గురి అయి పురుగుల మందు తాగాడు. వెంటనే గమనించి ఓ హాస్పటల్‌కి తరలించగా గురువారం మృతి చెందాడని తెలియజేశారు. తల్లి వెంకటమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన జెడ్పీటీసీ, ఎంపీపీ

నవతెలంగాణ-బూర్గంపాడు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఇల్లెందు సింగ రేణి గెస్ట్ హౌస్‌లో బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను బుధవారం బూర్గంపాడు జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, ఆళ్లపల్లి ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, లక్ష్మీపురం గ్రామపంచాయతీ మాజీ వార్డ్ నెంబర్ పాలం దివాకర్‌రెడ్డి, యువనేత యారం పున్నారెడ్డి, పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తి, కార్మికవర్గ ఐక్యతతో మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించుదాం



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

నవతెలంగాణ-కొత్తగూడెం

మేడే స్ఫూర్తితో కార్మికవర్గ ఐక్యతతో కార్మిక చట్టాలను కాల రాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. స్థానిక మంచికంటి భవన్‌లో మేడే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముందుగా అన్నవరపు కనకయ్య అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 8 గంటల పని విధానం కావాలని అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చేసిన పోరాటం యావత్ ప్రపంచానికి దిక్సూచిగా మారిందని మేడే అమరవీరుల పోరాటం ఫలితంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా 8 గంటల పని విధానం అమల్లో ఉందని ఆయన గుర్తు చేశారు. భారతదేశంలో కూడా చికాగో కార్మిక పోరాట స్ఫూర్తితో స్వాతంత్ర్యాన్ని కంటే ముందే మన భారతదేశంలో కార్మిక వర్గం పోరాడి అనేక చట్టాలను సాధించిందని గుర్తు చేశారు. నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక కార్మికులు సాధించిన కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా మార్చి తిరిగి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా తయారు చేసే విధానాలు తీసుకొచ్చిందని ఆయన విమర్శించారు. కష్టాన్ని నమ్ముకున్న కార్మిక వర్గానికి సరైన వేతనాలు ఇవ్వకుండా ఉండడమే కాకుండా కార్మిక వర్గం ఐక్యం కాకుండా మతం, కులం, పేరు తోటి సున్నితమైన అంశాలను ముందుకు తీసుకువచ్చి అసలు సమస్యలను పక్కదోవ పట్టించే కుట్రలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఆనాడు ఎనిమిది గంటలు పని విధానం కోసం కార్మికుల పోరాడే విజయం సాధిస్తే భారతదేశంలో కూడా అదే 8 గంటల పని మీద అమలు అవుతుంటే దీనికి తూర్పు పొడిచి తిరిగి 12 గంటల పని విధానాన్ని తీసుకురావడానికి మోడీ ప్రభుత్వం తయారవుతుందన్నారు. తిరిగి మూడోసారి కూడా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికులను కట్టు బానిసలుగా చేసే చట్టాలు వస్తాయని రిజర్వేషన్లు కల్పించిన భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుధర్మ శాస్త్రం రాజ్యాంగంగా ముందుకు తీసుకొస్తారన్నారు. కార్మిక చట్టాలు సాధించడానికి కులాలు, మతాలకతీతంగా పోరాడిన కార్మిక వర్గం నేడు కులం పేరుతో మతం పేరుతో విభజిస్తున్న బిజెపి మతవాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ప్రస్తుతం జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేసి మరో పోరాటానికి శ్రీకారం చుట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించితేనే కార్మిక హక్కులు రక్షించబడతాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే.రమేష్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహారావు, సీనియర్ నాయకులు ఎంఎస్.రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, భూక్య రమేష్, నాయకులు జునమాల నగేష్, జయశ్రీ, నందిపాటి రమేష్, ఎంఎస్.ప్రకాష్, కే.హెచ్. ప్రసాద్, రమేష్ బాబు, పాష, బాలకృష్ణ, రాములు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చర్ల : మేడే స్ఫూర్తితో కేంద్రంలో మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడం కోసం కార్మికులు కృషి చేయాలని సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. 138వ మే డే సందర్భంగా చర్ల మండల కేంద్రంలో జరిగిన మేడే సభలో ఆయన మాట్లాడారు.
చర్ల మండలంలో ఆటో, భవన నిర్మాణం, అంగన్వాడి, ఆశ, గ్రామపంచాయతీ, విద్యుత్తు, ఐకేపీ, వీవోఏ, తదితర రంగాల ఆధ్వర్యంలో మే డే జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సభలు సమావేశాలతో పాటు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు, సీఐటీయూ చర్ల మండల నాయకులు



ఎం.విజయశీల, పామర్రు బాలాజీ, పాలెం నాగమణి, విజయ్, కల్లూరి నరసింహారావు, ఇరపా సత్యవతి, పాయం రవి, విజయ్ సంజీవ్, మచ్చ సంపత్, కాక నాగమణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందు : మేడే 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం బుధవారం సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్యాలయాల వద్ద అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశా, ఐకేపీ, హాస్టల్ డైలీవేజ్, మున్సిపల్, సింగరేణి, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ, సోలార్ పవర్ ప్లాంట్,



భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా తదితర సంఘాల నేతలు మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణలు చేశారు. అనంతరం సీపీఐ(ఎం), సీఐటీయూ జిల్లా నాయకులు అబ్దుల్ నబి, ఈసం వెంకటమ్మలు పాల్గొని మాట్లాడారు. తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, కేవీపీఎస్, ఆవాజ్ సంఘాల నాయకులు, ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్‌రావు, కూకట్ల శంకర్, సుల్తానా, కే.మరియ, ఆలేటి సంధ్య, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, చంద్ర అరుణల ఆధ్వర్యంలో

భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మేడే జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం జీసీసీ మార్కెట్ యార్డు సోలార్ ప్లాంట్ డిఆర్సి బిల్డింగు, జెకె ఫైవ్ ఓసి డిబ్లాక్ జెకె సివిల్ ఆఫీస్ జెకె బస్ స్టాప్,మున్సిపల్ వాటర్ సప్లై విభాగం సబ్ జైలు బస్తీ 12 సెంటర్లలో జెండాలు ఎగర వేశారు. చంద్ర కృష్ణమూర్తి



మెమోరియల్ ట్రస్ట్ భవనంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య మాట్లాడారు.

పెంకు ఫ్యాక్టరీలలో ....

ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ మేడేను మండలంలోని ముకుందాపురం, బయ్యారం ఏరియాలలో పెంకు ఫ్యాక్టరీలలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముకుందాపురం, నెహ్రూనగర్, వడ్డుగూడెం ఏరియాలలో ఉన్న రామ్మోహన, రామచంద్ర, ఉష, కళ్యాణి టైల్స్‌లలో యూనియన్ జండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్(ఇఫ్టూ) రాష్ట్ర అధ్యక్షులు జే.సీతారామ య్య, ఐఎఫ్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.రాసుద్దీన్ కార్మికుల ఉద్దేశించి ప్రసంగించారు.

సుజాతనగర్‌లో...

138వ మే డే వేడుకలు సీఐటీయూ సీనియర్ నాయకులు నర్ర శివరామకృష్ణ జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వీర్ల రమేష్, చప్పిడి వెంకటేశ్వర్లు, గండమాల భాస్కర, చింతల శ్రీను, బాలు, వెంకటేశ్వర్లు, కొండె కృష్ణ, కాట్రాల తిరుపతిరావు, లిక్కి నాగరాజు, ఉగ్గం కోటేశ్వరరావు, మల్లేష్, నర్సింహరావు, శ్రీధర్, రాజు, రాసాల హనుమంతురావు, వసంత కృష్ణ, బాబా నర్సింహరావు, రాజు, సురేష్, కొమరరెడ్డి, ప్రసాద్, మురళి, భాస్కర్, కృష్ణ, మైనేని, వెంకటేశ్వర్లు, నర్సింహరావు, జగన్, ఐలయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి : మతోన్మాద మూకల నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరుటూరి కృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలను బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, పంచాయతీ వర్కర్స్ యూనియన్, హమాలీ వర్కర్స్ యూనియన్, పొగళ్లపల్లి హమాలీ వర్కర్స్ యూనియన్, పెట్రోల్బంకులు, మాధారం నర్సరీ యూనియన్, ఆశా, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్, ఇటుక బట్టీ వర్కర్స్ యూనియన్, వివిధ పని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు దుబ్బా ధనలక్ష్మి మాజీ సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఓరుగంటి



శ్రీను, మండల అధ్యక్షులు సూరం పుల్లారావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గంటా శ్రీనివాస్, బైరు ప్రసాద్, శ్రీను, పొక్కిలి దానియేలు, రుక్మరావు, మేకల రమేష్, కొక్కెరగడ్డ సతీష్, కోండ్రు నాగరాజు, ఆశా కార్మిక నాయకురాలు అన్నవరపు శైలజ, నల్లి సుజాత, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో...



ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో మేడే వేడుకలు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాంబాబు మే డే జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో...

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ములకలపల్లి, జగన్నాధపురం, రాజుపేట, చాపరాలపల్లి, పూసుగూడెం, పొగళ్లపల్లి, హమాలీ, బిల్డింగ్, గ్రామపంచాయతీ, అంగన్వాడీ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్



మాట్లాడారు. అనంతరం నరాటి ప్రసాద్‌ను కార్మిక సంఘాలు శాలువాతో సత్కరించాయి. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి.యూసఫ్, నరాటి రమేష్, ఎస్కె. జబ్బార్, అనుముల సాయి, నకిరికంటి పుల్లారావు, మిర్యాల వెంకన్న, పఠాన్ ఖాసీం, సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, మోట రవి, మహేష్, శేఖర్, రంగారావు, నారం సునీత, రాజేశ్వరి, పద్మలు పాల్గొన్నారు.

ఆళ్ళపల్లి/గుండాల : ఆళ్ళపల్లి, గుండాల మండలాల్లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) పురస్కరించుకుని బుధవారం సీఐటీయూ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వజ్జ సుశీల, నాయకులు తోలెం మల్లయ్య, ఆళ్ళపల్లి మండల అధ్యక్షురాలు సడియం సుగుణలు తెలిపారు. అందులో భాగంగా ఆళ్ళపల్లి, గుండాల సీఐటీయూ కార్యాలయాల వద్ద ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం కార్మికులు, ఐకేపీ, హాస్టల్ డైలీ వేజ్ కార్మికులు మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. ఉమ్మడి మండలంలో జరిగిన ఈ కార్యక్రమంలో వి.పూలమ్మ పి.కళావతి, జె.కౌసల్య, చంద్రకళ, సుశీల, కావేరి, సీతాదేవి, బుచ్చమ్మ, షేక్ నజ్మా పి.సరోజ, టి.లక్ష్మీ పొంబోయిన లక్ష్మీ, జె.సాంబయ్య, ఏ.కాంతారావు, కొట్టెం బాలన్న, జోగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లి : లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలో వివిధ గ్రామాలలో మేడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ,



మండల కార్యదర్శి ఉప్పనపల్లి నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో మేళ్ల నాగేశ్వరరావు, ఉదారి మల్లయ్య, వెలిశాల రవళి, మేళ్ల సీత, గట్టుమల్ల సెంటర్లో కామ్రేడ్ కరుణ వీరభద్రం, బట్టు వెంకటేశ్వర్లు ఎస్కే. పాషా, ఉయ్యాల బాడవ సెంటర్లో కంబాలపల్లి గోపాల్, కుంజా రాంబాబు, కుంజ సుశీల, భూక్య సుజాత, గుగ్గల సుధీర్, అనిశెట్టిపల్లి సెంటర్లో గ్రామంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఉప్పనపల్లి నాగేశ్వరరావు జెండాలు ఆవిష్కరించారు. వివిధ సెంటర్లో ప్రజలు రెండు వందల మంది పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో...

లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామపంచాయతీ పరిధిలోని భావోజీ తండా పెద్దతండ గ్రామ శాఖల పరిధిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అన్నవరం సత్యనారాయణ మాట్లాడారు. వాంకుడోత్ అమర్ సింగ్ అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ(ఎం) మండల నాయకులు వాంకుడోత్ కోబాల్, తేజవతి, వెంకన్న, సూర్య, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం : ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపి పార్టీని చిత్తుగా ఓడించాలని టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డేను సీఐటీయూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ములకపాడు సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కారం పుల్లయ్య, సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.పద్మ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు యలమంచి శ్రీనుబాబు, రైతు సంఘం మండల అధ్యక్షులు బొల్లి సత్యనారాయణ, సిఐటియు మండల నాయకులు కమలాదేవి, నరేష్, ప్రకాష్, మీనాక్షి, రమణ, సిహెచ్ రాంబాబు, మహమ్మద్ బేగ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ సాంబశివరావు, బైరెడ్డి సతీష్, సరియం ప్రసాద్, మడకం మహేంద్రనాథ్, వీర్రాజు, కల్లూరి వెంకటేశ్వర్లు, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలి

- త్రివేణి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే తెల్లం

నవతెలంగాణ-భద్రాచలంరూరల్

విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆకాంక్షించారు. ఇటీవల ప్రకటించిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో జీపీఏ 10/10 సాధించిన త్రివేణి విద్యాసంస్థల విద్యార్థులైన పారెల్లి భవ్య శ్రీ, కర్రీ రుచిత, రేఖ తేజస్వినీలను భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకట్రావు తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రత్యేకంగా విద్యార్థులకు శాలువ కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించి భద్రాచలం నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెడుతున్నారని అభినందించారు. ఏజెన్సీ ప్రాంతంలో త్రివేణి విద్యాసంస్థలు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారని కొనియాడారు. పది పాయింట్లు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యా సంస్థల ఇంచార్జ్ ఐ.బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి, ఉపాధ్యాయులు నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బతో మాజీ వార్డు సభ్యులు కంపాటి మృతి

నవతెలంగాణ-ములకలపల్లి



మండలంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన సీపీఐ నాయకులు, మాజీ వార్డు సభ్యులు కంపాటి పుల్లయ్య వడదెబ్బతో మృతిచెందారు. వాంతులతో కళ్లుతిరిగి పడిపోవడంతో కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా పరిస్థితి విషమించి బుధవారం మృతిచెందారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకురావడంతో సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు నరాటి ప్రసాద్, మండల కార్యదర్శి ఎండి. యూసఫ్, నాయకులు నరాటి రమేష్, అనుముల సాయి, పువ్వాల లలితారావు, గొడ్ల చిన్నకొండయ్యలు పుల్లయ్య మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. దహన సంస్కారాల నిమిత్తం సీపీఐ ఆధ్వర్యంలో రూ.3వేలు కుటుంబసభ్యులకు అందజేశారు.

మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినోత్సవం

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తిచేంద్రికరెడ్డి

నవతెలంగాణ-ఇల్లందు



కార్మిక వర్గానికి కొత్త వెలుగును అందించిన మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినోత్సవమని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తిచేంద్రికరెడ్డి అన్నారు. స్థానిక ఇల్లందు కోర్టు ఆవరణంలో బుధవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మేడే దినోత్సవ సందర్భంగా న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తిచంద్రికరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడారు. మేడే ఒక చారిత్రాత్మక కార్మిక దినోత్సవమని మేడే అంటే కార్మికుల పోరాటం అన్నారు. మన భారతదేశంలో 1923లో మొదటిసారిగా మేడే ను ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పటి నుంచే కార్మిక వర్గంలో చైతన్యం పెరగడం మొదలైందని తెలిపారు. అప్పటి నుంచి మేడేను పాటించడం వలన కార్మిక వర్గానికి కొత్త వెలుగును అందించినట్లు అయిందని చెప్పారు. అదేవిధంగా కార్మిక పోరాటాల ఫలితంగా వారంలో 48 గంటలు పనిచేసే గంటలు మరియు వారంలో ఒక పూట విశ్రాంతి , కనీస వేతనం, మహిళా ఉద్యోగులకు కూడా సమాన వేతనం సాధించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్య రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాది తుమ్మలపల్లి ప్రభాకర్, జూనియర్ న్యాయవాదులు మారే మురళీకృష్ణ, పి.ధనుంజయరావు, మూడు వినోద్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాన్ని కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే.రమేష్

నవతెలంగాణ-కొత్తగూడెం



అమరవీరుల త్యాగాన్ని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే.రమేష్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలో ప్రపంచ కార్మిక 138వ మే డే దినోత్సవం వివిధ కార్మిక అడ్డాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపాలిటీ, సింగరేణి హమాలి, తదితర కార్మిక అడ్డాల దగ్గర మే డే జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే.రమేష్ మాట్లాడుతూ 138 సంవత్సరాల క్రితం 8 గంటల పని దినం కోసం ఆనాడు చికాగో అమరవీరుల త్యాగాన్ని ఈనాటి మోడీ బిజెపి ప్రభుత్వం కాలరాస్తూ కార్మిక హక్కులను తుంగలో తొక్కుతూ పరిపాలన కొనసాగిస్తుందని, దానికి వ్యతిరేకంగా మరో మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మిక లోకం మరో పోరాటానికి సిద్ధం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు, సిఐటియు పట్టణ కార్యదర్శి డి.వీరన్న, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, జునుమాల నగేష్, విజయగిరి శ్రీనివాస్, గాజుల రాజారావు, సూరం ఐలయ్య, ఎస్కె.పాషా, అంబాల దుర్గమ్మ సుగుణ, గంగ, ఆది, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమజీవుల కష్టమే మే డే

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి



కార్మికులు కష్టానికి ఒక రోజు ఉండటం అనేది ఎంతో మంది శ్రమ జీవులు కష్టమని అధి మే డే కావడం ఎంతో సంతోషం అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జంగిలి వెంకటరత్నం అన్నారు. మండల కేంద్రంలో ఆటో యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో జెండా ఎగరావేసి మే డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జమలయ్య, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

పాక రాజనర్సుకు నివాళి

నవతెలంగాణ-కొత్తగూడెం



కొత్తగూడెం మధుర బస్తి ఏరియాలో బుధవారం మృతి చెందిన పాక రాజనర్సు (75) మృతదేహాన్ని సీఐటియూ నేతలు సందర్శించి నివాళు లర్పించి, సంతాపాన్ని తెలిపారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర (సీఐటియూ) ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు విజయగిరి శ్రీనివాస్, గాజుల రాజారావు, కూరపాటి సమ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ పాక రాజనర్సు అనారోగ్య కారణాలతో మృతి చెందారని పేర్కొన్నారు. ఆయన ఆర్టీసీలో అకౌంట్స్ ఆఫీసర్‌గా పనిచేసి రిటైర్డ్ అయ్యారని, ఆఫీసర్ కాకముందు ఆయన ఏఐటియుసి కార్మిక సంఘంలో పనిచేస్తూ కార్మికుల హక్కుల కోసం, వారి సమస్యలపై పోరాటాలు చేశారని, కార్మిక పక్షపాతి ఆయన అని తెలిపారు. మంచి బ్యాట్మెంటన్ ప్లేయర్ అని, ఆదర్శ ప్రాయుడని కొనియాడారు.

ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ఆళ్ళపల్లి ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి డిమాండ్

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

దేశంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఆళ్ళపల్లి మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పార్టీల దిమ్మలను, స్థూపాలను ముందస్తుగా ఎన్నికల నియమావళి ప్రకారం స్థానిక అధికారులు ముసుగులు తొడిగించిన విషయం తెలిసిందే. కానీ, కొందరు స్థానిక నాయకులు బుధవారం మేడే పురస్కరించుకొని ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘించి ఆళ్ళపల్లి సెంటర్ కూడలిలో ఉన్న సీపీఐ పార్టీ జెండా దిమ్మకు తొడిగిన ముసుగును తొలగించి, అక్కడే జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారని, కావున ఎలక్షన్ కోడ్ నిబంధనలు అతిక్రమించి నందుకు గాను సదరు నాయకులు, వారికి సహకరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం ఎంపీపీ ఫోరం జిల్లా అధ్యక్షురాలు, స్థానిక ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఎన్నికల నిబంధనలను అతిక్రమించిన వారిపై గ్రామ పంచాయతీ అధికారికి, మండల పంచాయతీ అధికారినికి గ్రామంలోని స్థానిక నాయకులు ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యంగా వ్యవహరించారని చెప్పారు. జెండా ఎగురవేయొచ్చు అని మద్దతుగా మాట్లాడారని అన్నారు. అధికారులు ఉద్దేశపూర్వకంగా నాయకులకు జెండా ఎగురవేసేందుకు సహకరించి అనంతరం దిమ్మెలను మూసివేశారని తెలిపారు. ఎన్నికల కోడ్ నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన నాయకులు, అధికారులపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అధికారుల తీరు వల్ల ఎలక్షన్ కోడ్ నిర్వీర్యం అవ్వడమే కాక ప్రభావితం అయ్యే అవకాశం ఉందని ఘాటుగా విమర్శించారు.

పాత నేరస్తులు...రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలి

- ఎస్పీ రోహిత్‌రాజు

నవతెలంగాణ-కొత్తగూడెం

పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, ఓటర్లను ప్రలోభ పెట్టి, డబ్బులు పంచే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తప్పవని, ప్రజలందరూ నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా వారిలో మనోధైర్యాన్ని నింపాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. బుధవారం జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పటిష్టమైన ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలని



సూచించారు. కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ హాలులో జరిగిన సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకుని ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగే విధంగా భాద్యతగా పనిచేయాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ మొదలైన దగ్గర నుండి ఎన్నికల సంఘం ప్రతి కదలికను నిశితంగా పరిశీలిస్తుందని తెలియజేసారు. ఎన్నికల విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికల బందోబస్త్, ఇతర విధుల గురించి ఎవరికైనా సందేహాలు ఉంటే వెంటనే సంభందించిన అధికారులతో మాట్లాడి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పాతనేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా వారు ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, డీఎస్పీలు రెహమాన్, సతీష్ కుమార్, రవీందర్ రెడ్డి, చంద్రభాను, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులు

- చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక సమస్యలపై పోరాడాలి
- ఘనంగా "మేడే" ఉత్సవాలు

నవతెలంగాణ-భద్రాచలంరూరల్

కార్మికుల, కర్షకుల హక్కులను నేడు దేశాన్ని పాలిస్తున్న పాలకులు కాలరాస్తున్నారని చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం కార్మికులు కర్షకులు ఐక్యంగా పోరాటం సాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, పట్టణ కన్వీనర్ ఎంబీ. నర్సారెడ్డిలు పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణంలో కామ్రేడ్ చందద్రావు భవన్ నందు వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన మే డే సభ లో వారు ప్రసంగించారు. ముందుగా సీఐటీయూ పతాకాన్ని పట్టణ కన్వీనర్ ఎంబీ. నర్సారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బండారు శరత్ బాబు, వై.వెంకట రామారావు, పీ. సంతోష్ కుమార్, సీఐటీయూ పట్టణ నాయకులు ఎం. నాగరాజు, ఎంవీఎస్ నారాయణ, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు డీ.సీతాలక్ష్మి, పట్టణ నాయకులు జీవనజ్యోతి, ఎస్.భూపేంద్ర, రామకృష్ణ, కనక శ్రీ, నాగలక్ష్మి, లింగమ్మ అజయ్ కుమార్, రాయల రాములు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ వ్యాప్తంగా కార్మిక దినోత్సవ వేడుకలు

భద్రాచల పట్టణంలో సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అనేక కార్మిక వాడలలో కార్మిక సంఘాల ఆఫీసులో ముందు సుమారు 20 సెంటర్లలో మేడే పతకా ఆవిష్కరణలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు గడ్డం స్వామి, బండారు శరత్ బాబు, వెంకట రామారావు, సంతోష్, నాగరాజు, మాధవరావు, అప్పారావు, డీ.రామకృష్ణ, డి రాఘవయ్య, ఫిరోజ్, ఆది, శ్రీను, గంగ, కాపుల రవి, చెన్నకేశవులు, బి వెంకటరాజు, సీతారాములు, నరసింహ రావు, అర్జున్, ఆదినారాయణ, గోపి, రాము, బాలకృష్ణ, వాసు, రమాదేవి, ముత్యాలరావు, సతీష్, సుబ్రహ్మణ్యం, రాజబాబు, కిషోర్, జాకి, వేణు, ఎంఎస్ నారాయణ, రాయల రాములు, అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో...

టిఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మేడే సందర్భంగా అరుణ పతాకాన్ని సీనియర్ నాయకులు ఎస్ఎన్‌వీఆర్ రాజా శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బీ.రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సబ్ కమిటీ కన్వీనర్ బి బాలు, జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్, దుమ్ముగూడెం ప్రధాన కార్యదర్శి సంఘం శ్రీనివాస్, బూర్గంపాడు అధ్యక్షులు ఎం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి టి రమేష్ , దుమ్ముగూడెం ఉపాధ్యక్షులు ఐ అనసూయగారు, చర్ల మండల నాయకురాలు ఎన్ ఆశాలత, దుమ్ముగూడెం మండల నాయకులు ఎం మోహన్, అశ్వాపురం నాయకులు కొమరం శ్రీనివాస్, భద్రాచల మండల కార్యదర్శి ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం : చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక, కర్షక రక్షణ చట్టాలను కాపాడుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో మేడే సందర్భంగా ఆయన ఎర్ర జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ భూక్యా రమేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు, కొండపల్లి శ్రీధర్, బాలకృష్ణ, సిద్దెల రాములు, రఘు, సంధ్యారాణి నాగదుర్గ, భారతమ్మ, రుహీన, రామకోటమ్మ, పూజారి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో...

కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా పరిధిలోని సెంట్రల్ వర్క్ షాప్, మెయిన్ స్టోర్, హాస్పిటల్, హెడ్ ఆఫీస్ ప్రాంగణంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాల సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గాజుల రాజారావు, రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రమేష్ బాబు, సూరం అయిలయ్య, ఎం.వెంకటేశ్వరరావు, ఎలగొండ రఘు, శ్రీరామమూర్తి, కూరపాటి సమ్మయ్య, నాజర్, మహ్మద్ అలీ, అన్సారీ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ జీఎస్ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో...

మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా కొత్తగూడెంలోని డాక్టర్ జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా.జి.యస్.ఆర్.ట్రస్ట్ చైర్మన్ డాక్టర్.గడల శ్రీనివాసరావు ఆదేశం మేరకు బుధవారం మేడే కార్మికదినోత్సవ మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రత్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగంలో కార్మికుల కోసం పొందుపరిచిన కార్మిక హక్కుల గురించి వివరిస్తూ, వివిధ వృత్తులలో పనిచేస్తున్న ట్రస్ట్ సభ్యులను ట్రస్ట్ కో-ఆర్డినేటర్ మోదుగు జోగారావు ఘనంగా సన్మానించారు. ఈ మేడే దినోత్సవ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ చంద్రగిరి అంజి, డి.వి.యస్.యన్.ప్రసాద్, కంకణాల ఉజ్జీవ్‌రావు, కె.దివ్యా, ఎం.బిందు, ఎల్.అనుష, ఎం.కోటేశ్వరీ, కె.నవ్యా, ఎల్.నరేష్, ఎం.రామరాజు, బి.రమేష్, ఎం.రాజేష్, ఎల్.రమేష్, కె.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో...

కొత్తగూడెం కేంద్రంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. చంచుపల్లి, హనుమాన్ బస్తి, గొల్లగూడెం, కూలీలైన్ పలు ప్రాంతాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎర్ర జెండాలు ఆవిష్కరించారు. వేంకటేశ్వర కాలనిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా జరిగిన సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, భూక్యా రమేష్, ఎస్ఎస్ రాజు, బి. బాబన్న, బాలకృష్ణ, సిద్దెల రాములు, రఘు, బాబురావు, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో.....

మే డే వేడుకలు కొత్తగూడెం డిపో నందు రంగ రంగ వైభవంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ డబ్ల్యూ ఎఫ్ సీనియర్ నాయకులు ఎంవి.రెడ్డి, సీనియర్ జిల్లా ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు ఏవిరెడ్డి పాల్గొన్నారు. త్వరలో రిటైర్మెంట్‌కు దగ్గర్లో ఉన్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు బిఎం. కృష్ణ కండక్టర్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు ఎంఎస్. రెడ్డి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు ఇసనపల్లి శామ్యూల్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డిపో సెక్రెటరీ వి.జాకబ్, బిఎస్.రావు, శంకర్, ఎంవిలు, రాములు, శేషుబాబు, పిఎస్. ప్రసాద్, మోహనరావు, శివ, ఆర్‌విలు, మాధవి, కేశవరావు, పీఆర్. నరసయ్య, సుదర్శన్, శివ రామ కృష్ణ, జహీర్, కెఎస్.రావు, ఎంజి.రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే పర్వదినాన్ని పురస్కరించుకొని కార్మికుల అడ్డాలు, కాలనీల్లో సిపిఐ, ఏఐటియుసి జెండాలు రెపరెపలాడాయి. మేడే ఔన్నత్యాన్ని చాటిచెపుతూ కార్మికులు, కర్షకులు ప్రదర్శనలు నిర్వహించారు.మేడే సందర్భంగా బుధవారం ఆటో కార్మికులు, భవన నిర్మాణ, హమాలీ కార్మికుల అడ్డాలు, పంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్, ఆర్టీసి, కార్మిక వాడలు, బస్తీలు, కార్మిక క్షేత్రాలు, పార్టీ కార్యాలయాల్లో అరుణపతాకాన్ని ఎగురవేసి చికాగో అవరవీరులకు నివాళులర్పించారు, వారి త్యాగాలను స్మరించుకున్నారు. పోస్టాఫీస్, ఎంజి రోడ్డులో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, నలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెద్దాడ నగేష్, భూక్య శ్రీనివాస్, కె.రత్నకుమారి, కౌన్సిలర్లు నేరెళ్ళ సమైక్య, బోయిన విజయ్‌కుమార్, పి.సత్యనారాయణచారి తదితరులు పాల్గొన్నారు.

చర్ల : కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు, అన్నారిన శ్రామిక వర్గం పక్షాన నికరంగా పోరాటం నిర్వహించేది ఎర్రజెండా మాత్రమేనని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మచ్చ రామారావు పేర్కొన్నారు. మే డే సందర్భంగా మండలంలోని సీపీఐ(ఎం) కార్యాలయం బీఎస్.రామయ్య భవన్ మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణలు చేసి సభలు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వివిధ గ్రామాల్లో జరిగిన మేడే జెండా ఆవిష్కరణలల్లో పార్టీ మండల కమిటీ సభ్యులు పొడుపు గంటి సమ్మక్క, బందెల చంటి, దొడ్డి హరినాగ వర్మ, కారం నరేష్, తాటి నాగమణి, పామర్ బాలాజీ, వరలక్ష్మి, లక్ష్మీనరసు తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట : దమ్మపేట మండలంలో బుధవారం 138వ మేడే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పట్టణంలో సీపీఐ(ఎం), సిఐటియుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జీసిసి కార్మిక యూనియన్ ముఠామేస్త్రి భోగ్యం సత్యం, దుకాణాల వద్ద హమాలీ యూనియన్ నాయకులు కామినేని రమేష్, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కవులూరి రామకృష్ణ, దమ్మపేట ప్రధాన సెంటర్‌లో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, సుందరయ్య భవన్‌లో దొడ్డ లక్ష్మినారాయణలు జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. అదే విధంగా మండలంలోని పలు గ్రామాల్లో మేడే సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో పానుగంటి ఆదినారాయణ, ధరావత్ శ్రీను, కొడూరు కృష్ణ, సుధాపల్లి నాగరాజు, భగ్యం నర్సింహారావు, కొలికపోగు శ్రీనివవాసరావు, చెనుబోయిన బ్రహ్మయ్య, యండ్రాతి అప్పారావు, పిల్లి నాయుడు, మోరంపూడి కేశవరావు, నాగేశ్వరావు, ధర్మయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ : సీఐటీయూ పాల్వంచ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే జెండాలు ఆవిష్కరించి, మే డే సభలను బుధవారం నిర్వహించారు. సిఐటియు పట్టణ కన్వీనర్ కే.సత్య అధ్యక్షుతన పలు సభలు నిర్వహించారు. సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంవీ.అప్పారావు, దొడ్డ రవి, ఐద్వా జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి మాట్లాడారు. మే డే ను వాడవాడల్లో, పారిశ్రామిక కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. ఐద్వా పట్టణ కార్యదర్శి వాణి, సీఐటీయూ పట్టణ కమిటీ సభ్యులు గుర్రం రాములు, రహీం, తులసి రామ్, రాములు, గట్టయ, మొగిలి, బాస నారాయణ, సోమలింగం, సాయి కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు : బూర్గంపాడు మండల కేంద్రంలో మేడే వేడుకలను కార్మిక నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. భారతి భవన్లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఆ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాము, ముఖ్యసలహాదారులు నాగమురళి, వెంకటే శ్వర్లు, రాంబాబు, ఉపాధ్యక్షులు రామకృష్ణతో పాటు కార్మికసంఘ సభ్యులు కృష్ణ, ఏసు, వెంకన్న, బండ్ల కృష్ణ, సాయికుమార్, లక్ష్మణ్, రమణ, శ్రీను, కృష్ణ, ముత్యాలు పాల్గొన్నారు.

చంద్రుగొండ : అంతర్జాతీయ శ్రామిక దినోత్సవం మేడే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో అమాలి ఆశ వర్కర్స్ వివిధ రంగాల కార్మిక ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు వెంకటాచారి విప్పర్ల వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వేణు, ఆశా కార్యకర్తలు, అమాలిలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెంటౌన్ : కొత్తగూడెం టౌన్ హనుమాన్ బస్తిలో బుధవారం మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు భూక్య బాబు జెండా ఆవిష్కంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్య రమేష్, బస్తీ నాయకులు శాఖ కార్యదర్శి ఎస్ఎస్ రాజు, నాయకులు జాటోత్ బాబురావు , బంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.























పెరిగి తగ్గిన ఆయిల్ ఫాం గెలలు ధర

- మార్చిలో టన్ను గెలలు ధర రూ.14,229
- మార్చిలో పెరిగి ఏప్రిల్‌లో తగ్గుదల...
- టన్నుకు రూ.55 లు పెరుగుదల

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఆయిల్ ఫాం గెలలు ధరలు సాగు దారులతో దోబూచులాట ఆడుతున్నాయి. ఏప్రిల్ నెలకు చెల్లించాల్సి గెలలు ధరను మే నెల ఒకటి బుధవారం ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి ప్రకటించారు. ఏప్రిల్‌లో టన్ను గెలలు ధర 14,229 లుగా ఆయన పేర్కొన్నారు.
మార్చిలో టన్ను గెలలు ధర రూ.14,174 ఉండగా ఏప్రిల్‌లో రూ.14,229 కు చేరి టన్నుకి రూ.55 లు పెరిగింది.

టన్ను గెలలు ధరలు వేలల్లో...

నెల	ధర	వ్యత్యాసం
డిసెంబర్ - 23	12,534	---
జనవరి - 24	12,681	147
ఫిబ్రవరి	13,135	967
మార్చి	14,174	1039
ఏప్రిల్	14,229	55

గత మూడు నెలలుగా స్వల్పంగా ధర పెరుగుతూ వచ్చినప్పటికీ ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రత కారణంగా వేడి గాలులు వీస్తున్నాయి. ఈ కారణంతో గెలలు దిగుబడి తగ్గుముఖం పట్టిందని రైతులు వాపోతున్నారు.

సమస్యలపై పార్లమెంట్‌ను స్తంభింపజేశా...

- ఈ గడ్డ వాసనలో పెరిగిన వాడిని
- భద్రాచలం- కొవ్వూరు రైల్వే లైన్ కోసం 120 లేఖలు రాశా
- జిల్లా గొంతుకనై పార్లమెంట్‌లో గళమెత్తా
- మీ వాడిని ఆశీర్వదించండి
- మార్నింగ్ వాక్‌లో నామ నాగేశ్వరరావు

నవతెలంగాణ-కొత్తగూడెం

ఖమ్మం పార్లమెంట్ మెంబర్‌గా ఈప్రాంత సమస్యలపై పార్లమెంట్‌ను స్తంభింప జేశానని, ఈ గడ్డ వాసనలో పెరిగిన...ఇక్కడే చదువుకున్నా...ఈ ప్రాంత ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉందని, భద్రాచలం- కొవ్వూరు రైల్వే లైన్ సాధన కోసం 120 లేఖలు రాశానని మార్నింగ్ వాక్‌లో నామ నాగేశ్వరరావు అన్నారు. బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరావు బుధవారం ఉదయం కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్, ప్రగతి మైదానం, సెంట్రల్ పార్క్‌లో మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక వర్గానికి మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వాకర్స్‌ను కలిసి ఎన్నికల



ప్రచారం నిర్వహించి, ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రౌండ్‌లో వాకింగ్ కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని వ్యక్తి గతంగా కలిసి తన కారు గుర్తుపై ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను రాజకీయాల్లోకి రాకముందు పాల్వంచ కేటీపీఎస్‌లో పనిచేసిన రోజులను, ఆనాడు కార్మికులతో, తోటి ఉద్యోగులతో కలిసి మెలిసి ఉన్న పరిస్థితులను అవగతం చేసుకున్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు రెండు సార్లు తనను ఆశీర్వదించి మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే పార్లమెంట్ సాక్షిగా ఖమ్మం జిల్లా గొంతుకను వినిపించానని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, జిల్లా జిల్లా సమస్యలపై పార్లమెంట్లో ప్రస్తావించి సాధించానని చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, పెండింగ్ విభజన సమస్యలపై గళమెత్తానని చెప్పారు. పార్లమెంటులో రాష్ట్రం నుంచి ఉన్న బిజెపి, కాంగ్రెస్ సభ్యులు ఏనాడు రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడలేదని చెప్పారు. కనీసం తాను సాగిస్తున్న పోరాటానికి కూడా సహకరించ లేదని తెలిపారు. తాను పార్లమెంట్ లో ఉన్న ఎప్పుడు ఖమ్మం జిల్లా ప్రజల గురించే ఆలోచిస్తానని చెప్పారు.ఈ జిల్లా వాడినైన తనకు పాల్వంచ, కొత్తగూడెంతో ఎంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. ఈ ప్రాంత సమస్యలు పరిష్కరిస్కారం కావాలన్నా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాపు సీతామహాలక్ష్మీ వైస్ చైర్మన్ దామోదర్, పార్టీ రాష్ట్ర నాయకులు మోరే భాస్కర్, పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సంకు బావన ప్రేమ్ దీప్, పాల్వంచ పట్టణ నాయకులు రమణమూర్తి నాయుడు, రేగడి మధు, జవహర్, సింధు తపస్వీ తదితరులు పాల్గొన్నారు.

వేసవి రీత్యా తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

- ఉపాధి కూలీలకు రూ 300 ల వేతనం అందేలా మార్కింగ్ చేపట్టాలి
- పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనపై దృష్టి సారించాలి
- ఎంపీడీఓ విజయభాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ-పాల్వంచరూరల్

గ్రామాలలో మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా



గ్రామాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎండ సమయంలో బయటకు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కూలీలు ఉపాధి హామీ పనులకు ఉదయం 6 గంటలకు వెళ్లి, త్వరితగతిన ఇళ్లకు చేరుకోవాలని పేర్కొన్నారు. దినసరి రూ. 300 వచ్చే విధంగా మార్కింగ్ ఇచ్చి పనులు చేయించాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ బోగ్గ నారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లీలావతి, ఏపీవో పోరండ్ల రంగా, ఈసీ పుల్లయ్య గ్రామపంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.





టేబుల్ టెన్నిస్‌లో వ్యవసాయ విద్యార్థుల ప్రతిభ

- అభినందించిన డీన్ హేమంత్ కుమార్

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం డీన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నెల 28 నుంచి 30 వ తేదీ వరకు టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన పోటీల్లో కళాశాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. ఈ పోటీల్లో మహిళల డబుల్స్ విభాగంలో అమృత వర్షయమున ద్వితీయ స్థానం, సింగిల్స్ విభాగంలో హలావత్ చిన్నారి తృతీయ స్థానం కైవసం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే పురుషుల డబుల్స్ విభాగంలో అబ్రహాం, చంద్రశేఖర్ లు తృతీయ స్థానం దక్కించుకొని తమ సత్తా చాటారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో పోటీల్లో శిక్షణ పొందిన క్రీడాకారులతో కళాశాల విద్యార్థులు పోటీ పడి తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, పీడీ రహ్మాన్ పాల్గొన్నారు.

వనమా ఇంటికి కేసీఆర్

నవతెలంగాణ-పాల్వంచ
మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు బుధవారం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కుటుంబ ఆతిథ్యాన్ని స్వీకరించి, కుటుంబ సభ్యులతో ప్రత్యేక సమావేశమయ్యారు. ఎన్నికల అనంతరం కుటుంబ సమేతంగా హైదరాబాదులోని తమ ఇంటికి భోజనానికి రావాలని వనమా కుటుంబ సభ్యులకు ఆహ్వానించారు. కెసిఆర్ కి భద్రాచలం రాముల వారి ప్రసాదాలను పట్టు వస్త్రాలను బహూకరించారు. వనమా రాఘవ గోహెడ్, ఎన్నికల్లో చురుకుగా పని చెయ్, మీ వెనుక నేనున్నా అంటూ వనమా రాఘవ భుజం తట్టారు.



కార్మికవాడల్లో ఎగిరిన ఎర్ర జెండా


జూలూరుపాడు


బూర్గంపాడు


అశ్వారావుపేట :


టేకులపల్లి

జూలూరుపాడు మండల వ్యాప్తంగా మే వేడుకలు
నవతెలంగాణ-జూలూరుపాడు
మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం నిర్వహించారు. జూలూరుపాడు, కాకర్ల, గుండెపుడి, వినోబా నగర్, కొమ్ముగూడెం, కరివారి గూడెం, బేతాలపాడు తదితర గ్రామాల్లో పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో మే డే జెండా ఆవిష్కరణలు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన సభలలో పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పెరుమళ్ళ వెంకటేశ్వర్లు, గార్లపాటి వెంకటి, వల్లమల్ల చంద్రావు, భానోత్ మధు, రాచబంటీ కోటేశ్వరరావు ,జల్లికి రాధాకృష్ణ, భానోత్ ఈశ్వర్ రెడ్డి శ్రేణులు పాల్గొన్నారు.

మే డే సందర్భంగా ప్రతిభా పురస్కారాలు అందజేసిన టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాలు.
బూర్గంపాడు : సారపాకలో గల ఐటీసీ పీఎస్పీడీ యూనిట్ కర్మాగారంలో బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటర్మీడియట్, ఐఐటీ, ఎన్ఐటి, ఎన్ఈఈటి, నేషనల్స్ ఇన్స్టిట్యూట్‌లో సీటు సంపాదించిన విద్యార్థులకు, ఇంటర్మీడియట్ ఫస్టియర్ సెకండ్ ఇయర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన కార్మికులకు పురస్కారాలు అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న కొంతమంది కాంట్రాక్ట్ కార్మికులకు యూనియన్ తరపున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, ఐటీసీ పీఎస్పీడీ టీఎన్టియుసి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, చైర్మన్ గల్లా నాగభూషయ్య, ఎండి అజీజ్, చావా మహేశ్వరరావు, కరి రాజేంద్రప్రసాద్, ముక్కు జీవన్ రెడ్డి, అనిల్ కుమార్, పోటు నరేష్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల రక్షణ కవచం మేడే
సీపీఐ(ఎం) నాయకులు పుల్లయ్య
అశ్వారావుపేట : అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం, శ్రామిక వర్గ విజయానికి 'మేడే' చిహ్నమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఐటీయూ, సీపీఐ(ఎం) మండల కమిటీల ఆధ్వర్యంలో బుధవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. హమాలి అడ్డ, జీసీసీ, పంచాయతీ, బిల్డింగ్ వర్కర్స్, పెయింటర్ వర్కర్స్, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కార్మికులు ఆధ్వర్యంలో సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చిరంజీవి, సీఐటియు మండల కన్వీనర్ నరసింహారావు, అప్పన్న, ఏసు, నాగేంద్ర రావు, రవి, రజిని, వాణి,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కాపాడుకుందాం
టేకులపల్లి : చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకుందామని సీఐటీయూ మండల కన్వీనర్ కొండపల్లి శకుంతల కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం మేడే సందర్భంగా ఆమె జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈసం నర్సింహారావు, కడుదుల వీరన్న, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు జినక బాబు, మాడే రామారావు, బాలాజీ, శ్రీను, పోలెపొంగు లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్ యూనియన్ ఆఫీసులో జెండా ఆవిష్కరణ
భద్రాచలం రూరల్ : శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా పతాక ఆవిష్కరణ జెండాను అను గోజు నాగభూషణం ఎగరేశారు. అనంతరం యూనియన్ అధ్యక్షులు ఎ. మధుసూదనా చారి మాట్లాడుతూ. మేడే జెండా ఆవిష్కరణ ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి అప్పారి రాము, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అనుగోజు నరసింహ చారి, కార్పెంటర్ సలహాదారులు బోధోజు శ్రీను, ఉపాధ్యక్షులు ఇల్లా సత్యనారాయణ, కోశాధికారి కడార్ల రామ్మోహన్, కమిటీ నెంబర్ పాల్గొన్నారు.

మణుగూరు : మణుగూరు సబ్ డివిజన్‌లో 137 మేడే దినోత్సవ వేడుకలను కార్మికుల ఘనంగా నిర్వహించుకున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నినాదాలు చేశారు. సీఐటియు ఆధ్వర్యంలో హమాలి, మున్సిపాలిటీ, ఎస్ఎంఎస్ ప్లాంట్, గ్రామపంచాయతీ కార్మికులు బీటీపీఎస్ ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు జెండా ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, కొడిశాల రాములు ఉప్పు తల నరసింహారావు టీవీఎంవి ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సత్రపల్లి సాంబశివరావు, హమాలి యూనియన్ నాయకులు సుధాకర్ .సోమిరెడ్డి, సాంబయ్య,మాధవరావు, సీఐటీయూ నాయకులు హేమంత్ రావు పాల్గొన్నారు.


మణుగూరు

ఆళ్ళపల్లిని నా సొంత మండలంగా భావించి అభివృద్ధి చేస్తా..!

- బలరాం నాయక్ ను గెలిపించాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

నవతెలంగాణ-ఆళ్ళపల్లి/గుండాల
రానున్న కాంగ్రెస్ పరిపాలన కాలంలో ఆళ్ళపల్లి, గుండాల మండలాలను నా సొంత మండలాలుగా భావించి గతంలో కంటే మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తానని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని జోస్యం చెప్పా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు బుధవారం ఆళ్ళపల్లి, గుండాల మండల కేంద్రాల్లో జనరల్ బాడీ సమావేశం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి తుమ్మలతో పాటు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. దేశంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై పూర్తి నమ్మకం ఉందని, అదే నమ్మకంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో సైతం కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పార్లమెంట్ లో ఎంపీ కాంగ్రెస్ పార్టీ వారుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. తదనంతరం ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో రెండు



మండలాల్లో ప్రజలు అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, టీడీపీ రాష్ట్ర, జిల్లా నాయకులు బట్టా విజయ్ గాంధీ, పోటు రంగారావు, అయోధ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాయం రామనర్సయ్య, మొహమ్మద్ అతహార్ పాల్గొన్నారు.



మైన్స్ వద్ద మేడే వేడుకలు

నవతెలంగాణ-మణుగూరు
సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మణుగూరు బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్ ఆధ్వర్యంలో మణుగూరులోని అన్ని మైన్స్ డిపార్మెంట్ల వద్ద మే డే పతాక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వై రాంగోపాల్ మాట్లాడారు ప్రపంచవ్యాప్తంగా కులాలకు మతాలకు అతీతంగా కార్మిక వర్గమంతా జరుపుకునే పండుగ మేడే అని అన్నారు. నాటి నుండి నేటి వరకు సింగరేణి కోసం, సింగరేణి కార్మిక వర్గం కోసం అనునిత్యం పోరాడుతుందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చిందని ఈ చట్టాన్ని రద్దు చేయాల్సిందిగా ఏఐటియుసి పోరాడుతుందని అన్నారు. మణుగూరులోని కార్మికులపైన అధిక పని బారం పడుతోందని వెంటనే ఏరియాలోని ఖాళీలను భర్తీ చేయాలని అన్నారు. ఏఐటీయూసీ ఎర్రజెండా సింగరేణి కార్మికులకు ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా మహనీయులు శేషగిరిరావు యూనియన్ కొమరయ్య, మద్దాం మొయినుద్దీన్, శేషయ్య, రంగయ్య, పాపయ్య తదితరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మల్లెల రామ నరసయ్య అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మేకల ఈశ్వర్ జాయింట్ సెక్రటరీ జి పుల్లారావు, ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, గోలి గంగాధర్ రావు, ఆదర్ల సురేందర్, పాల్గొన్నారు.

జామాయిల్, టేకు ప్లాంటేషన్ దగ్ధం

- గుర్తు తెలియని వ్యక్తుల పనేనని అనుమానం
- గ్రామీణ పోలీసులు కేసు నమోదు

నవతెలంగాణ- పాల్వంచ రూరల్
జామాయిల్, టేకు ప్లాంటేషన్ అగ్నికి ఆహుతి అయింది. ఘటన మండల పరిధి పునుకులలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుడు బుధవారం గ్రామీణ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పులకులకు చెందిన మందలపు వెంకటేశ్వరరావు ఎకరంన్నర చేలో 9 సంవత్సరాల కిందట జామాయిలు, టేకు ప్లాంటేషన్ నాటాడు. మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ప్లాంటేషన్కు నిప్పంటించారు. కొత్తగూడెం నుండి అగ్నిమాపక శకటం చేరుకునే లోగా.. ప్లాంటేషన్ అగ్నికి ఆహుతి అయింది. బాధితులు బుధవారం గ్రామీణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల వేళ వరుస ఎన్‌కౌంటర్లు

- ప్రతీకర చర్యతో రగిలిపోతున్న మావోయిస్టులు
- నెత్తురోడుతున్న అంబుజ్మాడ్ దండకారణ్యం
- నారాయణపూర్ ఎన్‌కౌంటర్ మృతదేహాలను గుర్తించిన పోలీసులు









నవతెలంగాణ-చర్ల
ఎన్నికలు సమీపిస్తుండగా అంబుజమాడ అడవుల్లో వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులు పిట్టల్లా రాలిపోతున్నారు. భద్రతా బలగాలు డేగ కన్నుతో పహారా కాస్తున్నాయి. ఎక్కడికక్కడ బాంబు స్క్వాడ్‌లతో తనిఖీలు చేపడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు సజావుగా సాగేటట్టు చర్యలు చేపడుతున్నారు. అయితే వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకోవడంతో ఇప్పటికే మావోయిస్టులు రక్షణ పెంచుకుంటూ అంబుజమాడ్ అడవుల్లో తలదాచుకుంటున్నారు. కాకులుదూరని కారడువుల్లో భద్రతా దళాలు సునాయసంగా దూసుకుపోతూ టెక్నాలజీని సద్వినియోగపరచుకొని మావోయిస్టులను మట్టు పెడుతున్నారు.
ఏప్రిల్ 16, 30 తేదీలలో అంబుజ్మాడ్ అడవుల్లో జరిగిన వరుస ఎన్కౌంటర్లలో 39 మంది మావోయిస్టులు మృత్యువాత పడ్డారు. పచ్చని అడవులు వరుస ఎదురు కాల్పులతో ఎరుపెక్కుతున్నాయి. కాగా మంగళవారం జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టులను పోలీసులు గుర్తించారు. పశ్చిమ బస్తర్ కు చెందిన సురేష్ అదిలాబాద్ జిల్లా చెన్నూరుకు చెందిన వినయ్, కరీంనగర్ కు చెందిన జోగన్న అలియాస్ ఇష్యు అలియాస్ చీమల నరసయ్య, బస్తరు గ్రామానికి చెందిన మల్లేష్ అలియాస్ మడకంగ ఉంగ, గడ్చిరోలి జిల్లా అహెరికు చెందిన సంగీత భర్త జోగన్న, సుకుమార్ జిల్లా దుర్మ చింతగుప్ప కు చెందిన పొడియమ్మి కోసి, సుక్మా జిల్లా కోమన్నాడుకు చెందిన కమ్లి అనే వారిని పోలీసులు బుధవారం సాయంత్రం వరకు గుర్తించారు. వరుస ఎదురుదెబ్బలతో మావోయిస్టు పార్టీ ప్రతీకార చర్యతో రగిలిపోతోంది. దండకారణ్యంలో ఏం జరిగిందో ఊహించలేని పరిస్థితుల్లో ఆదివాసీ గ్రామాల ప్రజలు చిగురుటాకుల వణికి పోతున్నారు.








పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలిపించండి

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు పాలకూరి అశోక్‌కుమార్

నవతెలంగాణ-ఖమ్మం
నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నానని, తనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపంచాలని అశోక ఆన్‌లైన్ అకాడమి వ్యవస్థాపకులు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు పాలకూరి అశోక్‌కుమార్ తెలిపారు. బుధవారం ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాకు చెందిన తాను అనేక ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలోనూ, సామాజిక ఉద్యమాల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. 15 సంవత్సరాలు ప్రముఖ దినపత్రికల్లో జర్నలిస్టుగా, పది సంవత్సరాలు లెక్చరర్‌గా పని చేసినట్లు చెప్పారు. వచ్చే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

టేబుల్ టెన్నిస్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా జర్నలిస్ట్ జానిపాషా నియామకం



నవతెలంగాణ-ఖమ్మం
జర్నలిస్టు జానీ పాషాను టేబుల్ టెన్నిస్ అసోసియేషన్లో ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా నియమించినట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలసాని విజయకుమార్, ఓలేటి సాంబ మూర్తిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజె (టిజెఎఫ్) యూనియన్ ఎలక్ట్రానిక్ మీడియా విభాగంలో ఖమ్మం జిల్లా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా కొనసాగుతున్న జర్నలిస్ట్ జానీపాషాకు ఈ పదవి వరించడంతో పలువురు హర్షం వ్యక్తంచేశారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే వేడుకలు

నవతెలంగాణ-కారేపల్లి
కారేపల్లిలో సిపిఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో కారేపల్లి, కారేపల్లి క్రాస్ రోడ్‌లోని పార్టీ కార్యాలయాలు, విశ్వనాథపల్లి, బొక్కలతండా, ఉసిరికాయలపల్లి, చీమలపాడు, బాజుమల్లాయి గూడెం, పాటిమీదిగుంపు, మాధారం, గుంపెళ్ళగూడెం, మొట్లగూడెం, మాణిక్యారం, ఎర్రబోడు, గాదెపాడు, ఒడ్డుగూడెం, గాంధీనగర్, రేలకాయలపల్లి, చర్లపల్లి గ్రామాల్లో మేడే సంధర్భంగా ప్రధాన కూడళ్లలో ఎర్రని తోరణాలతో అలకరించి ఎర్రజెండాను ఎగరవేసి ఉత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈసందర్భంగా జరిగిన సభల్లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, వజ్జా రామారావు, మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ మాట్లాడారు. ఈకార్యక్రమాల్లో మాజీ ఉపసర్పంచ్‌లు భాగం వెంకటప్పారావు, వజ్జా నరేష్, సిపిఎం నాయకులు కరపటి సీతారాములు, ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ, బందేలి, కె.ఉమావతి, ఇల్లంగి పిచ్చయ్య, పండగ కొండయ్య, మాలోత్ రాంకోటి, దాసరి మల్లయ్య, రేగళ్ల మంగయ్య, కుర్సం శ్రీను, బోజెడ్ల గోవిందరావు పాల్గొన్నారు.

కార్మికుల దినోత్సవం రోజున ఉపాధి కూలీలతో పనులు

నవతెలంగాణ-దుమ్ముగూడెం
ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ కార్మికులు వారు చేసిన ఉద్యమాలు, కృషికి గౌరవ సూచికంగా ప్రతి సంవత్సరం మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఓ పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కానీ మండలంలో దానికి విరుద్ధంగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టే ఉపాధి పనులను పలుచోట్ల కూలీల ద్వారా చేపించారు. మండలంలో మొత్తం 37 గ్రామపంచాయతీలకు గాను 5, 6 గ్రామపంచాయతీలు మినహా అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి కూలీలతో మేట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు చేపట్టారు. పలుచోట్ల ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రం మే డే పురస్కరించుకొని తమ గ్రామ పంచాయతీలలో ఉపాధి పనులు చేపట్టలేదని నవతెలంగాణ కు తెలిపారు. పనులు చేపట్టినచోట నవతెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్ లను వివరణ కోరగా తమకు పైనుండి ఎటువంటి సమాచారం లేదని అందుకే పనులు చేయాల్సి వచ్చిందన్నారు. మండల వ్యాప్తంగా ఉపాధి పనులు చేపడుతున్న కూలీలను చూసి ఏంటి మేడే రోజు కూడా కూలీలతో పనులు చేపిస్తారా అంటూ పత్రికా విలేకరులకు ఫోన్లు చేసి అడగడం కొసరు మెరుపు.

కార్మిక, కర్షక ప్రజా ఉద్యమాలు వర్ధిల్లాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-బూర్గంపాడు

బీజేపీ మతోన్మాద, ప్రజావ్యతిరేక, సామ్రాజ్యవాద ప్రభుత్వాన్ని ఓడించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా లక్ష్మీపురం, బూర్గంపాడు, బిపిఎల్ గేట్, సారపాక పార్టీ కార్యాలయం జనరల్ బాడీ మీటింగ్, నాలుగు ప్రధాన సెంటర్లో మేడే జెండాలను ఆవిష్కరించి కార్మికుల ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, హమాలీ, భవన నిర్మాణ కార్మికులు, భయ్యా రాము, బర్ల తిరప తియ్య, రాయల వెంకటేశ్వర్లు, పాపిని సరోజని, శ్యామ ల అజయ్ కుమార్, యోర్లంకి అప్పారావు పాల్గొన్నారు.

మేడే వేడుకలు

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక యూటీఎఫ్ భవన్ లో బుధవారం మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అరుణ పతాకాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జి.వి. నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం, పాత పెన్షన్ విధానం సాధించే వరకు టీఎస్ యూటీఎఫ్ పోరాడుతుందని తెలియజేశారు. ముందుగా కార్మిక నేత పుచ్చలపల్లి సుందరయ్య, యూటీఎఫ్ మాజీ అధ్యక్షులు, పూర్వ ఎమ్మెల్సీ రామిరెడ్డి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు షేక్ మహబూబ్ అలీ, బండి నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న, షమీ, రాందాస్, ఉద్దండ్ , నాగేశ్వరరావు, సుధాకర్, మంగీలాల్, భిక్షపతి, శ్రీనివాసరావు, రమేష్, నవీన్, సత్రాం, రామకృష్ణ , రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



ముదిగొండ : ముదిగొండలో రైతు సంఘం ఆధ్వర్యంలో ముదిగొండ ఎస్సీ కాలనితోపాటు, అమరవీరుల స్థూపం వద్ద బుధవారం రైతు సంఘం జిల్లా అధ్యక్షపాధ్యక్షులు మాదినేని రమేష్, వాసిరెడ్డి వరప్రసాద్ ఎర్రజెండాలను ఎగరవేశారు.
రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అన్నారు.మండల పరిధిలో వల్లాపురం,ముదిగొండ గ్రామాలలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే వేడుకలను సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో పార్టీ మండల కార్యదర్శి పురుషోత్తం ఎర్రజెండాను ఆవిష్కరించారు. వల్లాపురంలో శాఖ కార్యదర్శి ఎస్కె ఉస్మాన్ పాషా ఎర్రజెండాను ఎగరవేశారు. అనంతరం ముదిగొండలో ఎర్రజెండాలు కట్టుకొని ద్విచక్ర వాహనాలతో నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి వరప్రసాద్, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, సిపిఐ(ఎం) మండల నాయకులు మందరపు వెంకన్న, వేల్పుల భద్రయ్య యంద్రపల్లి రవికుమార్, ముదిగొండ గ్రామ శాఖ కార్యదర్శులు ఇరుకు నాగేశ్వరరావు, బట్టు రాజు, గ్రామ నాయకులు పుచ్చకాయల లక్ష్మయ్య అయినాల అప్పయ్య, మెట్టెల సతీష్, కట్టకూరి ఉపేందర్ పాల్గొన్నారు.



ఖమ్మంరూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో, ప్రధాన సెంటర్లలో సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏదులాపురం గ్రామంలో సీపీఎం పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుగ్గవీటి సరళ ఎర్రజెండాను ఎగురవేసి మేడే గురుంచి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో సిపిఎం ఖమ్మంరూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు ఊరడి సుదర్శన్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు, సిద్దినేని కోటయ్య మామిండ్ల సంజీవరెడ్డి, నాయకులు పి.మోహన్‌రావు, నందిగామ కృష్ణ, వై.ప్రసాద్‌రావు, వై.పద్మ, తోట పెద్ద వెంకటరెడ్డి, వడ్లమూడి నాగేశ్వరరావు, పొన్నం వెంకట రమణ, అద్దంకి తిరుమలయ్య, మురళీ, తాటి వెంకటేశ్వర్లు, లాల్ బాబు, కరుణాకర్, రత్నం, కొప్పుల రామయ్య వరకుమార్, వెంకటరామయ్య, సంజీవరెడ్డి, పాపిట్ల సత్యనారాయణ, గుమ్మడి నరసయ్య, బాలరాజు, వీరబాబు, వరగాని మోహన్‌రావు, యామిని ఉపేందర్, వట్టికోట నరేష్, జక్కంపూడి కృష్ణ, పెండ్యాల సుమతీ, కోటి శ్రీనివాసరావు, పి.నాగేశ్వరరావు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

వైరాటౌన్ : సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ అధ్వర్యంలో మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి భవనంపై పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడుతూ దేశంలో అన్ని రకాల ప్రజల హక్కులను మోడీ ప్రభుత్వం హరిస్తుందని అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్, సోమవారం, గండగలపాడు, హనుమాన్ బజార్, బ్రహ్మణపల్లి, లీలా సుందరయ్య నగర్, పల్లిపాడు సెంటర్లలో పారుపల్లి చంద్రశేఖర్ బాబు, గొల్లపూడి ప్రకాశరావు, కిన్నెర మోతి, దేవుళ్ళ మంగ, కొంగర నాగేశ్వరావు, ఏలూరు ప్రభాకర్‌రావు, ఎస్కే జమాల్, దామా వెంకటేశ్వరరావు జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, బొంతు సమత, మచ్చా మణి, మల్లెంపాటి రామారావు, చింతనిప్పు చలపతిరావు, మల్లెంపాటి వీరభద్రరావు, హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుడిమేట్ల మోహన్ రావు, గుమ్మా నర్సింహారావు, రాచబట్టి బత్తిరన్న, బెజవాడ వీరభద్రం, మల్లెంపాటి ప్రసాదరావు, తోట కృష్ణవేణి, ఒర్సు సీతయ్య దేవుళ్ళ కృష్ణ, పారుపల్లి శ్రీనాథ్ బాబు పాల్గొన్నారు.



ప్రజాయుద్ధంలో ఎర్రజెండాదే విజయం

- ఓ పక్క ధనబలం.. మరోపక్క ప్రజాబలం : సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

భువనగిరి పార్లమెంటు పరిధిలో జరుగుతున్న ఎన్నికలలో ఒకపక్క ధన బలంతో వస్తున్న అభ్యర్థులకు.. మరోపక్క ప్రజాబలంతో వస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థికి జరుగుతున్న యుద్ధంలో ప్రజలు ఎర్రజెండానే ఎగరవేస్తారని రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో బుధవారం సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడుతూ.. కాలుష్యం కొరత నుంచి గ్రామాలను కాపాడుకోవాలంటే ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, కో ఆప్షన్ ఎస్.కె మదర్, నాయకులు చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, అంతటి అశోక్, రత్నం శ్రీకాంత్, సిద్ధగోని శ్రీకాంత్, గుడ్డేటి నరసింహ, మీసాల లింగయ్య కడగంచి రాజేష్, నందగిరి వెంకటేష్, నక్క లింగస్వామి, చీరక అలివేలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి ఇంద్రకరణ్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ గూటికి చేరారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా లేఖ ఇచ్చిన ఆయన...హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయనకు దీపాదాస్ మున్షీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.సీఎం రేవంత్ సమక్షంలో వనస్థలిపురం బీజేపీ కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. డాక్టర్ వెన్నెల అశోక్, సంచార జాతుల కులాలకు చెందిన ముఖ్యనాయకులు కూడా చేరారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, సంగిశెట్టి జగదీశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగంలో 70 కోట్ల మంది

- కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ



దిస్పూర్ : మోడీ సర్కార్ ప్రజా సమస్యల్ని విస్మరించి సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తోందని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ విమర్శించారు. అసోంలోని దుబ్రిలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రియాంక మాట్లాడుతూ.. 'కాషాయ పాలకులు ప్రజల ఇబ్బందులు పట్టించుకోరు. ఈరోజు దేశంలో నిరుద్యోగం అత్యధికంగా ఉంది. యువత ఉద్యోగాలు లేక తీవ్రంగా సతమతమవుతోంది' అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో 70 కోట్ల మంది నిరుద్యోగంతో బాధపడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేని మోడీ సర్కార్ సమాజంలో విభజన చిచ్చు రేపుతోంది. ఈ ఎన్నికల్లో 'ఇండియా' అధికారంలోకి వస్తే యువతకు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.

కార్మికుల రక్తంతో తడిసిందే ఎర్రజెండా

బీజేపీ గెలిస్తే లేబర్ కోడ్‌లు అమలు.. కార్మిక వర్గానికి బానిసత్వమే

- కార్పొరేట్ అనుకూల మతోన్మాద బీజేపీని ఓడిద్దాం
- రాజ్యాంగ రక్షణకు ఇండియా కూటమిని బలపరుద్దాం
- బీజేపీ ఒక్క సీటూ గెలవకుండా చూసే బాధ్యత రేవంత్‌రెడ్డిదే : సంగారెడ్డి మేడే సభలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కార్పొరేట్ అనుకూల విధానాలతో, మతోన్మాద పోకడలతో దేశాన్ని సర్వనాశనం చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ రక్షణ కోసం ఇండియా కూటమిని బలపర్చాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో వేలాది మంది కార్మికులు ఎర్రచొక్కాలు ధరించి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన బహిరంగ సభకు చుక్కరాములు హాజరై మాట్లాడారు. పోరాటాల త్యాగ ఫలితమే 8 గంటల పని విధానం అమల్లోకి వచ్చిందన్నారు. లక్షలాది మంది కార్మికులు శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాడి చిందించిన రక్తంలో తడిసిందే ఎర్రజెండా అని తెలిపారు. 1917లో రష్యాలో సోషలిజం వచ్చాకే 8 గంటల పని విధానం ప్రపంచ వ్యాప్తంగా అమల్లోకి వచ్చిందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలో 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 29 రకాల కార్మిక చట్టాల్ని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు అమలు చేయాలని చూశారన్నారు. కార్మికవర్గం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాడిన ఫలితంగా లేబర్‌కోడ్‌ల అమలు నిలిచిపోయిందన్నారు. మళ్లీ బీజేపీ గెలిస్తే ఆ నాలుగు లేబర్ కోడ్‌లు అమలు చేస్తారని, అదే జరిగితే కార్మిక లోకం బానిసత్వంలోకి నెట్టబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు పెంచాలని కార్మికులు పోరాడుతుంటే ప్రధాని మోడీ మాత్రం రోజుకు రూ.178తో బతకాలంటూ చెబుతున్నారంటే ఆయన శ్రమకు ఇస్తున్న విలువ ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. దేశమంటే ఆ నలుగురుగా మారిందన్నారు. మోడీ, అమిత్‌షా అమ్మేవాళ్లుగా.. అదానీ, అంబానీ కొనేవాళ్లుగా మారారని చెప్పారు. దేశంలో 44 కోట్ల మంది కార్మికులుండగా కేవలం 7 శాతం మందే యూనియన్లు పెట్టుకుని హక్కులు పొందుతున్నారన్నారు. మిగతా వాళ్లంతా అసంఘటితంగా దుర్భర జీవితాల్లో మగ్గుతున్నారని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చిందని, పదేండ్ల కాలంలో 20 కోట్ల ఉద్యోగాల్ని ఇచ్చారా.. అని ప్రశ్నించారు. ఒకే దేశం, ఒకే ఎన్నికలంటూ మోడీ రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని తెలిపారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి మత ప్రాతిపదికన మనుధర్మ శాస్త్రాన్ని తెచ్చిపెట్టి సమాజాన్ని మళ్లీ బానిసత్వంలోకి నెట్టేందుకు మోడీత్రయం ప్రయత్నిస్తుందన్నారు. ప్రజా స్వామ్యం, లౌకిక విధానం, ఫెడరల్ స్ఫూర్తిని కాపాడుకునేందుకు పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిని బలపర్చాల్సిన అవసరం కార్మికవర్గానికి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఒక్క సీటు కూడా గెలవకుండా చూడాల్సిన బాధ్యత సీఎం రేవంత్‌రెడ్డిపై ఉందన్నారు. సభకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.బాగారెడ్డి అధ్యక్షత వహించగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, వివిధ యూనియన్ల నాయకులు ప్రసన్నరావు, రాందాస్, రమేష్, ప్రవీణ్, బాల్‌రాజ్, లక్ష్మీకాంత్ గౌడ్, జరీనా, సువర్ణ, శోభ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వామ్మో

- గూడపూర్‌లో 46.6 డిగ్రీల ఉష్ణోగ్రత
- ఈ ఏడాది ఇదే అత్యధికం
- మే మొదటి వారంలోనే 47కు చేరువలో
- సాధారణం కంటే ఎక్కువ నమోదయ్యే అవకాశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రోహిణికార్తెకు 24 రోజుల ముందు నుంచే రోకళ్లు పగిలేలా ఎండలు కొడుతున్నాయి. ఉదయం ఎనిమిది గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని మొదలుపెట్టి మధ్యాహ్నానానికి తన చండప్రచండాన్ని చూపుతున్నాడు. గతంలో ఎన్నడూ లేని విధంగా మే నెల తొలిరోజే రికార్డు స్థాయిలో నల్లగొండ జిల్లా గూడపూర్‌లో అత్యధికంగా 46.6 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. గతేడాది మే 27న 46.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. రాష్ట్రంలో మే నెలలో చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని ఐఎమ్‌డీ హెచ్చరించింది. కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువ నమోదయ్యే సూచనలున్నాయి. వారం పాటు వడగాల్పులు తీవ్ర స్థాయిలో వీచే అవకాశముందని హెచ్చరించింది. 15 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్లగొండ, సూర్యాపేట, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, మహబూబ్‌నగర్, ములుగు, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసింది. ఆ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశముందని హెచ్చరించింది.

గూడపూర్ (నల్లగొండ)	46.6 డిగ్రీలు
చండూర్(నల్లగొండ)	46.5 డిగ్రీలు
ములుగు	46.5 డిగ్రీలు
భద్రాచలం(భద్రాద్రి కొత్తగూడెం)	46.5 డిగ్రీలు
మునగాల(సూర్యాపేట)	46.5 డిగ్రీలు
వైరా(ఖమ్మం)	46.5 డిగ్రీలు
ముత్తారం(పెద్దపల్లి)	46.4 డిగ్రీలు
తిమ్మాపూర్(నల్లగొండ)	46.4 డిగ్రీలు
ఖానాపూర్‌పీఎస్(ఖమ్మం)	46.4 డిగ్రీలు
వెల్గటూరు(జగిత్యాల)	46.4 డిగ్రీలు

చేవెళ్లలో ఖరీదైన ఎన్నికలు

- ఓట్ల కొనుగోలుకు ఆఫర్లు
- స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులే టార్గెట్
- ఓట్లు వేయించేవారితో బేరసారాలు
- ఎంత ఖర్చయినా పర్వాలేదు.. మద్దతు మాకే ఇవ్వాలి
- క్షేత్రస్థాయిలో అభ్యర్థుల అభ్యర్థన

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి



పార్లమెంట్ ఎన్నికల్లో గట్టెక్కేందుకు ఎంపీ అభ్యర్థులు పడుతున్న తిప్పలు అంతాఇంతా కాదు.. ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి ఎలాంటి అవతారమైన ఎత్తుతున్న పరిస్థితి. పార్టీలు ఏవైనా.. వాటి సిద్ధాంతాలు ఏమైనప్పటికీ.. అభ్యర్థులు మాత్రం తమ గెలుపే లక్ష్యంగా ఎన్నికల వ్యూహాలు రచిస్తున్నారు. ఓటు బ్యాంక్‌ను పెంచుకునేందుకు సర్వప్రయత్నాలు చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులను టార్గెట్ చేసుకుని వారికి తాయిలాలతో ఎర వేస్తున్నారు. ఎంత ఖర్చయినా పర్వాలేదు.. మీ మద్దతు తమకే ఇవ్వాలంటూ క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులను కొనుగోలు చేస్తున్న పరిస్థితి. ఒక పార్టీ ఒకరేటు మాట్లాడితే.. మరో పార్టీ, నాయకుడు మరో రేటు ఆఫర్ ఇచ్చి ఓటర్లను ముందస్తుగా ఆకర్షిస్తున్న పరిస్థితి. ఈసారి ఎన్నికలు అల్యంల ఖరీదు అయ్యాయి. అందులో చేవెళ్ల పార్లమెంటులో ఎన్నికల ఖర్చు భారీగా ఉండే అవకాశం లేకపోలేదని విశ్లేషకులు అంటున్నారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల పార్లమెంట్ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ దాఖలులో ఎంపీ అభ్యర్థులు తమ ఆస్తుల వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలో అత్యంత ధనిక అభ్యర్థుల జాబితాలో మొదటి స్థానంలో చేవెళ్ల పార్లమెంట్‌లో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు నిలిచారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రూ. 4వేల కోట్ల ఆదాయ వివరాలు వెల్లడించగా.. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి రూ. 700 కోట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ రూ. 800 కోట్లు విలువగల ఆదాయ వివరాలు వెల్లడించారు. దాంతో రాష్ట్రంలో అత్యంత ధనవంతుల జాబితాలో చేవెళ్ల పార్లమెంట్ ప్రధాన పార్టీల అభ్యర్థులు నిలిచారు. కాగా, ఇక్కడ ఎన్నికలు ఆయా పార్టీ బలబలాలు పక్కనపెట్టి.. ధన బలం చుట్టూ తిరుగుతున్నాయి. డబ్బులు ఎవరు ఎక్కువ ఖర్చుపెట్టగలరు.. ఎవరు ఎక్కువ మొత్తంలో లీడర్లను కొనుగోలు చేస్తే వారిదే ఈ ఎన్నికల్లో పైచేయి అన్న చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. దీనిని గమనించిన అభ్యర్థులు పోటాపోటీనా ఎక్కడికక్కడ ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి ఆఫర్లు ప్రకటిస్తున్నారని తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల ముందు ఒక పార్టీలో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు ఎంతోమంది.. ఎన్నికల సమయంలో మరో పార్టీలోకి మారి కండువాలు మార్చారు. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో గతంలో కండువాలు మార్చినవారు వాటిని తొలగించి కొత్త కండువాలు వేసుకుంటున్నారు.

స్థానిక సంస్థల ప్రతినిధులే టార్గెట్..

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఓటర్లను ప్రభావితం చేయగలిగే స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను టార్గెట్‌గా చేసుకుని వారిని మచ్చిక చేసుకోవడానికి అభ్యర్థులు సర్వ ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానికంగా ప్రజా ప్రతినిధులు ఏ పార్టీలో ఉన్నప్పటికీ.. తమకు ప్రస్తుతం పార్టీలు ముఖ్యం కాదు ఓట్లే ముఖ్యంగా భావిస్తున్న అభ్యర్థులు ఎవరు ఎక్కువ ఓటర్లను ప్రభావితం చేయగలరో వారి సర్వే రిపోర్టు ప్రకారం నేరుగా వారి దగ్గరికి తమ అనుయాయులను పంపి బేరసారాలు చేస్తున్న పరిస్థితి నెలకొంది.

ఎంత ఖర్చయిన పర్వాలేదు మద్దతు తమకే ఇవ్వాలి

పోలింగ్ సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఆయా పార్టీల అభ్యర్థుల టీమ్‌లు క్షేత్రస్థాయిలో ఓటర్లను మచ్చిక చేసుకునే ప్రక్రియను మొదలు పెట్టాయి. కులాలు, సొసైటీలు, మత పెద్దలతో మంతనాలు జరుపుతూ డబ్బులు ఎన్ని అయినా పర్వాలేదు ఈ సారి మద్దతు మాకే ఇవ్వాలని బేరసారాలు చేస్తున్నాయి. దాంతో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలు డబ్బులు చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉంది. డబ్బుల ప్రభావం ఈ ఎన్నికల్లో ఏ మేరకు పనిచేస్తుందో చూడాలి మరి.

కార్మిక, కర్షక ఐక్య ఉద్యమాలు ఉధృతం చేద్దాం

- కనీస మద్దతు ధరల చట్టం కోసం దేశవ్యాప్త ఉద్యమాలు : వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్

నవతెలంగాణ - ముషీరాబాద్



కార్మిక, కర్షక చట్టాలను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని సాగనంపే వరకు వ్యవసాయ, కార్మిక, రైతాంగ ఉద్యమాలను దేశవ్యాప్తంగా ఉధృతం చేస్తామని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర కార్యాలయంలో మే డే సందర్భంగా బుధవారం పతాకావిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా బి.వెంకట్ మాట్లాడుతూ.. కనీస మద్దతు ధరల చట్టాన్ని తీసుకొస్తానని మోడీ హామీ ఇచ్చి మోసం చేశారని తెలిపారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల అమలుకు ఎలాంటి చర్యలూ చేపట్టలేదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధుల కోత విధించారని.. చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని అన్నారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాలను సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఐక్యంగా నిర్వహిస్తోందని తెలిపారు. కనీస మద్దతు ధరల చట్టాన్ని సాధించడానికి దేశవ్యాప్త ఉద్యమాలను కొనసాగిస్తామన్నారు.

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ మాట్లాడుతూ.. మోడీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగంలో కల్పించిన ప్రజాతంత్ర హక్కులను, చట్టాలను ఎత్తివేసే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రిజర్వేషన్లను ఎత్తేస్తామని బీజేపీ నేతలు రెచ్చగొట్టే చర్యలకు పూనుకుంటున్నారని తెలిపారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా.. పంటలను కొనకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు పెరగకపోవడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. కార్పొరేట్ అనుకూల మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు మే డే స్ఫూర్తితో సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి, అరిబండి ప్రసాద్ రావు, నాయకులు టి.కిషోర్, ఆర్.రాహుల్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, బొప్పని పద్మ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ .ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జూన్ 9న ఆఫ్‌లైన్‌లో గ్రూప్స్-1 ప్రిలిమ్స్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమినరీ రాతపరీక్ష జూన్ తొమ్మిదిన ఆఫ్‌లైన్ విధానంలో జరగనుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఓఎంఆర్ విధానంలో రాతపరీక్ష ఉంటుందని, అభ్యర్థులు దీన్ని గమనించాలని కోరారు. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 19న గ్రూప్-1 నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-1కు 4.03 లక్షల దరఖాస్తులొచ్చాయి. గ్రూప్-1 ప్రిలిమినరీ రాతపరీక్షను జూన్ తొమ్మిదిన, మెయిన్స్ రాతపరీక్షను అక్టోబర్ 21న నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది.

వడదెబ్బతో చనిపోలేదు

- ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆర్.వీ.కర్ణన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వడదెబ్బతో ముగ్గురి మతి శీర్షికన నవతెలంగాణ బుధవారం ప్రచురించిన వార్తకు వైద్యారోగ్యశాఖ స్పందించింది. ఈ మేరకు బుధవారం ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, నేషనల్ హెల్త్ మిషన్ ఎండీ ఆర్.వీ.కర్ణన్ రిజాయిండర్ పంపించారు. అంబాల ఐలమ్మ (63 ఏండ్లు, కరీంనగర్ జిల్లా), కడావత్ హిరి (65 ఏండ్లు, కామారెడ్డి) లు మయోకార్డియల్ ఇన్ఫ్రాక్షన్‌తో మరణించినట్టు తెలిపారు.

సీఎం రేవంత్‌పై ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ ఈసీకి ఫిర్యాదు చేసింది. ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ తదితరులు బుధవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం హాస్టల్ చీఫ్ వార్డెన్ సర్క్యులర్‌ను ఫోర్జరీ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారని ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఎం రేవంత్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు ఈసీకి విజ్ఞప్తి చేశారు

మచ్చ లేని మనిషి మన వెంకట్రామిరెడ్డి

- మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రచారం



నవ తెలంగాణ-సిద్దిపేట

మచ్చ లేని మనిషి వెంకట్రామిరెడ్డి అని, ఇలాంటి మంచి మనసున్న వారిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలో హరీశ్ రావు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కలిసి మార్నింగ్ వాక్ చేస్తూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. వెంకట్రామిరెడ్డికి అడుగడుగున ప్రజలు నీరాజనం పలుకుతున్నారన్నారు.బీజేపీ,బీఆర్ఎస్‌పై గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని,గతంలో దుబ్బాక నుంచి ఫేక్ వీడియోలు చేసి ప్రజలను తప్పుదారి పట్టించారని గుర్తు చేశారు.అందరూ ఆస్తులు సంపాదించు కోవాలనుకుంటే అతను ఆస్తి పంచి పెట్టేలా ట్రస్టు ఏర్పాటుచేసి ప్రజలను ఆదుకోవడానికి కృషి చేస్తున్నారని అన్నారు.బీజేపీ చేసే అబద్ధాలు, గ్లోబల్ వీడియోలు నమ్మి ప్రజలు మోస పోవద్దన్నారు. కేసీఆర్ కోరిక మేరకు వెంకట్రామిరెడ్డి పోటీకి నిలిచారని, కేవలం ప్రజలకు సేవ చేయడానికే వచ్చారని అన్నారు. అంతకు ముందు కోమటి చెరువు, గోకుల్ చాయ్ టీ పాయింట్ వద్ద, ఇతర వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎల్‌లో నేడు
హైదరాబాద్ X రాజస్తాన్
వేదిక : ఉప్పల్ , రా၊ 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..



ఆటలు

ఆదుకున్న రుతురాజ్

- మెరిసిన చాహర్, బరార్
- చెన్నై సూపర్‌కింగ్స్ 162/7



నవతెలంగాణ-చెన్నై

రుతురాజ్ గైక్వాడ్ (62, 48 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. పంజాబ్ కింగ్స్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేసి బ్యాటర్లను కట్టడి చేసిన వేళ రుతురాజ్ గైక్వాడ్ బాధ్యతాయుత ఇన్నింగ్స్‌తో రాణించాడు. అజింక్య రహానె (29, 24 బంతుల్లో 5 ఫోర్లు), సమీర్ రిజ్వీ (21, 23 బంతుల్లో 1 ఫోర్) సహా ఎం.ఎస్ ధోని (14, 11 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్)రాణించారు. చెపాక్‌లో పంజాబ్ కింగ్స్‌పై తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 162 పరుగులు చేసింది. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో హర్‌ప్రీత్ బరార్ (2/17), రాహుల్ చాహర్ (2/16) రెండేసి వికెట్లతో మెరిశారు.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన సూపర్‌కింగ్స్‌కు ఓపెనర్లు మంచి ఆరంభమే అందించారు. పంజాబ్ బౌలర్లు క్రమశిక్షణతో బంతులేయగా రన్‌రేట్ సాధారణంగా ఉన్నప్పటికీ ఓపెనర్లు 64 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. భారీ షాట్లు ఆడేందుకు ఇబ్బంది పడిన రహానె నిష్క్రమణతో సూపర్‌కింగ్స్ పతనం మొదలైంది. శివం దూబె (0), రవీంద్ర జడేజా (2) స్వల్ప వ్యవధిలో అవుట్ కావటంతో సూపర్‌కింగ్స్ రన్‌రేట్ పడిపోయింది. సమీర్ రిజ్వీ (21) నెమ్మదిగా ఆడగా..మోయిన్ అలీ (15) దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. చివర్లో ఎం.ఎస్ ధోని (14) ఓ ఫోర్, సిక్సర్‌తో సూపర్‌కింగ్స్‌కు మెరుగైన స్కోరు అందించాడు. పంజాబ్ బౌలర్లు ఎక్స్‌ట్రాల రూపంలో 18 పరుగులు సమర్పించుకోవటం సైతం చెన్నైకి కలిసొచ్చింది.

రాయల్స్‌తో రైజర్స్ ఢీ

రసవత్తర పోరుకు ఉప్పల్ సిద్ధం



హైదరాబాద్ : ఐపీఎల్ 17వ సీజన్‌లో అత్యుత్తమ బ్యాటింగ్ లైనప్‌తో అత్యుత్తమ బౌలింగ్ లైనప్ తలపడేందుకు రంగం సిద్ధమైంది. పదునైన పేస్‌తో రాజస్థాన్ రాయల్స్ ఇప్పటికే ప్లే ఆఫ్స్‌లో స్థానం ఖాయం చేసుకోగా.. రికార్డు స్కోర్లతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ రేసులో ముందంజలో కొనసాగుతుంది. గత రెండు మ్యాచుల్లో ఛేదనలో చతికిల పడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నేడు విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డి కీలకం కాగా.. ట్రావిశ్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్‌పై విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. సంజు శాంసన్ సారథ్యంలో రాజస్థాన్ రాయల్స్ జోరుమీదుంది. జైస్వాల్, బట్లర్, శాంసన్ సహా పరాగ్ మంచి ఫామ్‌లో ఉన్నారు. ట్రెంట్ బౌల్ట్ నేతృత్వంలోని బౌలింగ్ దళం ప్రమాదకరంగా మారింది. రాయల్స్, రైజర్స్ మ్యాచ్‌కు ఉప్పల్‌లో పరుగుల పిచ్ సిద్ధంగా ఉంది.



బోపన్న జోడీ ఓటమి


మాడ్రిడ్ ఓపెన్ టెన్నిస్



మాడ్రిడ్ : టాప్ సీడ్ రోహన్ బోపన్న (భారత్), మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీకి మాడ్రిడ్ ఓపెన్‌లో షాక్ తగిలింది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్లోనే అగ్ర జోడీ పరాజయం పాలైంది. ఒక గంట 17 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో 6-7(4-7), 5-7తో వరుస సెట్లలోనే బోపన్న జోడీ నిరాశపరిచింది. స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్ మెన్స్ సింగిల్స్‌లో టైటిల్ వేటకు దూరమయ్యాడు. చెక్ ఆటగాడు జిరి చేతిలో 5-7, 4-6తో వరుస సెట్లలో ఓటమి పాలైన నాదల్.. స్పానిశ్ టోర్నీలో చివరి మ్యాచ్ ఆడేసి అభిమానులకు భావోద్వేగ వీడ్కోలు పలికాడు.

ఇండోనేషియాదే పైచేయి

1-4తో ఓడిన టీమ్ ఇండియా



చెంగ్డూ (చైనా): థామస్ కప్ ఫైనల్స్‌లో టీమ్ ఇండియా తొలి ఓటమి చవిచూసింది. గ్రూప్-సిలో వరుసగా రెండు మ్యాచుల్లో ఎదురులేని విజయాలు సాధించి క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకున్న భారత్.. గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో ఓటమి పాలైంది. అగ్రజట్టు ఇండోనేషియా చేతిలో 1-4తో నిరాశపరిచింది. తొలి మ్యాచ్‌లో హెచ్.ఎస్ ప్రణయ్ 13-21, 21-12, 21-12తో శుభారంభం అందించినా.. లక్ష్యసేన్, సాత్విక్-చిరాగ్ జోడీ, కపిల, సాయిప్రతీక్ సహా కిదాంబి శ్రీకాంత్ వరుస మ్యాచుల్లో చేతులెత్తేశారు. గ్రూప్-సిలో అగ్రస్థానంతో ఇండోనేషియా, రెండో స్థానంతో భారత్ క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకున్నాయి.

కీరదోసతో అద్భుత ప్రయోజనాలు..!

కీరదోసను సూపర్‌ఫుడ్‌గా పరిగణిస్తారు. దీన్ని తినటంవల్ల వేసవిలో చాలా ఉపశమనం లభిస్తుంది. దీనిని సలాడ్‌గా తినవచ్చు.. చాలా మంది దీనిని రైతాలో చేర్చడానికి ఇష్టపడతారు. దోసకాయలో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ సి, విటమిన్ కె, కార్బోహైడ్రేట్లు, మెగ్నీషియం, పొటాషియం మాంగనీస్ వంటి అనేక పోషకాలున్నాయి. దోసకాయలో 96శాతం నీరు ఉంటుంది, ఇది శరీరంలో డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. హెల్త్‌లైన్ నివేదిక ప్రకారం, దోసకాయలు చాలా శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు మన శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. దోసకాయను తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. దోసకాయ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. దోసకాయను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా మన రోజువారీ నీటి అవసరాల్లో 40శాతం పొంద వచ్చు. ఇది మధుమేహాన్ని నియంత్రించడంలోనూ సహాయ పడుతుంది. మీరు స్థూల కాయంతో బాధపడుతూ, బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న ట్లయితే.. కీరదోసకాయను తప్పని సరిగా తినాలి.



కీరదోసకాయలో చాలా తక్కువ క్యాలరీలు ఉంటాయి. కొవ్వు అస్సలు ఉండదు. అధిక పరిమాణంలో దీనిని తింటే బరువు తగ్గడానికి ఎంతో ఉపయోగపడుతుంది.

కొబ్బరితో కమ్మగా..



కొబ్బరిలో మన శరీరానికి అవసరమైన ఎన్నో పోషకాలున్నాయి. రోజుకో చిన్న ముక్క కొబ్బరి తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణ వ్యవస్థను చురుగ్గా మారుస్తుంది. బరువు తగ్గాలి అనుకునే వారికి కొబ్బరి మంచి ఆప్షన్. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు... విటమిన్ ఏ, బీ, సీతో పాటూ ఇనుము, కాల్షియం కూడా ఇందులో ఉంటాయి. మెదడు ఆరోగ్యానికీ ఇది చాలా అవసరం. పచ్చి కొబ్బరి లేదా, కొబ్బరితో వండిన వంటకాలు తినడం వల్ల శరీరం నీరు కోల్పోకుండా ఉంటుంది. డీహైడ్రేషన్ సమస్య వస్తే శరీరం పట్టుతప్పుతుంది. కొబ్బరి ఎక్కువగా తింటే గుండె జబ్బులు వస్తాయనే అపోహ ఉంది కానీ, అది నిజం కాదని చెబుతున్నారు వైద్యులు. కొబ్బరికి, గుండె జబ్బులకు సంబంధమే లేదంటున్నారు.

కొబ్బరి వడలు

కావలసిన పదార్థాలు

కొబ్బరి కోరు - అర కప్పు, బియ్యం - ఒక కప్పు, బియ్యంపిండి - పావు కప్పు, జీలకర్ర - ఒక టీస్పూను, ఉప్పు - తగినంత, నూనె - సరిపడినంత



తయారీ విధానం : బియ్యాన్ని నాలుగైదు గంటల పాటూ నానబెట్టుకోవాలి, తరువాత మిక్సీలో నానబెట్టిన బియ్యం, జీలకర్ర వేసి మెత్తగా రుబ్బుకోవాలి. అందులోనే బియ్యం పిండి, కొబ్బరి కోరు, ఉప్పు వేసి కలుపుకోవాలి. ఈ పేస్టును ఓ గిన్నెలోకి తీసుకోవాలి. పిండి బూరెల సైజులో చేత్తో గుండ్రంగా చుట్టాలి. ఒక అరిటాకు లేదా, పాలిథిన్ కవర్ పై చేత్తోనే వడల్లా ఒత్తుకోవాలి. మరో పక్క కళాయిలో నూనె వేసి వేడి చేయాలి. నూనె వేడెక్కాక చేత్తో ఒత్తుకున్న వడలను అందులో వేసి వేయించాలి. అవి పూరీల్లా పొంగుతాయి. రుచి కూడా బావుంటుంది. కొంతమంది వీటిలో పంచదార కలుపుకుంటారు.

కొబ్బరితో కార్న్ ఇడ్లీ..

కావలసిన పదార్థాలు :

మొక్కజొన్న నూక - రెండు కప్పులు, కొబ్బరి పాలు - ఒక కప్పు, నూనె - రెండు టేబుల్ స్పూన్లు. ఆవాలు -ఒక టేబుల్ స్పూను, శనగపప్పు - ఒక టీ స్పూను, పల్లీలు - పావు కప్పు, అల్లం తురుము - రెండు టీ స్పూన్లు, పచ్చిమిర్చి -2 (చిన్నగా తరగాలి). ఉప్పు - తగినంత, బేకింగ్ సోడా - ఒక టీ స్పూన్, నెయ్యి - కొద్దిగా.

తయారీ విధానం :

ముందుగా నూనె వేడి చేసుకుని అందులో వేరుశనగలు, శనగపప్పు, ఆవాలు, అల్లం తురుము,



పచ్చిమిర్చి ముక్కలు వేసుకుని చిన్న మంట మీద వేయించుకోవాలి. అందులో మొక్కజొన్న నూక వేసుకుని నిమిషం పాటు గరిటెతో అటూ ఇటూ తిప్పుతూ వేయించుకోవాలి.

ఆ తర్వాత కొబ్బరిపాలు, బేకింగ్ సోడా కలుపుకుని ఇడ్లీ పిండిలా చేసుకోవాలి. అనంతరం ఇడ్లీ ప్లేటుకు నెయ్యి రాసుకుని.. కొద్దికొద్దిగా మిశ్రమం వేసుకుని ఆవిరిపై ఉడికించుకోవాలి. ఇవి బలానికి బలాన్నీ, రుచికి రుచినీ అందిస్తాయి.

కొబ్బరి బొబ్బట్లు

కావలసిన పదార్థాలు :

బెల్లం తరుగు - పావు కిలో, తురిమిన కొబ్బరి - పావు కిలో, శనగపప్పు - పావు కిలో, గోధుమపిండి - 300 గ్రాములు, యాలుకల పొడి - ఒక స్పూను.

తయారీ విధానం : కుక్కర్లో ముందుగా నానబెట్టిన శనగపప్పును వేసి ఆరు నుంచి ఏడు విజిల్స్ వరకు ఉడికించాలి. అప్పుడు పప్పు బాగా మెత్తగా ఉడుకుతుంది. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి నెయ్యి వేయాలి. ఆ నెయ్యిలో బెల్లం తరుగు, కొబ్బరి తురుమును వేసి బాగా కలపాలి. చిన్న మంట మీద పెడితే ఇవి మాడకుండా ఉంటాయి. అందులో యాలకుల పొడిని చల్లి బాగా కలుపుకోవాలి. ముందుగా ఉడికించుకున్న శనగపప్పును నీరు లేకుండా వడగట్టుకొని వేసుకోవాలి. ఈ మొత్తం మిశ్రమాన్ని బాగా కలపాలి. గట్టిగా అయిన తర్వాత స్టవ్ ఆఫ్ చేయాలి. ఇప్పుడు గోధుమ పిండిలో కాస్త నూనె లేదా నెయ్యి వేసి చపాతీ పిండిలా కలుపుకోవాలి. పిండి మృదువుగా కలుపుకున్నాక చిన్న ముద్దను తీసుకొని పూరీలాగా ఒత్తుకోవాలి. అందులో శనగగపిండి, కొబ్బరి తురుము మిశ్రమాన్ని పెట్టుకొని దాన్ని పూరీలా మడత పెట్టుకొని తిరిగి ఒత్తుకోవాలి. స్టవ్ మీద పెనం పెట్టి నెయ్యి వేయాలి. దానిపై ఒత్తుకున్న బొబ్బట్లు వేసుకొని రెండు వైపులా కాల్చుకోవాలి. ఇది చాలా టేస్టీగా ఉంటుంది.

కొబ్బరితో దోసె..

కావలసిన పదార్థాలు :

బియ్యం - రెండు కప్పులు, తురిమిన కొబ్బరి - అర కప్పు, చక్కెర - రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు తగినంత.



తయారీ విధానం :

బియ్యాన్ని రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే నీళ్లను వడకట్టి.. బియ్యం, కొబ్బరి తురుము వేసి మెత్తగా రుబ్బుకోవాలి. తరువాత పిండిని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. పంచదార, ఉప్పువేసి కలపాలి. తరువాత వాటిని దోసెల మాదిరిగా నూనె వేసి, కొద్దిగా మందంగా వేసుకోవాలి. ఇవి చాలా రుచిగా ఉంటాయి.

కొబ్బరి పాలతో 'ఫిష్' కర్రీ...

కావలసిన పదార్థాలు : చేపముక్కలు - 8, ఉల్లిగడ్డ పేస్ట్ - 4 స్పూన్లు, అల్లం వెల్లుల్లి పేస్ట్-2 స్పూన్లు, పచ్చిమిర్చి పేస్ట్- 2 స్పూన్లు, జీలకర్ర పొడి- 4 స్పూన్లు, కారం - 2 స్పూన్లు, పసుపు పొడి- 2 స్పూన్లు, గరం మసాలా పొడి- టీ స్పూన్, జీలకర్ర- ఒక స్పూను, కొబ్బరి పాలు- రెండు కప్పులు, నూనె- 4 స్పూన్లు, ఉప్పు- సరిపడా.

తయారు చేసే విధానం:


మొదటగా చేప ముక్కలకు కొద్దిగా పసుపు, ఉప్పు పట్టించి అరగంట పక్కన పెట్టుకోవాలి.



అరగంట తర్వాత చేప ముక్కలను నూనెలో వేసి దోరగా వేయించుకోవాలి. ఫ్రై చేసిన తర్వాత... వాటిని మరో ప్లేట్‌లోకి తీసుకుని పక్కన పెట్టుకోవాలి. అదే పాత్రలో... మరికొంచెం.. నూనె వేసి కాగిన తర్వాత... జీలకర్ర, బిర్యానీ ఆకు వేసి కొద్దిగా ఫ్రై చేసుకోవాలి. తర్వాత అందులో ఉల్లిగడ్డ పేస్ట్ కూడా వేసి బ్రౌన్ కలర్ వచ్చే వరకూ ఫ్రై చేసుకోవాలి. తర్వాత అందులోనే జీలకర్ర పొడి, కారం, వేసి కాసేపు వేయించాలి. కొద్దిసేపటి తర్వాత కొబ్బరి పాలను తీసుకొని... ఆ మిశ్రమంలో పోస్తూ... కలుపుకోవాలి.

ఇప్పుడు అందులో చేప ముక్కలు వేసి... చిన్నగా కలపాలి... తగినంత ఉప్పువేసి... చేపముక్కలు పూర్తిగా ఉడికే వరకూ సన్నని మంట మీద ఉడికించుకోవాలి. చివ రిగా అందులో గరం మసాలా పొడి వేసి, కొత్తిమీర వేసి స్టౌ ఆఫ్ చేయాలి. 10 నిమిషాలు అలాగే ఉంచి... స్టౌ మీద నుంచి దించుకోవాలి. ఇక మీకు... కొబ్బరి పాలతో 'ఫిష్' కర్రీ రెడీ అయినట్లే. అన్నంతో తింటే చాలా రుచిగా ఉంటుంది.

గుమ్మడి గింజలతో..



గుమ్మడి గింజలు. ఈ గింజలు తినడం వలన కలిగే ఆరోగ్య ఫలితాలు తెలిస్తే వాటిని తప్పకుండా ఆహారంలో భాగం చేసుకుంటాం. గుమ్మడిలో న్యూట్రీషియన్స్, విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇంకా ఇవి తీసుకుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.

- శరీరంలో చెడు కొవ్వు పేరుకోకుండా కాపాడుకోవాలంటే గుమ్మడి గింజలు తినడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.
- గుమ్మడి గింజలు క్యాన్సర్ నివారిణిగా పనిచేస్తాయని నిపుణులు చెపుతున్నారు. ప్రొస్టేట్ గ్రంథుల వాపును తగ్గించడానికి వైద్య పరంగా గుమ్మడి కాయ సరిపోతుంది. గుమ్మడి తీసుకోవడం వలన చక్కెర వ్యాధిగ్రస్తులకు మేలు జరుగుతుంది. రక్తంలోని గ్లూకోజ్‌ను బాగా తగ్గిస్తుంది.
- గుమ్మడి గింజల నుంచి తీసిన నూనెను ఉపయోగించడం వలన అధిక రక్తపోటు అదుపులో ఉంటుంది. గుమ్మడి గింజల్లో వివిధ రకాల నొప్పులను నివారించగలిగే యాంటీఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. అయితే రక్తం పలుచగా వుండేవారు గుమ్మడి గింజలకు దూరంగా వుండాలి.

మోడీ సర్కార్ కార్మిక వ్యతిరేకి

సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్

- సీపీఐ(ఎం) కార్యాలయంలో ఘనంగా మేడే



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మిక వ్యతిరేకి అని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్‌కరత్ విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని (మేడే) పురస్కరించుకుని సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయం (ఏకేజీ భవన్)లో బుధవారం ఘనంగా మేడేను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌కరత్ ఎర్ర జెండాను ఆవిష్కరించారు. పదేండ్లుగా అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని, దానికి ప్రత్యామ్నాయంగా సీపీఐ(ఎం) ముందుకు సాగుతోందని అన్నారు. మోడీ ప్రభుత్వం కార్మికులను కొట్టి, కార్పొరేట్లకు దోచిపెడుతోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బీజేపీ పాలకుల దమనకాండపై ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్ అభ్యర్థించారు. మోడీ ప్రభుత్వం కార్మికుల పొట్టకొడుతూ వారి హక్కులను కాలరాస్తోందని దుయ్యబట్టారు. కార్మికులకు మేలు చేయని కాషాయ ప్రభుత్వం పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతోందని అన్నారు. పదేండ్ల తన పాలన కేవలం ట్రైలర్ మాత్రమేనని పూర్తి సినిమా ముందుందని ప్రధాని మోడీ చెబుతున్నారని మండిపడ్డారు. తమ హక్కులను పూర్తిగా కాలరాసిన పాలన ట్రైలర్ అయితే ఇక రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో తలుచుకుంటేనే భయం వేస్తోందని వ్యవసాయ కార్మికులు చెబుతున్నారని ఆమె పేర్కొన్నారు. మోడీ పాలన అన్ని రంగాల్లో విఫలమైందని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో సుభాషిణి అలీ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ కార్యాలయంలో మేడే

సీఐటీయూ కేంద్ర కార్యాలయం (బీటీఆర్ భవన్)లో మేడే ఘనంగా జరిగింది. సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు జెఎస్ మజుందార్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. కార్మికులు పోరాడి త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో కార్మిక కోడ్‌లను తెచ్చిందని దుయ్యబట్టారు. దీనివల్ల కార్మికుల హక్కులు నిర్వీర్యం చేస్తున్నారని, కార్మికుల సామాజిక భద్రత ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షుడు ఎం. సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

నన్నే బెదిరిస్తారా?

(మొదటిపేజి తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని జగిత్యాల జిల్లా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. విపక్షాలపై ఈడీ, సీబీఐ సంస్థలతో అక్రమ కేసులు బనాయిస్తూ భయపెట్టి ఎంత కాలం బతుకుతారని, కానీ ఇక్కడ భయపడేందుకు ఎవరూ సిద్ధంగా లేరని అన్నారు. బెదిరించి పెత్తనం చెలాయించాలంటే నిజాం నవాబుకు పట్టిన గతే మోడీ, షాలకు పడుతుందని అన్నారు. తనపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన కేసీఆర్‌నే ఓడించామని, ఆ పార్టీని బొందపెడుతున్నామని చెప్పారు. ఢిల్లీలో బీజేపీకి ఈడీ, సీబీఐలాంటి సంస్థలు ఉండవచ్చుగానీ, తనకు నాలుగున్నర కోట్ల మంది తెలంగాణ ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు. బీసీ గణనను ఎందుకు అడ్డుకుంటున్నారో అమిత్‌షా చెప్పాలని, బీసీల రిజర్వేషన్లు ఎందుకు పెంచడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

400 సీట్లు గెలిచి రాజ్యాంగాన్ని, ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఈ పదేండ్లలో మోడీ హయాంలో దళిత, గిరిజన, బలహీనవర్గాలకు ఎలాంటి న్యాయమూ జరగలేదని, దేశ సంపదంతా అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ జనగణన చేసి వెనుకబడిన సామాజిక తరగతులకు న్యాయం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ కల్పించిన రిజర్వేషన్లతోనే చాలా మంది దళిత, గిరిజనులు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా కొంత నిలదొక్కుకున్నారని చెప్పారు. అలాంటిది.. రిజర్వేషన్లు ఎత్తివేసే బీజేపీ రహస్య ఎజెండాపై తాను మాట్లాడినందుకే కేసు పెట్టారని అన్నారు. తాను మాట్లాడింది తప్పయితే ఈ రాష్ట్రంలోని బీజేపీ నాయకులు ఎందుకు ఫిర్యాదు చేయలేదో చెప్పాలన్నారు. నిజామాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, భవిష్యత్‌లో ఆయన కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి అవుతారని అన్నారు. సభలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, బోధన్ ఎమ్మెల్యే నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి సుదర్శన్, ధర్మపురి, వేములవాడ ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఆ ట్విట్టర్ ఖాతా నాది కాదు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ కాంగ్రెస్ అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్)ఖాతా (ఐఎన్ సీ తెలంగాణ)ను తాను నిర్వహించడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పోలీసులకు స్పష్టత ఇచ్చారు. తెలంగాణ సీఎంఓ, తన వ్యక్తిగత ఖాతాలు మాత్రమే వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సీఎం తరపు అడ్వొకేట్ సౌమ్య గుప్తా బుధవారం ఢిల్లీ స్పెషల్ టీం పోలీసులకు వివరణ ఇచ్చారు. అనంతరం స్పెషల్ సెల్ ఎదురుగా ఆమె మీడియాతో మాట్లాడారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఫేక్ వీడియోను తెలంగాణ కాంగ్రెస్ ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా సర్క్యులేట్ చేశారని సీఆర్పీసీ 91 కింద నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఫేక్ వీడియోను షేర్ చేసిన డివైజ్ (ఫోన్, ల్యాప్‌ట్యాప్, ట్యాబ్) ఇవ్వాలని కోరినట్లు అందులో పేర్కొన్నార న్నారు. ఈ అంశంపై సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి తరపున రిప్లై ఫైల్ చేసినట్లు సౌమ్య గుప్తా వివరించారు. 'ఐఎన్ సీ తెలంగాణ ట్విట్టర్ ఖాతాకు నేను ఓనర్ కాదు. ఆ ఖాతా నేను నిర్వహించడం లేదు. నేను కేవలం సీఎంఓ తెలంగాణ, నా వ్యక్తిగత ఖాతా... ఈ రెండింటిని మాత్రమే వాడుతున్నా. అందువల్ల కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఫేక్ వీడియో షేర్ చేయడం పై నాకు సంబంధం లేదు' అని రేవంత్ రెడ్డి పంపిన రిప్లై కాపీని పోలీసులకు అందించినట్లు సౌమ్య గుప్తా తెలిపారు. ఈ రిప్లై పై పోలీసులు ఏ విధంగా స్పందిస్తారనేది వారినే అడగాలని స్పష్టం చేశారు.

కాగా, రిజర్వేషన్ల పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఫేక్ వీడియో వ్యవహారంలో సీఆర్పీసీ 91/160 ప్రకారం గత నెల 29 న సీఎం రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ రాష్ట్ర నేతలకు ఢిల్లీ పోలీసులు



నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసు విషయంలో మే 1(బుధవారం), ఉదయం 10:30 లకు ఢిల్లీలోని ద్వారక సెక్టార్ 16 సీ లోని స్పెషల్ సెల్ ముందు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. అలాగే అమిత్ షా వీడియో ను షేర్ చేసిన ట్విట్టర్ హ్యాండిల్, ఆ ఖాతాను ఆపరేట్ చేసిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, ఇతర సమాచారంతో రావాలని మెన్షన్ చేసింది. అయితే... ఈ నోటీసులకు సీఎం తన న్యాయవాది సౌమ్య గుప్తా ద్వారా సమాధానం పంపారు.

ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

(మొదటిపేజి తరువాయి)

వయసున్న యువ ఓటర్లు 9,02,960 మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు 46 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయిందనీ, మిగతా వారికి రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,809 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. అత్యధికంగా మల్కాజిగిరిలో 3,226, అత్యల్పంగా మహబూబాబాద్‌లో 1,689 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు రాష్ట్ర పోలీసులతో పాటు 155 కంపెనీల కేంద్ర బలగాలను ఉపయోగిస్తున్నట్టు వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. సాధారణ పరిశీలకులు, పోలీస్ అబ్జర్వర్స్, వ్యయ పరిశీలకులు ఎన్నికల నిర్వహణలో చురుగ్గా పాల్గొంటారని వెల్లడించారు. పోలీసులు, ఇతరులతో కలిపి మొత్తం 2.94 లక్షల మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఒక్క ఈవీఎం మిషన్‌లో నోటాతో కలిపి 16 గుర్తులు మాత్రమే వస్తాయని తెలిపారు. ఈ క్రమంలో ఏడు నియోజక వర్గాల్లో 3, తొమ్మిది నియోజకవర్గాల్లో రెండేసి చొప్పున ఈవీఎంలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఆదిలాబాద్ స్థానంలో 12 మంది బరిలో ఉన్నందున అక్కడ ఒక్క ఈవీఎం సరిపోతుందని తెలిపారు. ఈ సారి అభ్యర్థుల సంఖ్య భారీగా ఉండటంతో 1.5 లక్షల ఈవీఎంలు ఉపయోగిస్తున్నామని వివరించారు. మూడు కేటగిరీల వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను కల్పించామని తెలిపారు. వయసు రీత్యా 80 ఏండ్ల పైబడిన వారు 10,662, పీడబ్ల్యూడీ కేటగిరిలో 11,032 మంది, అత్యవసర సర్వీసులకు చెందిన 1884 మందికి ఇప్పటి వరకు ఓటు హక్కు కల్పించినట్టు తెలిపారు. ఈ నెల 3 నుంచి 6 వరకు 880 ఎన్నికల బృందాలు హెూమ్ ఓటింగ్ కోసం పర్యటిస్తాయని తెలిపారు. హెూమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న వారు ఆయా తేదీల్లో నిర్దేశించిన చిరునామాలో అందుబాటులో ఉండాలని సూచించారు. ఒకసారి హెూమ్ ఓటింగ్ చేసుకున్న తర్వాత తిరిగి పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడం కుదరదని చెప్పారు. డిసెంబర్ ఒకటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా రూ.212 కోట్ల విలువ చేసే నగదు, బంగారం, ఇతర ఆభరణాలు, డ్రగ్స్, నార్కొటిక్స్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించి 7.185 కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలింగ్ శాతం పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నట్టు వివరించారు. రాష్ట్రంలోని ప్రతి ఓటరు బాధ్యతగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రేవంత్ అడ్డగోలు మాటలపై చర్యలేవి..?

నా ప్రచారాన్ని నిషేధిస్తే 96 గంటలు బీఆర్ఎస్ కార్యకర్తలు పనిచేస్తరు

- ఇదంతా బీజేపీ, కాంగ్రెస్ కుట్ర
- మోడీవి కల్లబొల్లి కబుర్లు
- మానుకోట జిల్లా రద్దుకు రేవంత్ కుట్ర : మానుకోటలో రోడ్‌షోలో బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ సీఎం కేసీఆర్

నవతెలంగాణ-మహబూబాబాద్

"ఎన్నికల కమిషన్ నా మీద నిషేధం విధించింది. 48గంటల పాటు కేసీఆర్ ప్రచారం చేయొద్దని ఆదేశించింది. అయితే, రేవంత్ రెడ్డి.. కూడా నా పేగులు మెడలో వేసుకుంటా.. నీ గుడ్లు పీకుతా.. అని అడ్డగోలు మాటలు మాట్లాడారు. మరి ఆయనపై ఎందుకు నిషేధం పెట్టలేదు. నా మాటలను అధికారులు సరిగ్గా అర్థం చేసుకున్నట్టు లేదు. నా వ్యాఖ్యలకు ఆంగ్ల అనువాదం కరెక్టు కాదు. 48 గంటలు నా ప్రచారాన్ని నిషేధిస్తే దాదాపు 96 గంటలు లక్షలాది బీఆర్ఎస్ కార్యకర్తలు అవిశ్రాంతంగా పనిచేస్తారు." అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఇదంతా కాంగ్రెస్, బీజేపీ పన్నిన కుట్ర అని తెలిపారు. బుధవారం మహబూబాబాద్‌లో ఎంపీ అభ్యర్థి మాలోతు కవితకు మద్దతుగా నిర్వహించిన రోడ్డు షోలో కేసీఆర్ మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ నీళ్ల, నిధులు దోచుకోవడానికి కుట్ర చేస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానుకోట జిల్లా రద్దు చేస్తానంటున్నారని, కాబట్టి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. నరేంద్ర మోడీ గత ఎన్నికల్లో నల్లధనాన్ని బయటకుతీసి పేద ప్రజల ఒక్కొక్క ఎకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తానని చెప్పి ఒక్క పైసా వేయలేదన్నారు. కృష్ణా జలాలను కేంద్రం పరిధిలోకి తీసుకున్నారని, రాబోయే రోజుల్లో గోదావరి నీళ్లనూ తీసుకుపోవడానికి మోడీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మారుమూల గిరిజన ప్రాంతమైన మానుకోట అభివృద్ధి చెందాలని తాను మానుకోట జిల్లాను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లా రద్దు చేస్తానని అంటున్నారని, కవితని గెలిపిస్తేనే మీ జిల్లా మీకు ఉంటుందని లేకుంటే పోతుందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కరోజూ సాగునీరు రాలేదని, కరెంటు సక్రమంగా లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే వెన్నవరం కాలువలో నీళ్ల వచ్చాయని, ఎస్సారెస్పీ కాలువలు నిర్మాణం పూర్తి చేసి నీళ్ల ఇచ్చామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఈ మూడు నెలల్లో ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చింది లేదని అన్నారు. కేసీఆర్ కాలంనాటి 24 గంటలు విద్యుత్ ఏమైందని, మిషన్ భగీరథ పథకం ఏమైందని ప్రశ్నించారు. మళ్లీ రైతులు బోరుబావిలో పైసలు పోసుకుని అప్పుల పాలవుతూ ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. తెలంగాణ నీళ్ల, నిధులు రక్షించబడాలంటే బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవితను గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ బస్సు యాత్రలో అభ్యర్థి మాలోతు కవిత, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు సత్యవతి రాథోడ్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పై 48 గంటలు నిషేధం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీఆర్ఎస్ అధినేత కే చంద్ర శేఖర్ రావు ఎన్నికల ప్రచారానికి కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) బ్రేక్ వేసింది. కాంగ్రెస్ నేతలపై కేసీఆర్ చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై ఆ పార్టీ రాష్ట్ర నేతలు చేసిన ఫిర్యాదుపై చర్యలు చేపట్టింది. ఇతర రాజకీయ పార్టీలు, ఆ పార్టీల నేతలపై అసభ్యకర వ్యాఖ్యలు చేయకూడదన్న ఎన్నికల నియమావళిని కేసీఆర్ ఉల్లంఘించారని పేర్కొంది. అందుకు గాను ఆర్టికల్ 324 ప్రకారం బుధవారం రాత్రి 8 గంటల నుంచి తదుపరి 48 గంటలు ఎలాంటి రోడ్ షోలు, ఇంటర్వ్యూలు ఇవ్వొద్దని నిషేధం విధించింది. ఎలాంటి బహిరంగ సభలు, ప్రజల ఊరేగింపులు, ర్యాలీలు, షోలు, మీడియాలో ఇంటర్వ్యూలు, పబ్లిక్ ప్రచారాలు చేపట్టవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం ఈసీఐ ప్రిన్సిపల్ సెక్రెటరీ మలై మల్లిక్ నాలుగు పేజీల ఉత్తర్వులను విడుదల చేశారు. ఏప్రిల్ 5న సిరిసిల్లలో మీడియా సమావేశంలో కేసీఆర్ మాట్లాడుతూ 'ప్రజలను బతకడానికి పాపడాలు, నిరోధులు అమ్ముకోమని చెప్పడానికి కాంగ్రెస్ నేతలు కుక్కల కొడుకులా?. నీళ్లివ్వడం చేతకాని లత్కోర్లు రాజ్యమేలుతున్నరు. అసమర్థులు, చవటలు, దద్దమ్మలు ఈ రాజ్యంలో ఉన్నరు. అబద్ధాలతో కేవలం 1.8 శాతం ఓట్లు సాధించి అధికారంలోకి వచ్చారు. పంటలకు రూ.500 బోనస్ ఇవ్వకపోతే మీ గొంతు కోస్తం, చంపేస్తాం' అని కేసీఆర్ అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్ పై ఏప్రిల్ 6న టీపీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జీ నిరంజన్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వీడియో పుటేజీ, ఇతర సాక్ష్యాధారాలను అందించారు. అలాగే ఈసీ.. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ద్వారా నివేదిక తెప్పించుకుంది. కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను జిల్లా ఎన్నికల అధికారి ఇంగ్లీష్‌లోని అనువదించి పంపించారు. ఈ వ్యాఖ్యలను పరిశీలించిన ఈసీ కేసీఆర్ పై చర్యలు తీసుకుంది. సిరిసిల్ల లో కాంగ్రెస్‌పై కేసీఆర్ చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబడుతున్నట్లు స్పష్టం చేసింది. ఆయన ఎన్నికల ప్రచారం పై తాత్కాలిక నిషేధం విధించింది.



గోల్కొండ చౌరస్తాలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న బి.వి.రాఘవులు, పాలడుగు భాస్కర్

మిర్యాలగూడ ర్యాలీలో పాల్గొన్న జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి తదితరులు




సీఐటీయూ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న వి.రాజారావు


ముషీరాబాద్‌లోని ఏఐఎడబ్ల్యూయూ కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బి.వెంకట్

ఆశీర్వదించండి ప్రజల కోసం ప్రశ్నిస్తా..

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది ఎర్ర జెండానే : భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్



- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ
- మంచాల మండలంలో ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-మంచాల

మతోన్మాద బీజేపీని, అవకాశవాద రాజకీయ శక్తులను ఓడించి, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించా లని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలో భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా మతం, కులం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండు కోవాలని చూస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా మహిళలపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని మార్చడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు చేరడం, కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు బీఆర్‌ఎస్ నాయకులు చేరి, వారి ఆస్తులను కాపాడుకునేందుకు చూస్తున్నారని విమర్శించారు.

భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎం.డీ జహంగీర్ మాట్లాడుతూ.. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలం నుంచి నేటి వరకు ప్రజల పక్షాన ఉండి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసింది ఎర్రజెండానేనని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం, దున్నే వాడికి భూమి కావాలని, కూలి రేట్లు పెంచాలని, రైతులు పండించిన పంటకు గిట్టు బాటు ధర కావాలని పోరాటం చేసింది, చేస్తుంది కమ్యూనిస్టులేనని తెలిపారు. ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే భువనగిరి ప్రాంత అభివృద్ధికి పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకను అవుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్రాములు, శ్రీరామ్ నాయక్, డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు చంద్ర మోహన్, కె.శ్రీనివాస్‌రెడ్డి, కె.జగన్, జి.నర్సింహ, మండల కార్యదర్శి నాగిళ్ళ శ్యామ్ సుందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మార బుగ్గ రాములు, సిలి వేరు రాజు, మండల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల పార్టీ శాఖ కార్యదర్శులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

4 రాష్ట్రాల నుంచి ఏడుగురు నాయకులకు సమన్లు

న్యూఢిల్లీ : ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు మాట్లాడినటువంటి ఒక వీడియోలో మాటలను తారుమారు(ఎడిట్) చేసిన కేసుకు సంబంధించి మోడీ సర్కారు సీరియస్‌గానే దృష్టిసారిస్తున్నది. లోక్‌సభ ఎన్నికల జరుగుతున్న ఈ తరుణంలో కీలక నేతలనే టార్గెట్ చేస్తున్నది. ఈ కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా నాలుగు రాష్ట్రాలకు చెందిన ఏడుగురు రాజకీయ నేతలు, ఇతర వ్యక్తులకు సమన్లు అందాయని సంబంధిత అధికారిక వర్గాలు తెలిపాయి. దీనికి సంబంధించి ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్ ఆదివారం ఎఫ్ఐఆర్ దాఖలు చేసిందని వివరించాయి.పోలీసు నోటీసు.. వీడియోకు సంబంధించిన సమాచారాన్ని కూడా కోరింది. అలాగే, వారి సంబంధిత ఎక్స్ హ్యాండిల్ నుంచి అప్‌లోడ్ చేయబడిన వాటిని సమర్పి ంచమని కూడా కోరింది. అంతేకాకుండా, వీడియోను అప్‌లోడ్ చేయటానికి ఉపయో గించిన ఎలక్ట్రానిక్ పరికరంతో పాటు వీడియో రికార్డ్ చేయడానికి ఉపయోగించే ఎలక్ట్రానిక్ పరికరాన్ని తీసుకురావాలని పోలీసులు కోరారు.



మేడేను వద్దన్న మోడీని వదిలించుకుందాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- ఖమ్మం పట్టణంలో మేడే ఉత్సవాలు

నవతెలంగాణ-ఖమ్మం

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే విదేశీయులకు చెందిందని, మే డేని రద్దు చేస్తానని పిలుపునిచ్చిన ప్రధాని మోడీని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓడించి కార్మిక ఐక్యతను చాటుకుందామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం నగరంలోని గ్రేయిన్ మార్కెట్ ఎదురుగా ఉన్న సీఐటీయూ కార్యాలయం వద్ద మే డే 138వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మిక వర్గం ప్రాణతర్పణం చేసి సాధించుకున్నారని గుర్తు చేశారు. నేడు కార్మిక వర్గం అనుభవిస్తున్న ఏ హక్కు కూడా ఒకరి దయాదాక్షిణ్యాల మీద వచ్చినవి కాదని, పోరాడి సాధించుకున్న హక్కులని గుర్తు చేశారు. కానీ నేడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆ కార్మిక చట్టాలన్నీ రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తెస్తుందన్నారు. ఈ లేబర్ కోడ్‌లలో.. 12 గంటల పనివిధానం, సెలవు దినాలు లేకుండా, కార్మిక సంక్షేమ చట్టాల మార్పు, యజమాని, కార్మికుల మధ్య సంబంధాలను పక్కన పెట్టేలా, పూర్తిగా కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం రూపొందించారని విమర్శించారు. పైగా ఇప్పటివరకు ఉన్న హక్కులన్నీ విదేశీ చట్టాలని, మేడే పండుగ కూడా విదేశాల నుండి దిగుమతి అయిందని తప్పుడు వక్రీకరణలు చేస్తున్నారని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మోడీని ఓడించడం ద్వారా మేడే స్ఫూర్తిని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరావు, సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు టి. విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రిశాంక్

ఓయూ అధికారుల ఫిర్యాదుతో కేసు

నవతెలంగాణ-ఓయూ

హైదరాబాద ఉస్మానియా యూనివర్సిటీ మెస్‌ల మూసివేతపై దుష్ప్రచారం చేసిన కేసులో బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్, ఓయూ విద్యార్థి నాగేందర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం వారు కొత్తగూడెం నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా పంతంగి టోల్ గేట్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని ఓయూ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఓయూలో ప్రతి ఏడాదీ వేసవి సెలవుల సందర్భంగా వసతి గృహాలు, మెస్‌ల మూసివేతపై ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు ఉత్తర్వులు జారీ చేస్తుంటారు. ఈ ఏడాది కూడా అధికారులు సర్క్యులర్ జారీ చేశారు. అయితే వాటిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసి విశ్వవిద్యాలయం ప్రతిష్టకు భంగం కలిగించినట్టు ఓయూ అధికారులు మంగళవారం ఓయు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు క్రిశాంక్, నాగేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

నవచిత్రం

ఆద్యంతం వినోదభరితం


అబ్బూరి రవి

అల్లరి నరేష్ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు'తో రాబోతున్నారు. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తున్నారు. రైటర్ అబ్బూరి రవి చిత్రానికి డైలాగ్స్ అందించారు. అల్లరి నరేష్ చాలా కాలం తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్‌టైనర్ కావడంతో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈనెల 3న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో డైలాగ్ రైటర్ అబ్బూరి రవి మీడియాతో మాట్లాడుతూ, 'ఈ కథ దర్శకుడు మల్లిది. ప్రతి ఒక్కరి జీవితంలో సెటిల్ అవ్వడం అంటే ఉద్యోగం రావడం, పెళ్లి కావడం. అయితే ఇప్పుడు పెళ్లి విషయంలో యావరేజ్ ఏజ్ మారిపోతుంది. ఒకప్పుడు ఇరవై ఏళ్ళు వచ్చిన తర్వాత చేసుకునేవారు. ఇప్పుడు ఎప్పుడు చేసుకుంటారో ఎవరికీ తెలీదు. అందరూ సెటిల్మెంట్ గురించే మాట్లాడతారు. ఈ సినిమాలో ఒక మాట వుంటుంది. 'సెటిల్మెంట్ అంటే ఉద్యోగం, పెళ్లి కాదు.. మనకి ఒక అవసరం వచ్చినపుడు పక్కవాడి దగ్గర చేయి చాచకపోవడం". ఇప్పుడు కొన్నింటికి అర్థాలు మారిపోయాయి. పెళ్లి అనేది పూర్తిగా శాస్త్రోక్తమైనది. పెళ్లిలో జీలకర్ర బెల్లం పెట్టడం వెనుక సైన్స్ వుంది. జీలకర్ర బెల్లంలో కరెంట్ ప్రవహిస్తుంది. ఇద్దరి ఎనర్జీని బ్యాలెన్స్ చేసే ప్రక్రియ అది. ఆ సమయంలో ఆత్మ స్థానాన్ని చూడామని చెబుతారు. ఇంత శాస్త్రం వున్న పెళ్లిని లెక్కలేకుండా చేసుకునే పరిస్థితులు చూస్తున్నాం. నిజానికి ఇది సీరియస్ టాపిక్. ఇలాంటి సబ్జెక్ట్‌ని వినోదాత్మకంగా చెబుతూనే ఎమోషనల్ కనెక్ట్ చేసేలా చూపించడం జరిగింది. ఇందులో ప్రత్యేకంగా సందేశం ఇవ్వడం లాంటిది ఉండదు. ఈవీవీ క్లాసిక్ సినిమా టైటిల్‌లో నరేష్ అద్భుతంగా నటించారు' అని చెప్పారు.

పుష్పరాజ్ సందడి మొదలైంది


అల్లు అర్జున్

ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రం 'పుష్ప-2 ది రూల్'. 'పుష్ప ది రైజ్'తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవడమే ఇందుకు కారణం. ఇక ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సీక్వెల్ పుష్ప-2 ది రూల్ గురించి తాజాగా చిత్ర యూనిట్ ఇచ్చిన అప్‌డేట్ అందర్నీ సర్‌ప్రైజ్ చేసింది. ఈ చిత్రం నుంచి మే డే సందర్భంగా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషల్లో 'పుష్ప..... పుష్ప... పుష్ప... పుష్పరాజ్' అంటూ సాగే తొలి లిరికల్ వీడియోను విడుదల చేశారు మేకర్స్. అల్లు అర్జున్ హీరోగా డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'పుష్ప ది రైజ్..' ఎంతటి సంచలన విజయం సాధించిందో ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన అవసరం లేదు. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది పుష్ప. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతిపెద్ద విజయంగా నిలవడంతోపాటు.. తనకు జాతీయస్థాయి అవార్డు తెచ్చి పెట్టిన చిత్రంగా రికార్డ్ క్రియేట్ చేసింది. దీంతో దీనికి సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రం పై భారీ అంచనాలు పెరిగాయి. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నారు.

అల్లు అర్జున్, రష్మిక మందన్న, ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ-కథనం-దర్శకత్వం: సుకుమార్, నిర్మాతలు: నవీన్ ఏర్నేని, వై రవిశంకర్, సినిమాటోగ్రఫర్: మిరోస్లా క్యూబా బ్రోజెక్, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్.

సరికొత్త కాన్సెప్ట్‌తో నయా సినిమా

తెలుగు చిత్ర పరిశ్రమలో నూతన దర్శకులు, నిర్మాతలు తీస్తోన్న చిత్రాలు విజయాన్ని సాధిస్తున్నాయి. కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలు ఎక్కువగా సక్సెస్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఆర్ట్ మేకర్స్ సమర్పణలో మద్దుల మదన్ కుమార్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. సౌజన్య కావూరి నిర్మిస్తున్న ఈ మొదటి ప్రాజెక్ట్ ప్రొడక్షన్ నెం.1కి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇటీవల మణికొండలోని శివాలయంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి రచయిత, శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారు పురాణపండ శ్రీనివాస్, విరాజ్ అశ్విన్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో పురాణపండ శ్రీనివాస్ మాట్లాడుతూ, సినీ రంగంలోకి వస్తోన్న కొత్త తరంలో కూడా ఎందరో ప్రతిభా సామర్థ్యాలతో అద్భుతాల్ని ఆవిష్కరిస్తున్నారు.

మైనారిటీ గురుకులంలో పాలిట్రిక్స్!



డిప్యూటీ సీఎంకి ఓ ఇద్దరు లెక్చరర్ల బురిడీ

- బెదిరించి విద్యార్థుల చేత ఓ అధ్యాపకురాలిపై ఫిర్యాదు
- మైనారిటీ సొసైటీకి సైతం తప్పుడు నివేదికలు..!
- విచారణలో వెలుగుచూసిన వాస్తవాలు..
- మానసిక క్షోభతో బాధిత లెక్చరర్ అనారోగ్యం పాలు
- విషయం బయటకు రాకుండా ప్రిన్సిపాల్, ఆర్ఎల్‌సీ జాగ్రత్తలు!
- ఇదీ అశ్వారావుపేట మైనారిటీ గురుకుల కళాశాల తీరు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

అశ్వారావుపేట మైనారిటీ గురుకుల కళాశాలలో పని చేసే ఇద్దరు లెక్చరర్లు ఏకంగా డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్కనే బురిడీ కొట్టించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ (టీఎంఆర్ఈఐఎస్)ని సైతం తప్పుదోవ పట్టించినట్టు తెలుస్తోంది. తమ స్వార్థం కోసం విద్యార్థులను బెదిరించి డిప్యూటీ సీఎంకు తప్పుడు కంప్లయింట్స్ రాయించారని సమాచారం. తాము చెప్పినట్టు చేయకపోతే ప్రాక్టికల్ మార్కులు వేయమని విద్యార్థినులను బెదిరించినట్టు విచారణలో వెలుగు చూసింది. ఈ ఘటనతో బాధిత లెక్చరర్ మానసిక క్షోభతో తీవ్ర అనారోగ్యానికి గురై.. కొద్దిరోజుల పాటు కోమాలోనే ఉన్నారు. ప్రస్తుతం ఆమె కోలుకుంటుండటంతో అసలు విషయాలు బయటకు వస్తున్నాయి. దాంతో విషయం బయటకు రాకుండా ప్రిన్సిపాల్, ఆర్ఎల్‌సీ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు సమాచారం.

ఏమి జరిగింది..

అశ్వారావుపేట మైనారిటీ గురుకుల కళాశాలలో తెలుగు లెక్చరర్, వైస్ ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న కవితపై వ్యక్తిగత కక్షతో అదే కళాశాలలో ఇంగ్లీష్, ఫిజిక్స్ లెక్చరర్లు పి.స్వప్న, బి. నీరజ కళాశాలలో కొంతమంది ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థినులతో జనవరి 6న డిప్యూటీ సీఎంకు ఫిర్యాదు చేయించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కవిత తమను వేధింపులకు గురిచేస్తోందని, అనరాని మాటలు అంటోందని తమకు న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామని భట్టివిక్రమార్కకు విద్యార్థినుల చేత లేఖ రాయించారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం లెక్చరర్ కవితపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని టీఎంఆర్ఈఐఎస్‌ను ఆదేశించారు. దాంతో రంగంలోకి దిగిన టీఎంఆర్ఈఐఎస్ అధికారులు అశ్వారావుపేట గురుకుల కళాశాలలో విచారణ నిర్వహించారు. ఈ విచారణలో విద్యార్థినులు విస్తుగొల్పే విషయాలను అధికారులకు వివరించారు.

బెదిరించి ఫిర్యాదు చేయించారు..!

వైస్ ప్రిన్సిపాల్ కవిత తమను ఎప్పుడూ వేధించలేదని, ఎటువంటి ఇబ్బందీ పెట్టలేదని రాతపూర్వకంగా రాసిచ్చారు. విద్యార్థినుల విచారణను అధికారులు వాయిస్ రికార్డు సైతం చేశారు. ఇంగ్లీష్ లెక్చరర్ స్వప్న, ఫిజిక్స్ లెక్చరర్ నీరజ ఇద్దరూ తమపై ఒత్తిడి తెచ్చి, బెదిరించి లెటర్ రాయించారని చెప్పారు. తమకు రాయటం రాకపోతే వాళ్లే రాసి దాన్ని చూసి తమ హ్యాండ్ రైటింగ్‌తో రాయమని చెప్పారని, లేకపోతే తమను కాలేజీ నుంచి పంపించి వేస్తామని.. ఎగ్జామ్స్‌లో ఫెయిల్ చేస్తామని బెదిరించారని విద్యార్థులు అధికారులకు చెప్పారు.

చేసేది లేక వాళ్లు చెప్పిన విధంగా ఫిర్యాదు రాసి ఇచ్చామని చెప్పారు. తాము రాసిన కంప్లయింట్ కాపీలను ఇంగ్లీష్ లెక్చరర్ స్వప్న, ఫిజిక్స్ లెక్చరర్ నీరజ ఎవరికి పంపారో తమకు తెలియదని విద్యార్థినులు అధికారుల ఎదుట వాపోయారు. ఇంగ్లీష్, ఫిజిక్స్ లెక్చరర్లు తమను ఎలా బెదిరించారో విద్యార్థినులు లిఖితపూర్వకంగా ఖమ్మం ఆర్ఎల్‌సీ అరుణకుమారికి అందజేశారు.

మానసిక క్షోభతో తెలుగు లెక్చరర్ అనారోగ్యం పాలు..

ఈ ఊహించని పరిణామంతో కళాశాల తెలుగు లెక్చరర్, వైస్ ప్రిన్సిపాల్ కవిత తీవ్ర భయభ్రాంతులకు గురై అనారోగ్యం పాలయ్యారు. విజయవాడలో ప్రముఖ మానసిక వైద్యులు కవితను పరీక్షించి మానసికంగా కృంగిపోవడంతో బ్రెయిన్, మెడ, వెన్నుపూస సంబంధిత భాగాలు దెబ్బతిన్నాయని వివరించారు. ఇప్పుడిప్పుడే ఆమె అనారోగ్యం నుంచి కోలుకుంటున్నారని తెలిపారు.

అన్ని ఆధారాలున్నా చర్యలు తీసుకోని అధికారులు..

ఇంగ్లీష్, ఫిజిక్స్ లెక్చరర్లు విద్యార్థినులను పక్కదోవ పట్టించి ఫిర్యాదు చేయించినట్టు అన్ని ఆధారాలున్నా మైనార్టీ సొసైటీ అధికారులు ఇప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఆ సమయంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఉండటంతో 'మార్చి 14 వరకు ఆగండి మీకు న్యాయం చేస్తామని' సొసైటీ అధికారులు కవితకు హామీ ఇచ్చి చేతులు దులుపుకున్నారు.

ఇద్దరు లెక్చరర్‌లను ప్రిన్సిపాల్ సంగీత మార్చి 14న రిలీవ్ చేసి కళాశాల నుంచి బయటకు పంపించి వేశారు. రిలీవ్ చేశాను కాబట్టి ఎటువంటి చర్యలు తీసుకోలేమని ప్రిన్సిపాల్ చెప్తుండటాన్ని కవిత తప్పు పట్టారు. ఈ విషయంలో తనకు తగు న్యాయం చేయాలని ఆమె కోరుతున్నారు.

రిజైన్ చేసి వెళ్లారు.. ఇక ఎలాంటి చర్యలు తీసుకోలేము..

– అరుణకుమారి, ఆర్ఎల్సీ, ఖమ్మం

ఈ ఘటనకు కారణమైన ఇంగ్లీష్ లెక్చరర్ ఇప్పటికే రిజైన్ చేసి వెళ్లారు. ఫిజిక్స్ అధ్యాపకురాలి పాత్ర నామమాత్రంగా ఉన్నట్టు విచారణలో తేలింది. దీనిపై సెక్రెటరీ విచారణ నిర్వహించారు. ప్రధానంగా ఇంగ్లీషు లెక్చరర్ మాత్రమే మాపై ఒత్తిడి చేశారని.. ఫిజిక్స్ లెక్చరర్ ఆ సమయంలో అక్కడ ఉండి.. ఆమెకు అనుకూలంగా మాట్లాడుతూ వచ్చారు కానీ మమ్మల్ని ఎలాంటి ఇబ్బంది పెట్టలేదని విద్యార్థులు చెప్పారు. అయినప్పటికీ ఆమె కూడా రిలీవ్ అయినట్టు సమాచారం ఉంది.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886